సూర్య 18 వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గురువారం | 10 జూలై 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 259

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, అషాఢ మాసం శుక్ల పక్షం ఆషాఢ పూర్ణిమా రా.1.47 వరకు, పూర్వాషాఢ పూర్తి వర్జ్యం మ.3.19 నుంచి 5.01
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.53 నుంచి 10.45 వరకు తిరిగి మ.3.06 నుంచి 3.58 వరకు

## అక్రమ ఓటుపై వేటు




6 లో

### ఈసీ చర్యలపై వివాదానికి కారణాలేంటి?

బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఎన్నికల సంఘం ప్రారంభించిన ఓటర్ల జాబితా సవరణ అంశం స్థానిక రాజకీయాలను ఒక్కసారిగా వేడెక్కించింది.

## చైనా ప్రాజెక్టు ఓ వాటర్ బాంబు



6 లో

### అరుణాచల్ సీఎం ఆందోళన

చైనా నిర్మించ తలపెట్టిన భారీ జలవిద్యుత్ ప్రాజెక్టుపై మన సరిహద్దు రాష్ట్రాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ మరోసారి ఇదే అంశంపై స్పందించారు. ఆ మెగా డ్యామ్ ఒక వాటర్ బాంబ్ అని, అస్తిత్వానికి ముప్పు అని వ్యాఖ్యలు చేశారు.

## ప్రధాని మోడీకి బ్రెజిల్ అత్యున్నత పౌర

# పురస్కారం

- అంతర్జాతీయ ఉగ్రవాదం, సరిహద్దు వ్యవస్థీకృత నేరాలపై బ్రెజిల్‌తో ఒప్పందాలు
- వాణిజ్యాన్ని 20 బిలియన్ డాలర్లకు తీసుకెళ్లడమే లక్ష్యం
- ద్వైపాక్షిక వాణిజ్యం ప్రస్తుతం 13 బిలియన్ల డాలర్లు
- అపారమైన భావోద్వేగ క్షణం ఇది : ప్రధాని మోడీ



6 లో

బ్రెజిల్‌తో భారత్ కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. అంతర్జాతీయ ఉగ్రవాదం , సరిహద్దు వ్యవస్థీకృత నేరాలను ఎదుర్కోవడానికి ఒక ఒప్పందం, రహస్య సమాచార మార్పిడి, పరస్పర రక్షణపై ఒక ఒప్పందంతో సహా రెండు దేశాలు ఆరు ఒప్పందాలపై సంతకం చేశాయి. దీనితో పాటు, పునరుత్పాదక ఇంధన రంగంలో సహకారం, డిజిటల్ పరివర్తన, మేధో సంపత్తి, వ్యవసాయ పరిశోధన రంగాలలో సహకారం కోసం పెద్ద ఎత్తున పరిష్కారాలను పంచుకోవడం కోసం రెండు వైపులా అవగాహన ఒప్పందాలు కూడా సంతకం చేశాయి. భారత్, బ్రెజిల్ రాబోయే ఐదు సంవత్సరాలలో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని దాదాపు రెట్టింపు చేసి సంవత్సరానికి %వి%20 బిలియన్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇంధనం, వ్యవసాయం సహా వివిధ రంగాలలో సహకారాన్ని పెంపొందించుకోవడానికి రెండు దేశాలు ఆరు ఒప్పందాలపై కూడా సంతకం చేశాయి.

## పక్కా ప్రణాళికతోనే జగన్ పర్యటనలు

శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు యత్నిస్తున్నారు



## కూర గాయాలతో విషతుల్యం!?

- మితిమీరిన పురుగుమందుల వాడకం
- రంగుల కూరగాయల వెనుక రసాయనాలు
- సర్వేల్లో వెల్లడవుతున్న భయంకర నిజాలు
- కొరవడిన చైతన్యం



## కృష్ణా జలాలపై

# ప్రజెంటేషన్

- కేసీఆర్ పాలన కంటే మేమే సమర్ధవంతంగా పనిచేస్తున్నాం
- జగన్, కేసీఆర్ భేటీలోనే ఈ నిర్ణయం
- కాళేశ్వరంపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం
- బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పులు చేసి ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేస్తోంది
- బ్రిడ్జెస్ ట్రిబ్యునల్ 811 టిఎంసిలలో ఏపీ తెలంగాణకు నీటి పంపకాలు చేసింది
- తెలంగాణకు 575 టీఎంసీలు కేటాయించింది
- కృష్ణా నదీ జలాలపై మంత్రి ఉత్తమ్ కీలక వ్యాఖ్యలు



3 లో



తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత పదేళ్ల కంటే సమర్థవంతంగా పని చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కృాఎష్ణా నదీ జలాలపై ప్రగతి భవన్లో తెలంగాణ నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి మాట్లాడారు. కాళేశ్వరంపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుందని బీఆర్ఎస్ వాదనలో ఎన్ని అబద్ధాలు ఉన్నాయో చెప్తామన్నారు. మిగులు జలాల వాడకం కోసం ఎస్ఎల్బీసీ టన్నెల్, కల్వకుర్తి, నెట్టెంపాడు, పాలమూరు రంగారెడ్డి, డిండి, కోయిల్ సాగర్ ప్రాజెక్టులు పదేళ్లలో పూర్తి చేసి ఉంటే కృాఎష్ణాజలాల్లో తెలంగాణకు పూర్తి వాటా దక్కేదని తెలిపారు. బ్రిజేష్ ట్రిబ్యునల్ 811 టీఎంసీలలో తెలంగాణ ఏపీ లకు నీటి వాటా పంపిణీ చేయాలని ఫైనల్ ఆర్గ్యుమెంట్ దశకు చేరుకుందన్నారు. 811 టీఎంసీలలో తెలంగాణకి 575 టీఎంసీలు ఇవ్వాలనే వినిపిస్తున్నట్లు తెలిపారు. పరివాహక, బేసిన్ జనాభా, సాగు అవసరాల గురించి వివరిస్తున్నామన్నారు.


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధికే పెద్దపీట

- అర్బన్,సెమీ అర్బన్, రూరల్ ఏరియాలుగా రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత
- ఆర్ అండ్ బి అధికారులు ఫీల్డ్ విజిట్ చేస్తూ క్వాలిటీ చెక్ చేయాలి
- దీన్ని సిరియస్‌గా తీసుకొని అధికారులు రేయింబవళ్ళు కష్టపడాలి
- 65వ నెంబర్ రోడ్డు పనుల పురోగతిలో వేగం పెంచాలి
- రోడ్లు భవనాలు శాఖ సమీక్షలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



3 లో

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం లో సంక్షేమంతో పాటు అభివృాద్ధి కి సమపాళ్లలో ప్రాధాన్యతనిస్తున్నామని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

## మరోసారి ఆసుపత్రికి కేసీఆర్

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మరోసారి యశోద ఆసుపత్రికి వెళ్లనున్నారు. గురువారం ఉదయం ఆయన సోమాజిగూడలోని యశోద ఆసుపత్రికి వెళ్లనున్నారు. వైద్యుల సూచన మేరకే ఆయన ఆసుపత్రికి వెళ్లనున్నట్లు కేసీఆర్ కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ వైద్య పరీక్షల అనంతరం మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవల్లిలోని తన ఫామ్హౌస్కు వెళ్లే అవకాశముందని వారు వెల్లడించారు. అయితే గత ఐదు రోజులుగా కేసీఆర్ నందినగర్లోని తన నివాసంలోనే విశ్రాంతి తీసుకుంటున్న సంగతి తెలిసిందే.



3 లో

## యూరియాపై సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తికి స్పందించిన కేంద్రమంత్రి జేపీ నడ్డా



3 లో

ఖరీఫ్ సీజన్లో తమ రాష్ట్రంలో యూరియాకు గరిష్టంగా డిమాండ్ ఉంటుందంటూ కేంద్రమంత్రి జేపీ నడ్డాకి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతడ్డి విజ్ఞప్తి చేశారు. ఖరీఫ్ సీజన్లో సరిపడా యూరియా తెలంగాణకు కేంద్రప్రభుత్వం ఇవ్వాలని రేవంతడ్డి కోరారు. అయితే సీఎం విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతుల డిమాండ్ను నెరవేర్చే దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయండి

- పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు జన అధికార సమితి విజ్ఞప్తి
- దేశంలో వివిధ రాష్ట్రాల్లో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలవుతున్న తీరు గురించి వివరించిన చేరాల నారాయణ
- మధ్య ప్రదేశ్‌లో సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి రిజర్వేషన్లు అమలు చేసిన తీరు గురించి వివరణ



7 లో

## అంతా ఇంతే!




థాంక్యూ సార్, మా ఆవిడకు కోపం వస్తే రాష్ట్రమంతా తిరిగేదేమో !

## చిట్టీ వ్యాపారస్తుల బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

- ప్రభుత్వం సీజ్ చేసిన ఆస్తులను బాధితులకు వర్తింపజేయాలి
- సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి



3 లో

పాలమూరు ప్రాజెక్టు భూములు కోల్పోయిన రైతుల వద్ద రెండు రూపాయలకు వడ్డీలు ఇస్తామని కంపెనీ మూసేసిన సంఘటనలో రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి వారిని శిక్షించి బాధితులకు న్యాయం చేయాలని సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి డిమాండ్ చేశారు.

## బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలి

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకపోతే మండల్ -2 తరహాలో మరో ఉద్యమం : డి. రాజారాం యాదవ్
- బీసీలకు 42% రిజర్వేషన్లు కేటాయించకుండా స్థానిక సంస్థలు ఎన్నికలు ఎలా నిర్వహిస్తారో చూస్తాం - ఆర్. కృష్ణయ్య
- 9 షెడ్యూల్ పేరుతో బిల్లులను ఢిల్లీకి పంపడం బీసీలను మోసం చేయడమే - నారగోని
- కోర్టులు జీవోలను కొట్టివేస్తే రాజ్యాంగ సవరణ కోసం కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తాం

స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తూ జీవో జారీ చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారామ్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



7 లో

## గాడ్సే మార్గాన్ని తిరస్కరించండి



6 లో

- విద్యార్థులతో తమిళనాడు సీఎం స్టాలిన్
- గాంధీ, పెరియార్ మార్గాన్ని అనుసరించాలని సూచన

తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ బుధవారం విద్యార్థులతో ముచ్చటించారు. విభజన సిద్ధాంతాలను స్వీకరించవద్దని వారిని హెచ్చరించారు. నాథూరామ్ గాడ్సే మార్గాన్ని తిరస్కరించాలని సూచించారు.

సూర్య
హైదరాబాద్
గురువారం
10 జూలై 2025





# ఆగస్టు రెండో వారం నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

- 10 రోజుల పాటు సమావేశాలు జరిగే అవకాశం
- కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రత్యేక చర్చ
- వైసీపీ హాజరుపై అనేక అనుమానాలు

అమరావతి: వచ్చే నెల రెండో వారం నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. 10 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు కొనసాగనున్నాయి. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై అసెంబ్లీలో ప్రత్యేక చర్చ జరిగే అవకాశం ఉంది. రాష్ట్రంలోని వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఉండనుంది. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలు, ప్రభుత్వ పథకాల గురించి ప్రత్యేక చర్చలు జరిగే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాల్లో స్పీకర్ అయ్యన్న పాత్రుడు స్పందించారు. అసెంబ్లీ సమావేశాల్లో బనకచర్ల ప్రాజెక్టుపై కూడా ప్రత్యేక చర్చ ఉండనుందని తెలుస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన నేపథ్యంలోనే ఏడాది పాలనపై ప్రత్యేక చర్చ ఉండబోతుందని తెలుస్తోంది. అయితే అసెంబ్లీ సమావేశాలకు వైసీపీ ఎమ్మెల్యేలు హాజరవుతారా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది. గతంలో అసెంబ్లీ సమావేశాలకు 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. స్పీకర్ అయ్యన్న పాత్రుడు అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మీడియాతో ముచ్చటించారు. సెప్టెంబర్ 14, 15 తేదీల్లో తిరుపతి వేదికగా చట్టసభల జాతీయ మహిళా సాధికార సభ్యుల జాతీయ సదస్సు ఉంటుంది. ఏపీ ఆతిథ్యం ఇవ్వాలన్న పార్లమెంట్ స్పీకర్ సూచన మేరకు దీనిని నిర్వహిస్తున్నాం. దాదాపు 500 మంది ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ కమిటీ సభ్యులు అన్ని రాష్ట్రాల నుంచి పాల్గొంటారు. ఆగస్టు మొదటి వారం లేదా రెండో వారంలో 10 రోజుల పాటు అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ఉంటాయి అని అయ్యన్న పాత్రుడు చెప్పారు.

# ప్రణాళికలతో పాటు పనులు, ఫలితాలు కనిపించాలి

- భూములు పొందిన సంస్థలకు అనుమతుల్లో జాప్యం ఉండదు
- రాజధానిలో భూ కేటాయింపులు జరిపిన సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశం
- అదనంగా భూమి కావాలన్న వివిధ సంస్థల ప్రతినిధులు
- రాజధాని అమరావతిలో ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల నిర్మాణాలపై సీఎం చంద్రబాబు కీలక సమీక్ష



ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజధానిలో భూములు తీసుకున్న సంస్థలు నిర్దేశించిన సమయానికి తమ నిర్మాణాలను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. సీఆర్డీఏ పరిధిలో భూములు కేటాయించిన వివిధ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రైవేటు కార్పోరేట్ సంస్థలు, విద్యా సంస్థలు, హోటళ్లు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ ప్రాజెక్టుల కోసం కేటాయించిన స్థలాల్లో నిర్మాణ ప్రగతి పై ముఖ్యమంత్రి చర్చించారు. భూములు కేటాయించిన సంస్థల ప్రతినిధులతో కలిసి ఈ తరహా సమావేశం తొలిసారి నిర్వహించారు. భూములు తీసుకున్న 61 సంస్థలకు చెందిన ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. భూములు కేటాయించిన సంస్థల ప్రతినిధులు కొందరు జూమ్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. భూములు తీసుకున్న ఆయా సంస్థల ప్రతినిధులు ఎప్పటిలోగా తమ నిర్మాణాలను పూర్తి చేస్తారనే అంశంతో పాటు...నిర్మాణాలకు సంబంధించి వారి వద్ద ఉన్న ప్రణాళికల పైనా ముఖ్యమంత్రి ఆరా తీశారు.

**అమరావతి అభివృద్ధిలో మీరూ భాగస్వాములే**

భూములు తీసుకున్న ఆయా సంస్థల ప్రతినిధులను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ.. అమరావతి నగరాన్ని ఓ ప్రత్యేక ప్రాంతంగా.. ప్రణాళికాబద్ధంగా తీర్చిదిద్దుతున్నాం. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అమరావతి నిర్మాణం జరుగుతోంది. ఇది రొటీన్ సిటీలా ఉండదు. హై ఎండ్ టెక్నాలజీ అందుబాటులో ఉండేలా నగరాన్ని అభివృద్ధి చేయనున్నాం. ఏఐ క్వాంటమ్ వ్యాలీ వంటి వాటితో అమరావతి భవిష్యత్ నగరంగా మారుతుంది. దీని కోసం ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. అమరావతి నగర నిర్మాణంలో భూములు తీసుకున్న సంస్థలు కూడా ఇందులో భాగస్వాములే. ప్రపంచ ప్రసిద్ధి చెందిన సంస్థలు.. కంపెనీలు ఇక్కడికి రాబోతున్నాయి. అమరావతి నగర నిర్మాణంలో భూములు తీసుకున్న మీకు ఇప్పుడు చాలా అంశాలు కలిసి వస్తాయి. గ్రీన్, బ్లూ సిటీగా అమరావతిని నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. జీరో ఎమిషన్ సిటీగా అమరావతి ఉండబోతోంది. ఎలక్ట్రిక్ వాహనాలకు రాజధానిలో పెద్ద పీట వేస్తాం. అని చంద్రబాబు తెలిపారు.

**చెప్పిందే కాదు.. నిర్మాణాలు పూర్తి చేసి చూపాలి**

భూములు తీసుకున్న ప్రాంతాల్లో ఆయా సంస్థలు ఎప్పటి నుంచి తమ పనులు ప్రారంభించనున్నాయో అనే అంశంపై ఆయా కంపెనీల ప్రతినిధులతో చంద్రబాబు మాట్లాడారు. ఎప్పటిలోగా నిర్మాణాలు ప్రారంభిస్తారు.. ఎప్పటిలోగా భవనాలు పూర్తి అవుతాయనే అంశంపై సీఎం ఆరా తీశారు. ఈ సందర్భంగా రాజధానిలో భూములు తీసుకున్న సంస్థల ప్రతినిధులకు చంద్రబాబు కొన్ని సూచనలు చేశారు. భూములు తీసుకున్న వారు... చెప్పిన విధంగా నిర్మాణాలు మొదలు పెట్టాలి. చెప్పిన విధంగా నిర్మాణాలు పూర్తి చేయాలి. ఇప్పుడు భూములు తీసుకున్న వారు తమ పూర్తి స్థాయి నిర్మాణాలను రెండున్నరేళ్లు.. మూడేళ్లల్లో పూర్తి చేయాలి. నిర్దేశించిన లక్ష్యానికి మించి ఒక్క రోజు కూడా జాప్యం కాకూడదు. నిర్మాణాల విషయంలో మీకు ఎలాంటి అను మతులు కావాలన్నా.. జాప్యం లేకుండా ప్రభుత్వం వైపు నుంచి పూర్తి సహకారం అందిస్తాం. సింగిల్ విండో సిస్టం ద్వారా పర్మిషన్లు ఇస్తాం. అధికారుల వైపు నుంచి ఏమైనా ఆలస్యం జరిగితే నేరుగా నన్ను వచ్చి కలవొచ్చు. మీరు కట్టబోయే నిర్మాణాలు కూడా రొటీన్ పద్ధతిలో కాకుండా..ప్రపంచ స్థాయి ప్రమాణాలకు తగ్గట్టుగా ఉండేలా మాస్టర్ ప్లాన్లు రూపొందించుకోవాలని కోరుతున్నా. మీరు చేపట్టబోయే నిర్మాణాలతో అమరావతి శోభ మరింతగా పెరగాలి. ప్రతి నిర్మాణమూ కార్పొరేట్ లుక్ ఉండాలని చంద్రబాబు సూచించారు. భూములు తీసుకున్న సంస్థలు అమరావతి నుంచి కార్యకలాపాలు మొదలు పెట్టడంతోపాటు.. ఎక్కువ మందికి ఉపాధి కల్పించాలి. ప్రస్తుతం భూములు తీసుకున్న వారిలో ఆర్బీఐ, హడ్కో వంటి సంస్థలతో పాటు.. వివిధ బ్యాంకులు కూడా ఉన్నాయి. ఫిన్ టెక్ వంటి సంస్థలతోపాటు.. వివిధ ఆర్థిక కార్యాకలాపాలు నిర్వహించే సంస్థలకు కేంద్రంగా అమరావతిని ఏ విధంగా తీర్చిదిద్దాలనే అంశంపై మీ సలహాలు అవసరం. అని ముఖ్యమంత్రి అన్నారు.

**భూములిచ్చాం..ఉపాధి కల్పించండి**

ఈ సమావేశం సందర్భంగా వివిధ సంస్థల ప్రతినిధులు ముఖ్యమంత్రికి తమకు అదనంగా భూములను కేటాయించాలని కోరారు. ప్రధానంగా హోటళ్లకు చెందిన వివిధ సంస్థల ప్రతినిధులు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం ప్రస్తుతం కేటాయించిన భూములతోపాటు.. అదనంగా రెండు నుంచి రెండున్నర ఎకరాల భూములను కేటాయించాలని అడిగారు. అలాగే పార్కింగ్ కోసమూ అదనపు భూములు కావాలని మరికొన్ని సంస్థలు కోరాయి. ఏపీ, తెలంగాణల్లోని తమ సిబ్బందికి శిక్షణ ఇచ్చే ట్రైనింగ్ సెంటర్ కోసం తమకు అదనంగా స్థలం కేటాయించాలని పోస్టల్ శాఖ ప్రతినిధులు సీఎంను కోరారు. అలాగే ఆయా సంస్థల కార్యకలాపాలు ప్రారంభించిన తర్వాత.. ఎంత మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామనే అంశాన్ని పలువురు ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. ఎప్పటిలోగా తాము నిర్మాణాలు చేపడతామన్న అంశాన్ని ఆయా సంస్థల ప్రతినిధులు సీఎంకు తెలియచేశారు. తాము చేపట్టబోయే క్యాంపస్ నిర్మాణం ఎలా ఉండబోతోందనే అంశాన్ని బిట్స్ పిలానీ ప్రతినిధులు చంద్రబాబుకు వివరించారు. దీనిపై ప్రత్యేకంగా మరో సమావేశం నిర్వహిద్దామని ముఖ్యమంత్రి చెప్పారు.

**72 సంస్థలు..948 ఎకరాలు**

రాజధానిలో ఇప్పటి వరకు మొత్తంగా 72 సంస్థలకు 947 ఎకరాలను సీఆర్డీఏ కేటాయించింది. వీటిలో ఇప్పటికే 61 సంస్థలకు 886.21 ఎకరాలు కేటాయిస్తే..మరో 11 సంస్థలకు 61.50 ఎకరాలను కేటాయించారు. స్థలాలు పొందిన వారిలో స్కూళ్లు, బ్యాంకులు, యూనివర్సిటీలు, హోటళ్లు, హెల్త్ కేర్ సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ధార్మిక సంస్థలు, ఐటీ, టెక్ పార్కులకు చెందిన యాజమాన్యాలు ఉన్నాయి. నెలలో నిర్మాణాలు ప్రారంభిస్తామని మూడు సంస్థలు చెప్పాయి. రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని 15 సంస్థలు, 5 నెలల్లో నిర్మాణాలు ప్రారంభిస్తామని 13 సంస్థలు, 6 నెలల్లో నిర్మాణాలు ప్రారంభిస్తామని 17 సంస్థలు చెప్పాయి. ఇప్పటికే 10 సంస్థలు తమ నిర్మాణ పనులను ప్రారంభించాయి. మూడు సంస్థలు నిర్మాణాలు పూర్తి చేసుకున్నాయి. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, మున్సిపల్ శాఖ, సీఆర్డీఏలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం రైతులకు శుభవార్త

- బకాయి ధాన్యం నగదు చెల్లింపులకు పౌరసరఫరాల సంస్థకు 1000 కోట్లు విడుదల
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు అన్నారు. రైతుల నుండి సేకరించిన ధాన్యం కు సంబంధించి 24 గంటల్లోనే నగదును రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. గత రబీ 2024-25 సీజన్ లో రైతుల నుండి సేకరించిన వరి ధాన్యం బకాయి చెల్లింపులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చొరవతో పౌర సరఫరాల సంస్థకు 1000 కోట్ల రూపాయలు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (గ్రా) నుండి ఏపీ మార్క్‌ఫెడ్ కు రూ.1000 కోట్ల రుణం అనుమతి పొందామని, ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా ఏపీ మార్క్‌ఫెడ్ నుండి సదరు రూ.1000 కోట్ల నగదును పౌర సరఫరాల సంస్థకు బదిలీ అయ్యాయని తెలిపారు. మార్క్‌ఫెడ్ కు ఇప్పటికే ఉన్నటువంటి రూ.6,700 కోట్ల రుణానికి అదనంగా రూ.1,000 కోట్ల రుణాన్ని పొందామని తెలిపారు. రైతుల నుండి సేకరించిన ధాన్యం నగదు చెల్లింపులు రైతులకు వెనువెంటనే చేయబడతాయని మంత్రి అచ్చెన్నాయుడు గారు వెల్లడించారు.

# ఏపీలో మరో కొత్త జిల్లా

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో మరో కొత్త జిల్లా ఏర్పాటు కానుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేస్తామని మంత్రి డోలా బాలవీరాంజ నేయ స్వామి ప్రకటించారు. గతంలో సీఎం చంద్రబాబు కూడా ఈ జిల్లా ఏర్పాటుపై హామీ ఇచ్చారు. దీంతో ఎన్నో ఏళ్ల కల త్వరలోనే నెరవేరే అవకాశం ఉంది. కాగా మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గాలతో కొత్త జిల్లా ఏర్పాటయ్యే ఛాన్స్ ఉంది.

# బీజేపీ ఏపీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన పీవీఎన్ మాధవ్



అమరావతి : బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు పీవీఎన్ మాధవ్ విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన ఏపీ బీజేపీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నా కంటే ముందు అధ్యక్షులైన వారి శక్తి యుక్తులతో ముందుకు వెళ్తాను అన్నారు.. ప్రతీ కార్యకర్త తానే అధ్యక్షుడయ్యానని అన్నంతగా పని చేస్తున్నారు.. రాష్ట్రంలో అరాచక పాలనకు చరమగీతం పలుకుతూ ఒక నిర్ణయాన్నిచ్చారని పేర్కొన్నారు.. బీజేపీ ఇచ్చిన ఈ పదవిని గౌరవంగా భావించి పని చేస్తాను.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కు నివాళులర్పించాను.. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణకు నివాళులు అర్పించాను రాష్ట్రానికి శాసనభాషగా తెలుగు ఉండాలని అని ఒక శాసన నిఘంటువు తయారు చేసిన విశ్వనాథ సత్యనారాయణ కు నివాళుర్పించాను అని పేర్కొన్నారు మాధవ్..అయితే, ఏపీ బీజేపీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించడానికి ముందు.. తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన మాధవ్.. అనంతరం ర్యాలీగా బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్నారు.. ఆయన వెంట భారీ సంఖ్యలో బీజేపీ శ్రేణులు తరలివచ్చారు.. ఇక, కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ విగ్రహానికి పుష్ప మాల వేసి బాధ్యతల స్వీకార కార్యక్రమానికి బయలుదేరారు.. పీవీఎన్ మాధవ్.. అయితే, ఈ సందర్భంగా పుస్తకప్రియులకు స్వర్గధామంగా ఉన్న విజయవాడలోని లెనిన్ సెంటర్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు.. లెనిన్ కి భారత దేశానికి ఎటువంటి సంబంధం లేదన్న ఆయన.. విశ్వనాథ సత్యనారాయణ విగ్రహం చుట్టూ మంచి వాతావరణం నిర్మాణం చేయాలి, వారి పట్ల నిర్లక్ష్యం తగదు అన్నారు.. ఇక మీదట ఇది లెనిన్ సెంటర్ కాదు.. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ సెంటర్‌గా పిలవాలి అంటూ వ్యాఖ్యానించారు పీవీఎన్ మాధవ్.. ఇక, సంస్థాగతంగా సభ్యత్వాలు, ఎన్నికలు సంపూర్ణంగా జరిగాయి.. బీజేపీ ప్రతీ కార్యకర్త అంకిత భావంతో పని చేయడం వల్ల 25 లక్షల సభ్యత్వం చేరుకున్నాం అన్నారు బీజేపీ ఎంపీ పురంధేశ్వరి.. బీజేపీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఆధారంగా అన్నిస్థాయిలలో అధ్యక్షుల ఎన్నిక జరిగింది.. జాతీయ కౌన్సిల్ మెంబర్ల నియామకం కూడా జరిగింది.. మాధవ్ తండ్రి చలపతిరావు గారు పోరాట పటిమ కలిగిన వ్యక్తి.. ఎమర్జెన్సీలో కూడా చలపతిరావు దంపతులు జైలుకు వెళ్ళారు.. సంస్థాగత అంశాల పట్ల పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి మాధవ్ అని పేర్కొన్నారు.. కార్యకర్తలు అందరూ బిజెపి కుటుంబసభ్యులు.. రెండు సంవత్సరాల నా ప్రస్థానంలో నాకు సహకారం అందించిన వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు పురంధేశ్వరి.. ఇక, రాష్ట్ర కార్యకర్తలు అందరూ మాధవ్ ని అధ్యక్షుడిగా స్వాగతిస్తున్నారు.. మాధవ్ అధ్యక్షుడుగా ప్రకటన జరిగాక పాజిటివ్ వైబ్రేషన్స్ వచ్చాయి అన్నారు బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు.. రాష్ట్రంలో బీజేపీని మంచి స్థాయికి తీసుకెళ్ళే పరిస్థితులు ఉన్నాయి.. అన్ని రాష్ట్రాల్లో బలోపేతం అవ్వడమే బీజేపీ ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు ఎమ్మెల్సీ సోము వీర్రాజు.

# పని చేసే, పని చేయని ప్రభుత్వానికి తేడా గమనించాలి

- అప్పుల ఉబిలో కూరుకు పోయిన రాష్ట్రాన్ని చంద్రబాబు గాడిలో పెడుతున్నారు
- కృష్ణా - గోదావరి జలాల పవిత్ర సంఘమం దగ్గర జలహారతి ఇచ్చిన మంత్రి నిమ్మల



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రతినిధి : వెంటిలేటర్ మీద ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఐసీయూ లోకి తీసుకొచ్చి కోలుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం అందిస్తూ మెరుగైన పాలన అందిస్తున్నారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా పోలవరం కూడి కాలువ ద్వారా కృష్ణా నదిలోకి వచ్చిన గోదావరి జలాలకు ఇబ్రహీం పట్నం పవిత్ర సంఘమం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి జల హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమం లో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, జిల్లా అధికారులు, నాయకులు పాల్గొన్నారు. గోదావరి నదిలో ప్రతి సంవత్సరం 3 వేల టీఎంసీ లు నీరు వృథాగా సముద్రంలోకి కలసిపోతుంది. ఆ వరద నీటిని పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అయ్యేలోగా ఆ ఫలాలు కొంతమేర అయినా అందించాలనే ఆలోచనలో భాగంగానే నాడు చంద్రబాబు నాయుడు గారు పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు అని గుర్తు చేశారు. ఐతే అప్పుడు 2014-19 లో ప్రతిపక్షం లో ఉన్న జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీ లో పట్టిసీమ కాదు, ఇది ఒట్టి సీమ అని ఏద్దేవా చేశారు అని అన్నారు. అలాంటి పట్టిసీమే కృష్ణా డెల్టాలో 13 లక్షల ఎకరాల స్థిరీకరణకు ఉపయోగపడింది అని పట్టిసీమ నుండి గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు ఉపయోగించుకోవడం ద్వారా, కృష్ణా నది ఎగువన శ్రీశైలం బ్యాక్ వాటర్ ను రాయలసీమ కు ఉపయోగించుకోవడం జరుగుతోందని తెలిపారు. గతేడాది రాయలసీమ లో ఏ రిజర్వాయర్ లో చూసినా 90 నుండి 95 శాతం నీటి సామర్థ్యం తో నీటిని నిల్వ చేయగలిగాం అని ఇది చంద్రబాబు గారి ముందు చూపు,వాటర్ మానజ్మెంట్ ద్వారానే సాధ్యమైందన్నారు. పట్టిసీమ ద్వారా 2014 -19 లో 263 టీఎంసీ ల గోదావరి జలాలు కృష్ణా నదిలోకి ఎత్తిపోశాము. ఇది శ్రీశైలం రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టం కంటే కూడా ఎక్కువ. అదేవిధంగా ఇప్పటివరకు 428 టీఎంసీ ల నీటిని తరలించాం. ఇది నాగార్జున సాగర్ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం కంటే ఎక్కువ అని వివరించారు. పట్టిసీమ వల్ల నాడు టీడీపీ ప్రభుత్వం హయాంలో 5 ఏళ్లలో కృష్ణా డెల్టాకు గోదారి జలాలు తరలించడం ద్వారా 50 వేలకోట్ల ఆదాయం సాధించడం జరిగింది. ఇలా కేవలం 1300 కోట్లతో పట్టిసీమ ప్రాజెక్టు నిర్మిస్తే 50 వేల కోట్ల సంపదను రాష్ట్రప్రభుత్వానికి అందించిందని స్పష్టం చేశారు. ఇలా పట్టిసీమ కృష్ణా డెల్టాకు వరప్రదాయని అన్నారు. తద్వారా రాయలసీమను సైతం కరువు కాటకాల ద్వారా కాపాడింది అని తెలిపారు. పట్టిసీమతో పాటు రాష్ట్రంలోని అన్ని ఎత్తిపోతల పథకాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. గత టీడీపీ పాలనలో రాష్ట్రంలో 1040 ఎత్తిపోతల పథకాలు ఉంటే, వీటి ద్వారా 8 లక్షల ఎకరాలకు సాగు నీరు అందిస్తే, గత పాలనలో 450 లిఫ్ట్ స్కీం లు మూతపడ్డాయని,ఈ లిఫ్ట్ స్కీమ్స్ ద్వారా 4 లక్షల ఎకరాలకు నీరందని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. మరలా నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూతపడిన లిఫ్ట్ స్కీమ్స్ అన్నిటినీ బాగు చేసి 8 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకుని , మూతపడిన ప్రతి లిఫ్ట్ స్కీమ్ ను రిపేర్ చేసుకోవడానికి టెండర్లు పిలచి , ఓ అండ్ ఎం కోసం కూడా టెండర్లు పిలచి రైతులకు భారం కాకుండా చర్యలు తీసుకుంటున్నాం అని వివరించారు. వరద ద్వారా వచ్చే ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలనే ఆలోచన చంద్రబాబు గారిది. ఒక ఏడాది వర్షం పడి వరదలు వచ్చినా, మరో ఏడాది వర్షాలు పడక పోయినా నిల్వ చేసుకున్న నీటిని వినియోగించుకోవాలని సూచించారన్నారు. ఈ వాటర్ మానజ్మెంట్ లో భాగంగానే పులిచింతల ప్రాజెక్ట్ లో నేటికి కూడా ఇంకా 20 టీఎంసీ ల నీరు నిల్వ ఉంది, గత ఏడాది కృష్ణా నదికి వచ్చిన వరద జలాలను 45 టీఎంసీ ల నీటిని నిల్వ చేసుకుని తద్వారా ఈ వేసవి సాగు, తాగు నీటి అవసరాలకు వినియోగించుకున్నాం అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి పులిచింతల ప్రాజెక్ట్ లో కేవలం అర టీఎంసీ నీరు మాత్రమే నిల్వ ఉందని మంత్రి నిమ్మల అన్నారు. గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో ఏ లిఫ్ట్ స్కీమ్స్ కి గానీ, లాకులకు, షట్టర్లకు, డోర్లకు గానీ , రిపేర్లు మాట అటుంచి కనీసం గ్రీజు కూడా పెట్టలేదు. ఇలా పులిచింతల గేటు కొట్టుకుపోయినా, గుండ్ల కమ్మ గేట్లు కొట్టుకుపోయినా, అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 20 గ్రామాలు నీట మునిగిపోయి, 42 మంది చనిపోయినా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.

# కార్మికుల పని దినాలపై ప్రతిపక్షాల ఆరోపణలు అవాస్తవాలు



- కార్మికుల సంక్షేమం, అభివృద్ధికి కుటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఫ్యాక్టరీల చట్ట సవరణలపై అసత్య ప్రచారాలను ఖండించిన కార్మిక శాఖమంత్రి వాసం శెట్టి సుభాష్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఫ్యాక్టరీల చట్టంలోని సెక్షన్ 54, 55, 56, 59, 64 మరియు 65లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణలపై ప్రచారమవుతున్న కార్మికులపై సవరణ కత్తి వంటి వార్తలు పూర్తిగా అవాస్తవమైనవని, తప్పుదోవ పట్టించేలా ఉన్నవని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ వాసం శెట్టి సుభాష్ గారు ఖండించారు.

**మంత్రి గారు స్పష్టంగా పేర్కొన్న దాన్ని అనుసరిస్తే,**

ఈ సవరణల ద్వారా ఫ్యాక్టరీల నిర్వహణ సౌలభ్యం పెరగడమే కాకుండా, కార్మికుల హక్కులు, ఆరోగ్యం, భద్రత, ఆదాయ భద్రత కూడా మరింత మెరుగవుతాయని తెలిపారు. వారానికి 48 గంటల గరిష్ఠ పని పరిమితి, అదనపు సమయం సహా 60 గంటల పరిమితి యధాతథంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**ప్రధాన ప్రతిపాదిత మార్పులు:**

రోజువారీ గరిష్ట పని గంటలు 9 నుంచి 10కి (వారానికి 48 గంటలు యథాతథం)
విశ్రాంతి విరామం: 6 గంటల తర్వాత 30 నిమిషాలు
స్ప్రెడ్ ఓవర్: 10.5 గంటల నుంచి 12 గంటలకు పెంపు.
ఓవర్టైమ్ పరిమితి: త్రైమాసికానికి 50/75 గంటల నుండి 144 గంటలకు పెంపు (రెట్టింపు వేతనం వర్తించును)

ఈ మార్పులు కార్మికుల ఆదాయంలో వృద్ధి, పని జీవితం సమతుల్యత, మరింత విశ్రాంతి దినాల అవకాశాలు వంటి ప్రయోజనాలు కలిగిస్తాయని మంత్రి గారు వివరించారు. ఇవి పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండేలా ఉన్నప్పటికీ, ఏ దశలోనూ కార్మికుల హక్కులను హరించే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమం కోసం, కార్మికుల పక్షాన కూటమి ప్రభుత్వం ఎప్పుడు కట్టుబట్టి ఉందని, కార్మికులకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇ యస్ ఐ వైద్యశాల ల ద్వారా మెరుగైన వైద్యం అందిస్తున్నాం, ఇప్పటికే రాష్ట్రము లో అనేక ప్రాంతాల్లో ఇ యస్ ఐ హాస్పిటల్స్ కట్టించాం అన్నారు.మహిళలకు భద్రత విష్యం లో పనిచేసే ప్రాంతం నుంచి ట్రాన్స్పోర్ట్ ద్వారా సురక్షితంగా గమ్యస్తానాలకు చేర వేసే విధంగా యాజమాన్యం ద్వారా ప్రభుత్వంచర్యలుచేపడుతుంది.కార్మికుల పిల్లలకు4 ద్వారా ఉన్నత విద్యకు తొర్పాటు ని అందిచటం జరుగుతుంది అని మంత్రి అన్నారు.

# అల్పపీడనం ఎఫెక్ట్
## 3 రోజులు వరుస వర్షాలు

అమరావతిః నైరుతి రుతు పవనాలు, అల్పపీడనం, ద్రోణి ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి.. ఈ క్రమంలో వాతావరణ శాఖ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వాతావరణ పరిస్థితులపై కీలక అప్డేట్ ఇచ్చింది.. వచ్చే రెండు రోజులు తెలుగు రాష్ట్రాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అక్కడక్కడ భారీ వర్షాలతోపాటు.. ఉరుములు, మెరువులు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈశాన్య అరేబియా సముద్ర ప్రాంతం నుండి గంగా పరివాహక పశ్చిమ బెంగాల్ మరియు దాని పరిసర ప్రాంతాలలో నున్నఅల్పపీడన సంభందిత ఉపరితల ఆవర్తనం వరకు దక్షిణ గుజరాత్ ప్రాంతం, ఉత్తర మధ్య మహారాష్ట్ర, విదర్భ, దక్షిణ ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా సగటు సముద్ర మట్టానికి 4.5 నుండి 7.6 కి.మీ మధ్య ద్రోణి విస్తరించి ఉన్నది.

# వచ్చే నవంబరు 14,15 తేదీల్లో విశాఖపట్నంలో సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వచ్చే నవంబరు 14,15 తేదీల్లో రెండు రోజుల పాటు విశాఖపట్నంలో సిఐఐ(కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్)30 వ పార్టనర్ షిప్ సమ్మిట్ జరగనుంది.ఇందుకు సంబంధించిన సన్నాహక ఏర్పాట్లపై బుధవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ టెక్నాలజీని ఉపయోగించి ఈసమ్మిట్ కు సంబంధించిన రిజిస్ట్రేషన్ సహా ఇతర ఏర్పాట్లకు సంబంధించిన అన్ని అంశాలను ఆన్లైన్ చేయాలన్నారు. ఈసమ్మిట్ ను విజయవంతంగా నిర్వహించేందుకు ఇప్పటి నుండే తగిన సన్నాహక ఏర్పాట్లను మొదలు పెట్టాలని పరిశ్రమల శాఖ అధికారులను,విశాఖపట్నం జిల్లా కలెక్టర్ సహా సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈసమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించి ఎప్పటికప్పుడు సిఐఐతో సమన్వయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పరిశ్రమలు, వాణిజ్యశాఖ కార్యదర్శి నోడలు అధికారిగా ఉంటారని చెప్పారు. ఈ సమ్మిట్ కు కేంద్ర ప్రభుత్వం నుండి కేంద్ర మంత్రులు పలు శాఖల ఉన్నతాధికారులు సహా భారత పరిశ్రమల సమాఖ్య తదితర సంస్థలకు చెందిన అధిక సంఖ్యలో ప్రతినిధులు పాల్గోనున్నందున అందుకు అనుగుణంగా తగిన పటిష్ట ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.రాష్ట్రంలోని ముఖ్యమైన ప్రాజెక్టులను ఈసమ్మిట్లో ఎగ్జిబిషన్ లో షోకేషింగ్ చేసేందుకు ఆయా శాఖల కార్యదర్శులు ఆయా ప్రాజెక్టులు,పథకాలకు సంబంధించిన కంటెంట్ ను గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ఈసమ్మిట్ కు సంబంధించి వెంటనే మీడియా పార్టనర్ ను ఖరారు చేయాలని సమాచారశాఖ డైరెక్టర్ కు సిఎస్ విజయానంద్ చెప్పారు. ఈసమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్య శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్ మాట్లాడుతూ సిఐఐ 30వ పార్టనర్ షిప్ ను సమ్మిట్ కు సంబంధించి సిఎస్ అధ్యక్షతన ఇది తొలి వర్కింగ్ కమిటీ సమావేశమని అన్నారు.ఈనెల 16న రెండవ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.అనంతరం మంత్రుల బృందం (జిఓఎం)సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు.వచ్చే వర్కింగ్ కమిటీ సమావేశం నాటికి ఈసమ్మిట్ కు చెందిన లోగో,వివిధ ప్రచారాలకు సంబంధించి వీడియో తదితర మెటీరియల్ ను సిద్ధం చేయడం జరుగుతందని తెలిపారు.విశాఖలో జరిగే పార్టనర్ షిప్పు సమ్మిట్ లో భాగంగా రోడ్డు షో,ఎగ్జిబిషన్,పలు ప్రాజెక్టులకు సంబంధించిన ఎంఓయులను కుదుర్చుకోవడం జరుగు తుందని అన్నారు.ఈపార్టనర్ షిప్పు సమ్మిట్ ను విజయవంతం చేసేందుకు వీలుగా వివిధ శాఖలకు సెక్టార్ వారీగా బాధ్యలను కేటాయించడం జరుగుతోందని చెప్పారు.అంతేగాక సిటీ బ్యూటిఫికేషన్, ఎగ్జిబిషన్,ప్రోటోకాల్, రిసెప్షన్, ఎకామడేషన్,ట్రాన్సుపోర్టు మరియు లాజిస్టిక్స్, కల్చరల్,మీడియా,ట్రాఫిక్ అండ్ సెక్యురిటీ వంటి పలు కమిటీలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని యువరాజ్ పేర్కొన్నారు. ఈసమావేశంలో ఏపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్, డైరెక్టర్ ఐఅండ్పిఆర్ హిమాన్షు శుక్ల, పరిశ్రమల శాఖ అదనపు



సంచాలకులు రామలింగేశ్వర రాజు,నెడ్ క్యాప్ ఎండి కమలాకర్ బాబు,సిఐఐ దక్షిణ ప్రాంత రీజనల్ డైరెక్టర్ ఎన్ఎం జయేశ్,ఇడి సాయ్ కత్ రాయ్ చౌదరి,ఎపి హెడ్ బి శ్రీనివాస్ సతీష్,జియం జె.ఇమాన్యుల్ మహేష్ కుమార్,సీయనిర్ కన్సల్టెంట్ రాజగోపాల్,తదితరులు పాల్గొన్నారు.అలాగే ఎంఎయుడి ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్,పర్యాటక సంస్థ ఎండి ఆమ్రపాలి,ఐటి శాఖ కార్యదర్శి కె.భాస్కర్,ఆహారశుద్ధి శాఖ కార్యదర్శి చిరంజీవి చౌదరి తదితర అధికారులు వర్చువల్ గా పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును కలిసిన 26 కులాల ప్రతినిధులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బిసి వెలమ సంఘం సంఘం సభ్యులు అంటే అధ్యక్షుడు గొల్లు బాబూరావు మరియు ట్రెజరర్ చింతల అప్పారావు నిన్న సాయంత్రం న్యూఢిల్లీలోని తన కార్యాలయ గదిలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడును 26 కులాల ప్రతినిధులు కలిశారు.తెలంగాణ రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ నుండి స్థిరపడిన 26 కులాలను బీసీ జాబితా నుండి తొలగించి ఓసి జాబితాలో చేర్చారని ఈ విషయంలో తగు చర్య తీసుకుని తమకు న్యాయం చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.



# అడ్వకేట్లు ఎవరికీ బీపీ తెప్పించకండి.. షుగర్ స్థాయిలు పెంచకండి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: న్యాయస్థానాల్లో వాడీవేడీగా వాదనలు జరుగుతుంటే సంయమనంతో ఉండాల్సిన న్యాయమూర్తులు సైతం పట్టరాని ఆవేశంతో లాయర్లపై విరుచుకుపడుతున్నారని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ వ్యాఖ్యానించారు. ఇలాంటి ఆవేశాలు కోర్టుల్లో ప్రశాంత పనివాతావరణాన్ని పాడుచేస్తాయని ఆయన వ్యాఖ్యానించారు. ముంబైలో బాంబే హైకోర్టులో కేసుల వాదోపవాదనల ప్రత్యక్ష ప్రసారాల సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చే కార్యక్రమాన్ని సీజేఐ గవాయ్ ప్రారంభించి తర్వాత ప్రసంగించారు. బాంబే హైకోర్టులో న్యాయమూర్తులు వెలువర్చిన ఎన్నోతీర్పులను చూసి గర్వపడ్డా. తీర్పులను చాలా చక్కగా రాశారు. ఆ తీర్పులను చూసి గర్వపడ్డా. తీర్పులను చాలా చక్కగా రాశారు. అయితే ఈ హైకోర్టు జడ్జీలపై కొన్ని అభ్యంతరాలు సైతం వ్యక్తమవుతున్నాయి. కొందరు న్యాయమూర్తులు కోపాన్ని నియంత్రించుకోలేక కోర్టుల్లోనే తిట్టేస్తున్నట్లు నాకు సమాచారం అందింది. న్యాయమూర్తిగా పనిచేయడం అనేది మిగతా ఉద్యోగాల మాదిరి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదింటి వరకు పనిచేసేది కాదు. సమాజం, దేశం కోసం చేసే అత్యుత్తమమైన సేవల్లో ఇదీ ఒకటి.ఇందుకు అంకితభావం, నిబద్ధత చాలా అవసరం. అయితే కొందరు జడ్జీలు తరచూ లాయర్లతో మర్యాదలేకుండా, పరుష పదజాలం ఉపయోగిస్తూ తిడుతున్నట్లు కనిపిస్తోంది. తరచూ లాయర్లకు, కొందరు ఉన్నతాధికారులకు సమన్లు జారీచేస్తున్నారు. అనవసరంగా సమన్లు జారీచేయడం వల్ల పెద్దగా ఒరిగేదేమీ ఉండదు. జడ్జీలు ప్రశాంతంగా ఉంటే కోర్టుహాల్లో వాతావరణం హుందాగా ఉంటుంది. అలాంటప్పుడే లాయర్లుసహా అక్కడ ఉండేవాళ్లందరి రక్తపోటు, చక్కర స్థాయిలు సాధారణ స్థాయిలో ఉంటాయి. న్యాయమూర్తులకూ వర్తిస్తుంది" అని అనగానే అక్కడ ఉన్నవా గంతా ఫక్కున నవ్వారు. నేడు జడ్జీలు పార్టైమ్ జడ్జీల్లా తయారయ్యారు. కొందరు జడ్జీలు రోజువారీ విధులను సంపూర్ణంగా చేయకుండా మధ్యలోనే వదిలేస్తున్నారు. ఇలాంటి పార్ట్ టైమ్ జడ్జీలతో సమస్యే. కొన్ని ధర్మాసనాల్లో కొందరు జడ్జీల వైఖరిపై నాకు ఎంతో సమాచారం అందింది. పేర్లు వెల్లడించనుగానీ వాళ్లు మొదటి సెషన్లో కొద్దిసేపు, తర్వాతి సెషన్లో కొద్దిసేపు ధర్మాసనంపై కూర్చుని వెళ్లిపోతున్నారు. ఇలాంటి పార్ట్ టైమ్ జడ్జీల వైఖరి మంచిది కాదు. సమాజానికి, దేశానికి సేవచేసే జడ్జీగా ప్రమాణంచేశాక ఇలాంటి ధోరణి ప్రదర్శించడ ప్రమాణాన్ని చిన్నచూపు చూడటమే అవుతుంది.




● కేసీఆర్ పాలన కంటే మేమే సమర్థవంతంగా పనిచేస్తున్నాం ● జగన్, కేసీఆర్ భేటీలోనే ఈ నిర్ణయం ● కాళేశ్వరంపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం
● బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పులు చేసి ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేస్తోంది ● బ్రిజేష్ ట్రిబ్యునల్ 811 టిఎంసిలలో ఏపీ తెలంగాణకు నీటి పంపకాలు చేసింది
● తెలంగాణకు 575 టీఎంసీలు కేటాయించింది ● కృష్ణా నదీ జలాలపై మంత్రి ఉత్తమ్ కీలక వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత పదేళ్ల కంటే సమర్థవంతంగా పని చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కృష్ణా నదీ జలాలపై ప్రగతి భవన్లో తెలంగాణ నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి మాట్లాడారు. కాళేశ్వరంపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుందని బీఆర్ఎస్ వాదనలో ఎన్ని అబద్ధాలు ఉన్నాయో చెప్తామన్నారు. మిగులు జలాల వాడకం కోసం ఎస్ఎల్బీసీ టన్నెల్, కల్వకుర్తి, నెట్టెంపాడు, పాలమూరు రంగారెడ్డి, డిండి, కోయిల్ సాగర్ ప్రాజెక్టులు పదేళ్లలో పూర్తి చేసి ఉంటే కృష్ణాజలాల్లో తెలంగాణకు పూర్తి వాటా దక్కేదని తెలిపారు. బ్రిజేష్ ట్రిబ్యునల్ 811 టీఎంసీలలో తెలంగాణ ఏపీ లకు నీటి వాటా పంపిణీ చేయాలని ఫైనల్ ఆర్గ్యుమెంట్ దశకు చేరుకుందన్నారు. 811 టీఎంసీలలో తెలంగాణకి 575 టీఎంసీలు ఇవ్వాలనే వినిపిస్తున్నట్లు తెలిపారు. పరివాహక, బేసిన్ జనాభా, సాగు అవసరాల గురించి వివరిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ వాళ్ళు బ్రిజేష్ ట్రిబ్యునల్ ముందు తెలంగాణకి 299 టీఎంసీలు చాలు అని వాదించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఆంధ్ర ప్రదేశ్ కి 518 టీఎంసీలు ఇవ్వడానికి ఒప్పుకుందన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలో వచ్చాకా తెలంగాణకి ఎక్కువ టీఎంసీలు ఇవ్వాలని కొట్లాడుతున్నామన్నారు. 2020 జనవరిలో 34 శాతం తెలంగాణకి చాలు అని కేఆర్ఎంబీ ముందు లిఖిత పూర్వకంగా ఒప్పుకున్నది కేసీఆర్ ప్రభుత్వమని ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ రోజు గోబెల్స్ ప్రచారం చేస్తుందని విమర్శించారు. తెలంగాణకి అన్యాయం చేసిన బీఆర్ఎస్.. ఇప్పుడు మనం అన్యాయం చేస్తున్నామని ప్రచారం చేస్తుందన్నారు. ఏపీ ప్రభుత్వం ప్రతి రోజు.. 1.09 టీఎంసీలు రాయలసీమ తరలించుకునేలా చేసుకుందన్నారు. ఇది బీఆర్ఆర్ఎస్ హయంలోనే జరిగిందన్నారు. పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటరీ కెపాసిటీని ఏపీ పెంచిందని.. బీఆర్ఎస్ హయాంలోనే 92క్యూసెక్కులకు పెంచినట్లు తెలిపారు.

2020 జూన్ లో జగన్.. కేసీఆర్ భేటి అయ్యారని.. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి రెండింతలు తరలించుకునేలా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందన్నారు. ఆగస్టు 2020లో అపెక్స్ కౌన్సిల్కి జగన్.. కేసీఆర్ పోయారన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్.. అప్పటికే ఏపీ మొదలుపెట్టింది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కి.. టెండర్ల ప్రక్రియ కోసం కేసీఆర్ సహకరించారు. అపెక్స్ కమిటీ ముందు టెండర్ కంటే ముందే అభ్యంతరం వ్యక్తం చేయలేదు. సుప్రీంకోర్టు దృష్టికి కూడా తీసుకెళ్లలేదు. పాలమూరు వ్యక్తి కేసు వేశాక తెలంగాణ ప్రభుత్వం ఇంప్లీడ్ అయ్యింది. ప్రతిపక్ష నాయకుడు కల్వకుర్తి పంపులు స్టార్ట్ చేయలేదు అంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 286 టీఎంసీలు మనం వాడుకున్నాం. బీఆర్ఎస్ హయంలో కూడా ఇంత కృష్ణా వాటర్ ఉపయోగించుకోలేదు. కాళేశ్వరం కోసం లక్ష కోట్లు పెట్టినా దుర్వినియోగం అయ్యింది. బీఆర్ఎస్ పెండింగ్ ప్రాజెక్టులు పట్టించుకోక పోవడంతో తెలంగాణకి అన్యాయం జరిగింది. బ్రిజేష్ ట్రిబ్యునల్ ముందు వాదనలకు నేనే వెళ్తున్నా ఏపీ ఏం చెప్తుంది మన అడ్వకేట్లు వాదన ఎలా ఉంది అనేది నేనే పర్యవేక్షిస్తున్నా టెలిమెట్రి మిషన్లు కూడా బీఆర్ఎస్ పట్టించుకోలేదు. ఎవరు ఎంత నీటి వినియోగం చేస్తుంది అనేది తెలుసుకోవడానికి టెలిమెట్రిక్ ఉండాలి. ఏపీ డబ్బులు ఇవ్వకపోయినా మనమే ఇచ్చి టెలిమెట్రిక్ ఏర్పాటు చేశాం. మేడిగడ్డ మనం అధికారంలోకి రాక ముందే కూలింది. తుమ్మిడిహెట్టి దగ్గర 38 వెల కోట్లలో కాంగ్రెస్ ప్రాజెక్టు మొదలుపెట్టింది. కొన్ని అప్రూవల్ వచ్చాయి.

11670 కోట్ల పనులు పూర్తి అయ్యాయి ప్రాజెక్టులో 33 శాతం పనులు పూర్తి అయ్యాయి. కేసీఆర్ సీఎం అయ్యాక ప్రాణహిత చేవెళ్ల అద్భుత ప్రాజెక్టు దాన్ని నేషనల్ ప్రాజెక్టుగా చేయండి అని కేంద్రానికి లేఖ రాశారు. ఇరిగేషన్ శాఖకి వచ్చే బడ్జెట్ లోనే అప్పులు కట్టాలి. గడిచిన ఏడాది16 వేల కోట్లు అప్పుల కోసం కట్టినం. పూర్తిస్థాయి రీ పేమెంట్ మొదలుకాలేదు. ప్రాజెక్టు పూర్తి ఐతే ఇంకా ఎంత కట్టాలో తేలుతుంది. ప్రాజెక్టు ఎక్కడ కట్టినా నీళ్లు ఎల్లంపల్లి నింపు తేవాల్సిందే. నీటి సోర్స్ మేడిగడ్డ అదే కూలిపోయిన తర్వాత నీళ్లు ఎలా తెస్తాం. బీఆర్ఎస్ బేసిక్ ఆర్గ్యుమెంట్ తప్పు. మేడిగడ్డ కూలింది వాళ్ళ హయంలోనే. లీకేజీలు వాళ్ళ హయంలోనే మొదటి నుండి లీకేజీలో ఉంది. బీఆర్ఎస్ కనీసం రిపేరు కూడా చేయలేదు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## యూరియాపై సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి..
# స్పందించిన కేంద్రమంత్రి జేపీ నడ్డా



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఖరీఫ్ సీజన్లో తమ రాష్ట్రంలో యూరియాకు గరిష్టంగా డిమాండ్ ఉంటుందంటూ కేంద్రమంత్రి జేపీ నడ్డాకి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతడ్డి విజ్ఞప్తి చేశారు. ఖరీఫ్ సీజన్లో సరిపడా యూరియా తెలంగాణకు కేంద్రప్రభుత్వం ఇవ్వాలని రేవంతడ్డి కోరారు. అయితే సీఎం విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతుల డిమాండ్లను నెరవేర్చే దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు కేంద్రమంత్రి జేపీ నడ్డా. అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా ఉండేలా చూసుకోవాలని ఎరువుల శాఖ అధికారులను ఆదేశించారు. ఇవాళ (బుధవారం) ఢిల్లీలో జేపీ నడ్డా మీడియాతో మాట్లాడారు. రసాయన ఎరువులు అధికంగా వాడటంతో భూమిలోని సారం తగ్గిపోతోందని ముఖ్యమంత్రికి కేంద్రమంత్రి జేపీ నడ్డా సూచించారు. 2023-24 రబీతో పోలిస్తే 2024- 25లో 21శాతం అదనంగా యూరియా అమ్మకాలు జరిగాయని కేంద్రమంత్రి వెల్లడించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం ఇప్పటివరకు 12.4శాతం అదనవు వినియోగం జరిగిందని చెప్పుకొచ్చారు. వ్యవసాయేతర అవసరాలకు యూరియాను దారి మళ్లించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రసాయన ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయ ఎరువులు, సేంద్రీయ సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి పీఎం ప్రణం పథకం గురించి తెలంగాణ అధికారులకు కేంద్ర ఎరువుల శాఖ కార్యదర్శి రంజిత్ కుమార్ మిశ్రా వివరించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల మధ్య ఎరువుల సమన్వయాన్ని చేస్తూ రైతులకు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని అధికారులకు కేంద్రమంత్రి జేపీ నడ్డా ఆదేశించారు.

## కల్తీ కల్లు బారినపడ చనిపోయిన వారికి
# కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్ టార్గెట్లలో భాగంగానే కల్తీ కల్లు బారినపడి అమాయకులు బలి అవుతున్నారని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఆరోపించారు. కల్తీ కల్లు బారినపడి చనిపోయిన వారి కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు.

కల్తీకల్లు తాగి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఎంపీ ఈటల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు లు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ కూలిపని చేసుకొనే వారు. కల్తీకల్లు తాగి అస్వస్థతకు గురయ్యారు. 7 మంది గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. 15 మంది నిమ్స్ లో ఉన్నారు. చాలామందివి కిడ్నీలు పాడయ్యాయి. ఒకరు ఇంటిదగ్గరే చనిపోగా, ఇద్దరు ఆసుపత్రుల్లో చనిపోయారని సమాచారం.బాధితులందరికీ ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలి. కల్లు కల్తీ కాకుండా ప్రభుత్వం నియంత్రించాలి. దీనిని తాగేవారంతా పేదవారు. కూలిపని చేసుకొనే వారు ఉపశమనం కోసం కొంతమంది కల్లు తాగే అలవాటు ఉంటుంది. కల్తీకల్లు వల్ల ముగ్గురు చనిపోయారని సమాచారం.విషపు కల్లు తాగి 7 మంది గాంధీలో క్రిటికల్ గా ఉన్నారు. 15 మంది నిమ్స్ లో ఉన్నారు. పెద్ద సంఖ్యలో బాధితులు ఉన్నారు. కొంతమందివి కిడ్నీలు పాడయ్యాయి. ఇది తాగేవారు పేదవాళ్ళు. కల్తీ కాకుండా నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.ముగ్గురు చనిపోయినారని సమాచారం.. ప్రభుత్వం కప్పి పుచ్చినా దాచినా ఇది దాగదు. ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇవ్వాలి. బాధితులకు వైద్యం పూర్తిగా ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం చాలా స్పష్టంగా కనిపిస్తోంది.. కల్తీ నివారించాల్సిన వారు పట్టించుకోవడం లేదు. పది వేల కోట్లు ఆదాయం ఇప్పుడు 50 వేల కోట్లు అయ్యింది. ఎక్కువ అమ్మాలని డిపార్ట్మెంట్ ఒత్తిడి తెస్తుంది.ఎక్సైజ్ మీద వచ్చే ఆదాయం పాజిటివ్ ఆదాయం కాదు. సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# ప్రజా ప్రభుత్వంలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం లో సంక్షేమంతో పాటు అభివృద్ధి కి సమపాళ్లలో ప్రాధాన్యతనిస్తున్నామని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నాడు ఆర్ అండ్ బి శాఖ అధికారులు, అధికారులతో డా.బి.ఆర్ అంబేద్కర్

● అర్బన్, సెమీ అర్బన్, రూరల్ ఏరియాలుగా రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ● ఆర్ అండ్ బి అధికారులు ఫీల్డ్ విజిట్ చేస్తూ క్వాలిటీ చెక్ చేయాలి ● దీన్ని సిరియస్‌గా తీసుకొని అధికారులు రేయింబవళ్ళు కష్టపడాలి
● 65 రోడ్ల పనుల పురోగతిలో వేగం పెంచాలి ● రోడ్లు భవనాలు శాఖ సమీక్షలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ లో సుదీర్ఘంగా 5గంటల పాటు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి కనెక్టివిటీలో హ్యామ్ రోడ్లు కీలకం కానున్నాయని తెలిపారు. అర్బన్,సెమీ అర్బన్, రూరల్ ఏరియాలుగా రోడ్ల నిర్మాణాన్ని ప్రాధాన్యత క్రమంలో చేపడతామని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హ్యామ్ రోడ్ల ప్యాకేజీల ఆమోదంతో తర్వాత టెండర్ ప్రక్రియ వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో రోడ్ ప్యాకేజీల వివరాలు చర్చించారు. నార్మ్స్ ప్రకారం పూర్తి స్థాయిలో నాణ్యత పాటిస్తూ హ్యామ్ రోడ్ల నిర్మాణం చేస్తామని,పదేళ్ల వరకు చెక్కు చెదరకుండా ఉండే విధంగా క్వాలిటీ పాటించేలా వర్క్ ఏజెన్సీలకు ముందుగానే తెలియజెప్పాలని ఆర్ అండ్ బి అధికారులతో అన్నారు. ఆర్ అండ్ బి అధికారులు ఫీల్డ్ విజిట్ చేస్తూ క్వాలిటీ చెక్ చేయడమే కాకుండా లో లెవెల్ బ్రిడ్జి,హై లెవల్ బ్రిడ్జ్ లాంటివి ముందే ఐడెంటిఫై చేసి భవిష్యత్ లో ప్రమాదాలు జరగకుండా..రవాణాకు అసౌకర్యం లేకుండా కన్సల్టెంట్ టీం లతో సంప్రదించి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. హ్యామ్ విధానంలో ఆర్ అండ్ బి పరిధిలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 50% రోడ్లు కవర్ అవుతాయనీ,దీన్ని సిరియస్ గా తీసుకొని అధికారులు రేయింబవళ్ళు కష్టపడాలన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం పనుల ప్రారంభంతో పాటు సదరన్ పార్ట్ ఆమోదం కోసం సిఎం తో కలిసి ప్రధాని మోదీ,కేంద్రమంత్రి గడ్కరీని త్వరలో కలుస్తామని చెప్పారు. 65 రోడ్ల పనుల పురోగతి పై అధికారులను ఆరా తీసిన మంత్రి మదీనాగూడ నుండి సంగారెడ్డి వరకు 6లేన్ల రహదారి విస్తరణ పనుల పురోగతిపై చర్చించి పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు.టిమ్స్ హాస్పిటల్స్,వరంగల్ హాస్పిటల్,మెడికల్ కాలేజీలు, కలెక్టరేట్లు, పలు ఆర్వోబి లు నిర్మాణ చివరి దశలో ఉన్నవాటిని వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రీజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్, అధికారులు, ఆర్ అండ్ బి ఈఎన్సి జయ భారతి,సి.ఈ లు రాజేశ్వర్ రెడ్డి,మోహన్ నాయక్,ఎస్.ఈ ధర్మారెడ్డి,పలువురు ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

# మరోసారి ఆసుపత్రికి కేసీఆర్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మరోసారి యశోద ఆసుపత్రికి వెళ్లనున్నారు. గురువారం ఉదయం ఆయన సోమాజిగూడలోని యశోద ఆసుపత్రికి వెళ్లనున్నారు. వైద్యుల సూచన మేరకే ఆయన ఆసుపత్రికి వెళ్లనున్నట్లు కేసీఆర్ కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ వైద్య పరీక్షల అనంతరం మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవల్లిలోని తన ఫామ్హౌస్కు వెళ్లే అవకాశముందని వారు వెల్లడించారు. అయితే గత ఐదు రోజులుగా కేసీఆర్ నందినగర్లోని తన నివాసంలోనే విశ్రాంతి తీసుకుంటున్న సంగతి తెలిసిందే.

జూన్ 11వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ ఎదుట మాజీ సీఎం కేసీఆర్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే ఆయన కొంత అస్వస్థతతో ఉన్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణ నేపథ్యంలో ఓపెన్ కోర్టుకు తాను రాలేనని.. ఇన్సైడ్ విచారణకు హాజరవుతానంటూ కమిషన్కు ఆయన స్పష్టం చేశారు. అందుకు కమిషన్ సైతం సానుకూలంగా స్పందించింది. దీంతో ఇన్ సైడ్ విచారణకు కేసీఆర్ హాజరయ్యారు. ఈ విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్.. నేరుగా ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్కు చేరుకున్నారు.

అనంతరం కొద్ది రోజుల తర్వాత ఆయన అనారోగ్యానికి గురయినట్లు తెలుస్తుంది. అంటే.. జలుబు, దగ్గు, తలనొప్పితోపాటు సీజనల్ జర్వంతో బాధపడినట్లు సమాచారం. ఆ క్రమంలో జులై 3వ తేదీన ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ నుంచి హైదరాబాద్ నంది నగర్లోని తన నివాసానికి కుటుంబసభ్యులతో కలిసి కేసీఆర్ చేరుకున్నారు. అనంతరం సోమాజిగూడలోని యశోద ఆస్పత్రికి వెళ్లారు.

అయితే ఇంటి వద్ద కేసీఆర్కు వైద్యులు పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. కానీ మరిన్ని వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉందని.. అందుకు ఆసుపత్రిలో చేరాలంటూ కేసీఆర్కు వైద్యులు సూచించారు. దీంతో కేసీఆర్ ఆసుపత్రిలో చేరారు. ఆ తర్వాత ఆయన డిశార్చ్ అయ్యారు. దాదాపు వారం రోజుల తర్వాత కేసీఆర్ మళ్లీ సోమాజిగూడలోని యశోద ఆసుపత్రికి వెళ్లనున్నారు.

# నాగర్ కర్నూల్ చిట్టీ వ్యాపారస్తుల బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

● ప్రభుత్వం సీజ్ చేసిన ఆస్తులను బాధితులకు వర్తింపజేయాలి ● సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పాలమూరు ప్రాజెక్టు భూములు కోల్పోయిన రైతుల వద్ద రెండు రూపాయలకు వడ్డీలు ఇస్తామని కంపెనీ మూసేసిన సంఘటనలో రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి వారిని శిక్షించి బాధితులకు న్యాయం చేయాలని సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి డిమాండ్ చేశారు. మంగళవారం నాగర్ కర్నూల్ చిట్టి వ్యాపారస్తుల బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ ప్రెస్ క్లబ్ నిర్వహించిన కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యవస్థ తూపిడి వ్యవస్థ, దోపిడి రాజ్యంలో దళారీల రాజ్యంలో పేదవాళ్లకు ఆస్తులు పేదవాళ్ళని బొమ్మ మీద బతకనివ్వకుండా వనరులు చేయడం జరుగుతుంది. కార్పొరేట్ మీడియా ఇలాంటి మీటింగ్ పేదల బాధలు పట్టించుకోవు, తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం నుండి ఇప్పటివరకు బాధితులకు అండగా నిలుస్తున్న వారికి సహకరించాల న్నారు. మోసపోయే వారు ఉన్నన్ని రోజులు మోసం పుడుతూనే ఉంటుంది. కట్టడి చేయడానికి అందరం కలిసి పనిచేయాలన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బాధితుల సంఘం తరపున నాయకత్వం వహిస్తున్న పర్వతాలు యాదవ్ మాట్లాడుతూపాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులు నాగర్ కర్నూల్ జిల్లా వనపర్తి జిల్లా 2500 మంది రైతుల దగ్గర గవర్నమెంట్ ఇచ్చిన నష్టపరిహారాన్ని అక్కడి నాగర్ కర్నూల్ మార్కెట్ యార్డులో ఓం శ్రీ సాయిరాం అనే ఫైనాన్స్ కంపెనీని ఏర్పాటు చేసి రైతులకు వచ్చిన నష్టపరిహార డబ్బులను రెండు రూపాయల వడ్డీ ఇస్తామని నమ్మబలికి మీరు ఎప్పుడైనా ఎక్కడైనా భూములు గానీ ఇల్లు గాని ప్లాట్లు గాని కొన్నప్పుడు 15 రోజుల ముందు చెబితే మీ డబ్బులు మీకు ఇస్తామని చెప్పి డిపాజిట్ చేపించుకున్నారుఈ యొక్క డిపాజిట్ డబ్బులు 2018 నుంచి 2020 వరకు చేపించుకున్నారు రైతులు వారి అవసరాల మేరకు డబ్బులు ఇవ్వాలని ఈ ఫైనాన్స్ కంపెనీ వారి దగ్గరికి 2020 నుండి 2023 వరకు తిరిగి తిరిగి వాళ్ళ కాళ్లు చెప్పులు అరిగిపోయాయి అప్పుడు ఇప్పుడు అని మాయ మాటలు చెబుతూ 2023న ఫైనాన్స్ కంపెనీని ఎత్తివేశారు ఫైనాన్స్ కంపెనీని ఎత్తివేసిన తర్వాత రైతులు కేసు పెట్టినారు. ఫైనాన్స్ కంపెనీకి సంబంధించిన ఆరుగురిని అరెస్టు చేశారు మరో ఎనిమిది మంది ముందస్తుబేలు తెచ్చుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ 14 మంది ఆస్తులను జప్తు చేసి ఆ యొక్క జీవో నెంబర్ 562 తెలంగాణ మార్కెట్ వాల్యూ ప్రకారం 50 కోట్ల ఆస్తిని జప్తు చేశారు. ఇందులో ముఖ్యంగా ముత్యాల సాయిబాబు, ఇత్యాల




ధనుంజయ్,ఇట్యాల బాలేశ్వర్, నాగం బుచ్చిరెడ్డి అలియాస్ సురేందర్ రెడ్డి జానకిరామ్ రెడ్డి కరుణాకర్ రెడ్డి అనుపటి శ్రీనివాసులు వీరు ప్రధాన నిందితులు రైతుల డిమాండ్ ఏమనగా వారం రోజుల్లోగా వీళ్ళందరూ కలెక్టర్ ఆఫీస్ కు వచ్చి ఈ యొక్క ఆస్తులను గ్రామాల వారిగా రైతుల పేరుమీద రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే దాదాపు 150 మంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.లేనియెడల వారం రోజులు ఇస్తున్నామనిఈ వారంలో చేయకపోతే ఈ ఆరు గురి నిందితుల ఇంటిదగ్గర వంట వార్పు చేస్తాం అని హెచ్చరించారు.మన తొలి వెలుగు సీఈఓ గంజి రఘు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ ఫైనాన్స్ సమస్య పరిష్కరించేంతవరకు నిరంతరం పోరాటం చేస్తేనే అంతిమ విజయం సాధ్యం. మన తొలి వెలుగు పేద ప్రజల సమస్యల కోసం పోరాటం చేస్తుంది. డబ్బులు మీకు వచ్చేంతవరకు మనతోని వెలుగు పోరాటం చేస్తుంది. రాష్ట్రంలో మాఫియా ముఠా తయారైంది. గత ప్రభుత్వం పూల కొడితే రేవంత్ రెడ్డి వెళ్లారు మరి ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత గౌడ్ దొడ్డి ఇల్లు కూడా కొడుతున్నారు. ప్రొఫెసర్ పసునూరి రవీందర్ మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమానికి లేనంత సీరియస్ అన్నట్లుగా పోరాటం చేయడం అభినందనీయం. మీ ముఖాలలో అమాయకత్వంతోనే మిమ్మల్ని దారుణంగా మోసం చేశారు. ఈ ఫైనాన్స్ దోపిడీకి నిరసనగా పోరాటం చేసేందుకు ముందు ఉండాలి. న్యాయం జరిగేంతవరకు నీ వెంట నడుస్తాం అని అన్నారు. పృథ్వీరాజ్ యాదవ్ మాట్లాడుతూ చిట్టి ఫైనాన్స్ మోసగాళ్లు పట్ల అప్రమత్తంగా ఉండాలి. అటాచ్మెంట్ చేసినప్పుడు పోలీసులు కేసులు ఎందుకు పెట్టడం లేదు అని ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే సంతకాలు పెట్టియ్యాలి. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు కొట్లాడుదాం ఉద్యమానికి మూర్తి మద్దతు ఇస్తామన్నారు. కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షులు రాఘవాచారి, ఓయూ జె ఎ సి నాయకులు కొంగల పాండు కురువ, కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, అన్ని పార్టీల అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు. బిసి సమాజ్ అధ్యక్షుడు అధ్యక్షుడు సంగెం సూర్యారావు, సీనియర్ జర్నలిస్ట్ రఫీ, పబ్బతి కృష్ణ, శ్రీశైలం, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సమానత్వంలో దూసుకెళ్తున్న భారత్!

ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన జీని సూచిక నివేదిక ప్రకారం, భారతదేశం ప్రపంచంలోని అత్యంత సమాన సమాజాలలో నాలుగవ స్థానంలో నిలిచింది. ఈ విజయంతో భారత్ జి 7 మరియు జి 20 దేశాలన్నింటినీ దాటింది.ఆర్థిక అసమానతలను కొలిచే ఈ గిని సూచికలో భారతదేశం చూపిన ఈ ప్రతిఫలం దేశ అభివృద్ధికి, సామాజిక సమానత్వానికి గొప్ప సాక్ష్యం.అంటే ఫ్రాన్స్ ,జర్మనీ,యుకె లాంటి దేశాల కన్నా భారత్ ముందు ఉంది.

ప్రపంచ ఆర్థిక వ్యత్యాసాలు రోజు రోజుకి పెరుగుతూ ఉన్న పరిస్థితుల్లో, భారతదేశం జీని సూచికలో నాలుగో అత్యంత సమాన సమాజంగా నిలవడం విశేష విషయం. ఇది కేవలం ఒక గణాంకం మాత్రమే కాదు, మన దేశ సమాజం, ఆర్థిక వ్యవస్థలో జరిగిన మార్పులు, సామాజిక సమానత్వంపై పెరిగిన దృష్టి ఫలితం. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు, సంక్షేమ పథకాల సమగ్ర అమలుతో, సంపదా వ్యత్యాసాలను తగ్గిస్తూ సమానత సాధించడంలో భారత్ ముందుకొచ్చింది. ఇది దేశ భవిష్యత్ కోసం స్ఫూర్తిదాయక సూచికగా నిలుస్తోంది. సమానతతో కూడిన అభివృద్ధి దేశ సమగ్ర ప్రగతికి మూలస్తంభం అవుతుంది.

భారతదేశంలో సమానత సాధనలో కీలకంగా పలు కారణాలు ఉన్నవి. మొదటగా, ప్రభుత్వం తీసుకున్న సామాజిక సంక్షేమ కార్యక్రమాలు, ప్రజల జీవితాల్లో స్థిరత్వం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాయి. ఉచిత ఆహార పంపిణీ, ఆరోగ్య బీమా, విద్యారంగంలో రాయితీలు వంటి పథకాలు గ్రామీణ ప్రజల నుంచి పట్టణాల వరకూ అందరికీ సమాన అవకాశాలు కల్పించాయి. అందువల్ల, ఆర్థికంగా వెనుకబడ్డ వర్గాలు కూడా అభివృద్ధిలో భాగస్వాములయ్యాయి.

ఇకపోయినా డిజిటల్ సాంకేతికత ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో సబ్సిడీలు, పథకాల ఫండ్లు చెల్లించడం, పారదర్శకత పెరగడం వల్ల అవినీతి తగ్గి, సహాయం నిజంగా అవసరమైన వారికి చేరడం సులభమైంది. ఆధార్, జనం ధన్, డిజిటల్ పేమెంట్స్ వంటివి ప్రజల జీవితాలను సులభతరం చేయడంలో గణనీయమైన మార్గం చూపాయి.

విద్య, ఆరోగ్య రంగాల్లో అందుబాటు పెరిగినప్పుడే వ్యక్తుల సామర్థ్యం మెరుగై, ఆదాయ అవకాశాలు కూడా పెరిగాయి. ప్రత్యేకించి మహిళలకు మరింత అవకాశాలు కల్పించడం వల్ల కుటుంబాలు, సమాజాలు సక్రమ అభివృద్ధి దిశగా పయనించాయి. ఆర్థిక అసమానత తగ్గడం ద్వారా సామాజిక హింస, వివక్షలు కూడా తగ్గాయి.

గ్రామీణాభివృద్ధి, చిన్న వ్యాపారాలు, ఉపాధి హామీ పథకాలు సమానంగా ఆర్థిక కార్యకలాపాల్లో భాగస్వామ్యం పెంచాయి. దీని వలన సంపద మరింత సమానంగా పంచబడటమే కాక, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయి.

భారతదేశం ఈ సమానత ద్వారా సాధించగలిగే లాభాలు అపారంగా ఉన్నాయి. సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాన అవకాశాలు లభించినప్పుడు దేశ ఆర్థిక వృద్ధి స్థిరంగా సాగుతుంది. ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుంది. వివిధ వర్గాల మధ్య తేడాలు తగ్గి, సమాజంలో సామరస్యం, శాంతి నిలబడుతుంది. ఇలాంటి సమాన సమాజమే నిజమైన ప్రజాస్వామ్యం, దేశాభివృద్ధికి మూలస్తంభం. భారత్ ప్రస్తుతం ఈ దిశగా గొప్ప పయనంలో ఉంది. ఈ మార్గాన్ని కొనసాగించడమే భారతదేశ భవిష్యత్తును పటిష్టం చేస్తుంది.

భారతదేశం ఈ జీని సూచికలో నాల్గవ స్థానాన్ని సాధించడం వెనుక వున్న కారణాలు అర్థం చేసుకుంటే, దేశ అభివృద్ధికి ఇది ఎంతగా ఉపయోగపడుతుందో స్పష్టంగా తెలుస్తుంది. ఇలాంటి సమానత కలిగిన సమాజంలో ప్రతి వ్యక్తికి విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి జీవిత అవసరాలు సమానంగా అందడం వల్ల సామాజిక వర్గాల మధ్య పొరభేదాలు తగ్గిపోతాయి. దీని వల్ల యువతలో నిరుద్యోగ సమస్యలు తగ్గి, ఆర్థిక వ్యవస్థలో కొత్త ఉత్సాహం నింపబడుతుంది.

ఇక మన దేశంలో గ్రామీణాభివృద్ధి, కూతుర్ల విద్యపై జోరుగా పడ్డ దృష్టి కూడా ఈ మార్పుల్లో ముఖ్య పాత్ర పోషించింది. మహిళల ఆర్థిక, సామాజిక స్థాయిల పెరుగుదల దేశ అభివృద్ధికి మరో కండిగా నిలుస్తుంది. మహిళలు స్వయం సహాయం గుంపులు, చిన్న వ్యాపారాలలో చురుకుగా పాల్గొనడం వల్ల సంపద సమానంగా పంచబడుతుంది.

ఇకపోతే, ఈ సమానత కొనసాగేందుకు కొన్ని సవాళ్లు కూడా ఎదురవుతాయి. రాష్ట్రాల మధ్య అభివృద్ధి వ్యత్యాసం ఇంకా పూర్తిగా తొలగలేదు. పట్టణాలతో గ్రామాల మధ్య మార్పిడి, ఉపాధి అవకాశాల తేడాలు కొన్ని చోట్ల ఇప్పటికీ ఉన్నాయి. అందుకే ప్రభుత్వం, సామాజిక సంస్థలు ఈ తేడాలను తీర్చేందుకు కృషి చేస్తూ ఉండాలి. ఇలాంటి సమాన సమాజంలో ప్రజల ఆత్మగౌరవం పెరిగి, సహనం, సామరస్యం కొనసాగుతుంది. దేశంలోని వృద్ధీ ప్రగతి ప్రతి వ్యక్తికి చేరేలా చేస్తుంది. దీని వల్ల భారతదేశం గ్లోబల్ ఆర్థిక, సామాజిక మైదానంలో మరింత శక్తివంతంగా నిలబడుతుంది.

అంతేకాకుండా, సమానత దేశ భద్రతకు, రాజకీయ స్థిరత్వానికి కూడా తోడ్పడుతుంది. ప్రజల సమస్యలు, అసమానతల వల్ల ఉద్రిక్తతలు, సామాజిక కోపాలు తగ్గి, దేశ శాంతి స్థిరంగా ఉంటుంది.

మొత్తం మీద, భారతదేశం ఈ సమానత స్థాయిని ఇంకా మెరుగుపరచుకొని, ప్రతిఒక్కరూ సంతోషంగా జీవించగల సమాజంగా మారితే, అది అసలైన ఆర్థిక, సామాజిక విజయం అవుతుంది. గిని సూచికలో ఈ ప్రగతితో భారతదేశం విశ్వవిద్యాలయాలకు, పరిశ్రమలకు, యువతకు గర్వకారణమవుతుంది. ఈ మార్గంలో మనం ముందుకు సాగడం తప్పనిసరి.

భారతదేశం జీని సూచికలో నాలుగవ స్థానాన్ని సాధించడం మన ఆర్థిక, సామాజిక విధానాలలో జరిగిన గట్టి పరిణామాలను సూచిస్తుంది. ఈ ప్రగతి కేవలం గణాంకాల కోసం మాత్రమే కాక, ప్రజల జీవితాలను సార్వత్రికంగా మెరుగుపరచడంలోనూ, సమాజంలోని వివిధ వర్గాల మధ్య దూరాన్ని తగ్గించడంలోనూ కీలకంగా నిలిచింది. సమాన సమాజం సృష్టించడం ద్వారా ప్రజలు తమ శక్తి, సృజనాత్మకతను పుష్కలంగా వినియోగించుకుని దేశ అభివృద్ధికి మేలైన దోహదం చేయగలుగుతారు.

భవిష్యత్‌లో భారతదేశం మరింత సమానతను సాధించాలంటే, విద్య, ఆరోగ్య, ఉపాధి వంటి రంగాల్లో మరింత సంక్షిప్తమైన విధానాలు తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే, మహిళల సాధికారతకు మరింత ప్రాధాన్యం ఇస్తూ, ఆర్థిక అవకాశాలను సమానంగా అందించాలి. పల్లెలకు, పట్టణాలకు మధ్య వనరుల సమాన పంపిణీ కీలకం. దీనితోపాటు పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధిని కూడా దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలి.

ఇలాంటి సమాన సమాజం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతాయి, ఆర్థిక వృద్ధి స్థిరంగా సాగుతుంది. దేశంలో సంతృప్తి, సామరస్యం పెరిగి, అంతర్జాతీయ వేదికల్లో భారతదేశం ఒక ఆదర్శ దేశంగా పేరుపొందుతుంది. ఇది కేవలం ప్రభుత్వాల పాలనే కాదు, ప్రతి భారతీయుడి బాధ్యత కూడా.

సమానత సాధనకు పయనిస్తూ, భారతదేశం ఒక సుసంపన్న, సంతోషకర, శాంతిమయమైన సమాజంగా మారాలనే ఆశయాన్ని అందరం కలిగి ఉండాలి. ఈ ప్రయాణంలో ప్రతీ ఒక్కరి సహకారం, పట్టుదల, బాధ్యత కీలకమైనవి. అప్పుడు మాత్రమే భారతదేశం నిజమైన సుదీర్ఘమైన, సమృద్ధిగా ఎదిగిన దేశంగా నిలబడగలదు.

# ప్రపంచంలో.... భారతావనిలో ... కుబేరులు !


తేజస్వి
హైదరాబాద్


| ప్రపంచ ధనవంతులు | | | |
|---|---|---|---|
| పేరు | బిలియన్ డాలర్స్ | కంపెనీ | దేశం |
| ఎలాన్ మస్క్ | 393.1 బిలియన్ డాలర్లు | - | - |
| లారి ఎలిసన్ | 275.9 బిలియన్ డాలర్స్ | ఒరాకిల్ | అమెరికా |
| మార్క్ జూకర్ బర్గ్ | 247.9 బిలియన్ డాలర్స్ | ఫేస్బుక్ | అమెరికా |
| జెఫ్ బెజోస్ | 236.8 బిలియన్ డాలర్స్ | అమెజాన్ | అమెరికా |
| బెర్నార్డ్ అర్నాల్ట్ | 147.7 బిలయన్ డాలర్స్ | ఎల్ వి ఎం హెచ్ | ఫ్రాన్స్ |
| లారీ పేజ్ | 146.2 బిలియన్ డాలర్స్ | గూగుల్ | అమెరికా |
| వారెన్ బఫెట్ | 143.1 బిలియన్ డాలర్స్ | బెర్క్ షైర్ హాత్వే | అమెరికా |
| స్టీవ్ బాల్మేర్ | 141.3 బిలియన్ డాలర్స్ | మైక్రో సాఫ్ట్ | అమెరికా |
| సెర్గీ బ్రిన్ | 139.7 బిలియన్ డాలర్స్ | గూగుల్ | అమెరికా |
| జెంసేన్ హువాంగ్ | 137.9 బిలియన్ డాలర్స్ | న్విదియా | |

| భారత కుబేరులు : | | |
|---|---|---|
| పేరు | బిలియన్ డాలర్స్ | ర్యాంకు |
| ముకేష్ అంబానీ | 115.3 బిలియన్ డాలర్స్ | 15 |
| గౌతమ్ అదానీ | 67 బిలియన్ డాలర్స్ | 24 |
| శివ్ నాదర్ | 38 బిలియన్ డాలర్స్ | 48 |
| సావిత్రి జిందాల్ కుటుంబం | 37.3 బిలియన్ డాలర్ | 49 |
| దిలీప్ షాంగ్వీ | 26.4 బిలియన్ డాలర్స్ | 77 |
| సైరస్ పూనవాలా | 25.1 బిలియన్ డాలర్స్ | 81 |
| కుమార్ మంగలం బిర్లా | 22.2 బిలియన్ డాలర్స్ | 95 |
| లక్ష్మీ మిట్టల్ | 18.7 బిలియన్ డాలర్స్ | 116 |
| రాధాకిషన్ దామానీ | 18.3 బిలియన్ డాలర్స్ | 122 |
| కుశాల్ పాల్ సింగ్ | 18.1 బిలియన్ డాలర్స్ | 124 |

ఈ శతాబ్దంలో మనం చూస్తున్న అతి పెద్ద విప్లవం ఏదైనా ఉందంటే, అది "సంపద సృష్టి" అని చెప్పడంలో సందేహమే లేదు. ప్రపంచవ్యాప్తంగా పలు రంగాల్లో జరుగుతున్న ఆవిష్కరణలు, టెక్నాలజీ ఆధారిత వ్యాపారాలు, గ్లోబల్ పెట్టుబడుల ప్రవాహం, ఆర్థిక నిర్మాణాలలో మార్పులు ఇవన్నీ కొన్ని వ్యక్తులను కేవలం ధనవంతులు మాత్రమే కాకుండా, ప్రభావవంతమైన శక్తులుగా మార్చాయి.

ఈ సంపద గాథలు కేవలం డాలర్ల గణాంకాలు మాత్రమే కాదు... అవి కష్టసాధ్యమైన ప్రయాణాలు, వ్యూహాత్మక నిర్ణయాలు, బహుళ పథాలపై నడిచిన మానవ పట్టుదల ప్రతిరూపాలు. ఒక్కొక్కరు ఒక్కో రంగంలో, ఒక్కో కోణంలో, విశ్వవ్యాప్త వ్యాపార సామ్రాజ్యాలను నిర్మించగలిగారు. ప్రపంచ స్థాయిలో ఎలన్ మస్క్, ల్యారీ ఎల్లిసన్, జెఫ్ బెజోస్ వంటి వ్యక్తులు అత్యంత విలువైన కంపెనీలకు నాయకత్వం వహిస్తూ బిలియనీర్ల శ్రేణిలో అగ్రగాములుగా ఉన్నారు. అదేవిధంగా భారతదేశంలో ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ, శివ్ నాదర్ వంటి మహనీయులు దేశ ఆర్థిక శక్తిని గ్లోబల్ రంగస్థలంపై నిలబెట్టారు.

2025 జూలై నాటికి ప్రపంచంలోని అత్యంత ధనవంతుడు ఎలన్ మస్క్. ఆయన పేరు కేవలం సంపదకే కాదు సాంకేతిక విజ్ఞానానికి, సాహసోపేత వ్యాపార వ్యూహాలకు, మానవ చరిత్రను మార్చాలనే కలలకే ప్రతీకగా నిలిచింది. విద్యుద్ వాహనాల తయారీ సంస్థ, అంతరిక్ష ప్రయోగ సంస్థలు వంటి అనేక రంగాల్లో ఆయన నాయకత్వం వహిస్తున్నారు. ఆయన సంపద సుమారుగా నాలుగు వందల కోట్ల డాలర్లకు సమానం. ఆయన టెక్నాలజీకి ఉన్న పట్టు, కొత్త ఆవిష్కరణల పట్ల ఉన్న ఆసక్తి వల్ల ప్రపంచవ్యాప్తంగా ఆయనకు గుర్తింపు లభించింది.

ఇక రెండవ స్థానంలో లారీ ఎల్లిసన్ ఉన్నారు. ఆయన ఒక ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థను స్థాపించి, దాన్ని విశ్వవ్యాప్తంగా అభివృద్ధి చేశారు. ఇటీవల ఆయన కంపెనీ లాభాలు పెరగడంతో, ఆయన సంపద ఒక్క నెలలోనే వేల కోట్ల డాలర్ల మేర పెరిగింది.

మూడవ స్థానంలో మార్క్ జుకర్‌బర్గ్ ఉన్నారు. ఆయన స్థాపించిన సామాజిక మాధ్యమ సంస్థ ప్రపంచవ్యాప్తంగా ప్రజల జీవనశైలిని మార్చేసింది. ఇటీవల కృత్రిమ మేధస్సు రంగంలో పెట్టుబడులు పెట్టడంతో ఆయన సంపద మరింత పెరిగింది.

ఇక మిగిలిన వారి విషయానికి వస్తే, జెఫ్ బెజోస్ ఆన్‌లైన్ వ్యాపార రంగంలో నూతన మార్గాలను అందించారు. ప్రపంచవ్యాప్తంగా లక్షల మంది ఆయన కంపెనీ సేవలు వినియోగిస్తున్నారు. ఈ విజయాలు ఆయనను అత్యంత ధనవంతుడిగా నిలబెట్టాయి.

జెన్సెన్ హ్యూయాంగ్ స్థాపించిన చిప్ తయారీ సంస్థ ఇప్పుడు కృత్రిమ మేధస్సు అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉంది. మార్కెట్‌లో కంపెనీ షేర్లు పెరగడంతో ఆయన సంపద కూడా వేగంగా పెరిగింది. వారెన్ బఫెట్ పెట్టుబడుల మార్గదర్శకత్వం, వ్యాపార నైపుణ్యం ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందింది. ఆయన దాతృత్వానికి కూడా విస్తృత గుర్తింపు ఉంది.

లారీ పేజ్, సెర్గే బ్రిన్ అనే ఇద్దరు విజ్ఞానులు టెక్నాలజీ రంగంలో ప్రాధాన్యత కలిగిన శోధన సంస్థను అభివృద్ధి చేశారు. వీరిద్దరూ కూడా ప్రపంచ ధనవంతుల జాబితాలో చోటు దక్కించుకున్నారు.

ఫ్రాన్స్‌కు చెందిన బెర్నార్డ్ ఆర్నాల్ట్ విలాసవంతమైన వస్తువుల వ్యాపారాన్ని నడుపుతూ ప్రపంచవ్యాప్తంగా తన ప్రాబల్యం చాటారు. బట్టలు, సుగంధ ద్రవ్యాలు, ఖరీదైన వస్తువుల వ్యాపారం ద్వారా ఆయన సంపద పెరిగింది.

స్టీవ్ బాల్మర్ అనే మరో పారిశ్రామికవేత్త టెక్నాలజీ రంగంలో అనుభవం కలిగినవారు. ఒక పెద్ద సాఫ్ట్‌వేర్ సంస్థలో ఆయన నడిపిన నాయకత్వం వల్ల ఆయనకు గొప్ప సంపద లభించింది. ప్రస్తుతం ఆయన క్రీడా రంగంలో కూడా పెట్టుబడిదారుగా ఉన్నారు.

ఈ పదిమంది వ్యాపారవేత్తలు టెక్నాలజీ, పెట్టుబడులు, ఆవిష్కరణలు, మార్కెట్ వ్యూహాలతో ప్రపంచ ధనవంతుల జాబితాలో అగ్రస్థానాల్లో నిలిచారు.

మొదటి స్థానంలో ఉన్న ముకేష్ అంబానీ రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్. పెట్రోకెమికల్స్, టెలికాం, రిటైల్ వంటి విభాగాల్లో విస్తృత వ్యాపారాలతో ఆయన సంపద సుమారు వి-115 బిలియన్లకు చేరింది. భారత దేశంలోనే కాక, ప్రపంచ స్థాయిలోనూ ఆయన ప్రఖ్యాతి ఉంది.

రెండవ స్థానంలో ఉన్న గౌతమ్ అదానీ, అదాని గ్రూప్ వ్యవస్థాపకుడు, పోర్ట్, ఎయిర్‌పోర్ట్, విద్యుత్, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆయన సంపద సుమారుగా వి-67 బిలియన్లు.

మూడవ స్థానంలో ఉన్న శివ్ నాదర్, హెచ్ సి యల్ సంస్థ స్థాపకుడు. భారత ఐటీ పరిశ్రమకు ఆయన పునాది వేసారు. ఆయన తెలివైన పెట్టుబడులు, శిక్షణాత్మక దాతృత్వ కార్యక్రమాల వల్ల వీర్చర్యాత్మక గుర్తింపు పొందారు.

నాలుగో స్థానంలో సావిత్రి జిందాల్ కుటుంబం ఉన్నారు. ఓపి జిందాల్ గ్రూప్ ద్వారా ఉక్కు, ఉత్పత్తులు, క్రియాశీల వ్యాపారాలు నిర్వహిస్తూ, సావిత్రి జిందాల్ భారతదేశపు అత్యంత ధనవంత మహిళగా నిలిచారు.

ఐదో స్థానంలో ఉన్న దిలీప్ షాంగ్వి, సన్ ఫార్మాసూటికల్స్ సంస్థ స్థాపకుడు. భారతీయ ఫార్మా పరిశ్రమను ప్రపంచ ప్రముఖులకు అందించడంలో ఆయన పాత్ర బాగా ఉంది.

ఆరుగో స్థానంలో ఉన్న సైరస్ పూనవాలా, సెరం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకుడు. ప్రపంచంలో అతిపెద్ద టీకా తయారీ సంస్థను ఆయన నిర్వహిస్తున్నారు, ముఖ్యంగా భారత-విశ్వవ్యాప్తంగా కోవిడ్ వ్యాక్సిన్ ద్వారా.

హేరవో స్థానంలో ఉన్న కుమార్ మంగలం బిర్లా, ఆదిత్యా బిర్లా గ్రూప్ అధిపతి. రియల్ ఎస్టేట్, ఫైనాన్స్, ఖనిజాల రంగాల్లో ఆయన వ్యాపార విస్తరణతో మన్నన పొందారు.

ఏనిమిదో స్థానంలో ఉన్న లక్ష్మీ మిట్టల్, ఆర్సిలార్ మిట్టల్ చైర్మన్. ప్రపంచంలో అగ్రస్థాయి ఉక్కు తయారీదారుగా తమ కంపెనీ వృద్ధి చేయడంలో ఆయన కీలక వ్యక్తి.

తొమ్మిదో స్థానంలో ఉన్న రాధాకిషన్ దామానీ, డి మార్ట్ స్థాపకుడు. భారత రిటైల్ రంగంలో విప్లవాత్మక విధానాలతో మార్కెట్ నిలిపిన వ్యాపారవేత్త.

పదవో స్థానంలో ఉన్న కుశాల్ పాల్ సింగ్, డి ఎల్ ఎఫ్ స్థాపకుడు. భారతీయ రియల్ ఎస్టేట్ పరిశ్రమకు ఆయన చేసిన సేవలు, జీవన సామర్థ్యం కారణంగా భారీ సంపదను సంపాదించారు.

ప్రపంచం అంతటా ధనవంతులుగా ఎదిగిన వ్యక్తుల విజయగాథలు మనకు అనేక విషయాల్లో గొప్ప మార్గదర్శకాలు కలిగిస్తాయి. టెక్నాలజీ, వ్యాపారం, పరిశ్రమలు, ఆరోగ్యం, సమాచార రంగాలు ఇలా అనేక విభాగాల్లో తాము చేసే కృషి, దూరదృష్టి, పట్టుదల వల్లే ఈ వ్యక్తులు నేటి స్థాయికి చేరుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎలన్ మస్క్, ల్యారీ ఎల్లిసన్, మార్క్ జుకర్‌బర్గ్ వంటి వారు తమ ఆవిష్కరణలతో, వ్యూహాలతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నారు. అదే విధంగా భారతదేశంలో ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ, శివ్ నాదార్ వంటి వారు దేశ ఆర్థిక శక్తిని ప్రపంచ స్థాయిలో చాటేందుకు తమదైన కృషి చేస్తూ ముందుకు సాగుతున్నారు.

ఈ బిలియనీర్ల విజయాల వెనుక గల అసలైన శక్తి ,కొత్త ఆలోచనలను సమర్థవంతంగా అమలు చేయడం, సాధారణ ప్రజలకు అవసరమైన సేవలు అందించడం, సమాజానికి నూతన మార్గాలను చూపించడం. వీరు సంపదను కేవలం తమకోసం గాక, సమాజ అభివృద్ధికి కూడా వినియోగిస్తున్నారు. ఈ వ్యక్తులు తమ సొంత శ్రమ, తెలివితేటలు, ధైర్యంతో ప్రపంచం ఎదుట ఒక స్ఫూర్తిదాయక ఉదాహరణగా నిలుస్తున్నారు.

అంతిమంగా, ఈ వ్యాపారవేత్తలు మనకు ఒక ముఖ్యమైన స్ఫూర్తి ఇస్తారు. విజయం ఎప్పుడూ సమర్థులకే చెందుతుంది, పట్టుదలతో కూడిన కృషికి ఫలితం ఖచ్చితం. వారి జీవితాలు యువతకు మార్గదర్శకంగా నిలిచే విధంగా ఉండాలి. వారు సాధించిన స్థాయి ఎవరికి సాధ్యం కానిది కాదని, కృషితో సాధ్యమవుతుందని వారి విజయాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచం మరియు భారత్ అనే రెండు విభిన్న రంగాల్లో ఉన్నా, బిలియనీర్ల దిశ, దృక్పథం, సామర్థ్యం మాత్రం ఒకే విధంగా ప్రబలంగా ఉంటోంది.

# దేశభక్తి దీప్తమై వెలిగిన విద్యార్థి శక్తి




డా. తారకేశ్వరరావు ఇప్పిలి
ఎబివిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు


విద్యార్థుల శక్తిని దేశ నిర్మాణానికి వినియోగించాలన్న గొప్ప లక్ష్యంతో ఏర్పడిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) తన ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటోంది. దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది విద్యార్థులు ఈ సంస్థ ద్వారా దేశభక్తి, జాతీయ ఐక్యత, సామాజిక బాధ్యత వంటి విలువలను అవలంబిస్తూ విద్యారంగంలో మార్పుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 1949 జూలై 9న ఢిల్లీలో అధికారికంగా స్థాపించబడిన ఎబివిపి, దేశంలోని వివిధ విద్యాసంస్థలలో విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతోంది. 'నేషన్ ఫస్ట్' అనే నినాదంతో విద్యార్థుల్లో జాతీయతను నూర్చే ఈ సంస్థ, విద్యార్థి సమస్యల పరిష్కారమే కాక, సమాజ నిర్మాణానికి వారి శక్తిని దారితీసే ప్రయత్నాన్ని కూడా చేస్తోంది.

ప్రత్యేకంగా విద్యా నాణ్యత, ఉపాధ్యాయ నియామకాలు, రీజనల్ యూనివర్సిటీ అభివృద్ధి, బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం ప్రత్యేక హాస్టల్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ వంటి వివిధ అంశాల కోసం ఎబివిపి చేస్తున్న కృషి అసాధారణమైనది. ప్రాంతీయ సమస్యలను జాతీయ దృక్పథంతో అనుసంధానం చేసి, విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటు పడుతుంది. సమాజంలోని సాంఘిక, ఆర్థిక సమస్యలపై చర్చకు వేదికగా ఉంటూ రాజకీయంగా బాధ్యతాయుతమైన నాయకత్వాన్ని తయారు చేస్తుంది.

### స్థాపనలో స్ఫూర్తి దీపం

ఎబివిపి స్థాపనకు మూలంగా ఉన్న ఆలోచనలు స్వాతంత్ర్యానంతర భారతదేశ విద్యా, సాంస్కృతిక సామాజిక పరిస్థితులకు స్పందనగా ఏర్పడినవే. 1948లో ప్రారంభమై, 1949లో ఢిల్లీలో అధికారికంగా ఆవిర్భవించిన ఈ విద్యార్థి సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సిద్ధాంతాల ఆధారంగా అభివృద్ధి చెందింది. డాక్టర్ కేశవ బలిరామ్ హెడ్గేవార్ చూపిన దిశలోనే ఎబివిపి యువతలో దేశభక్తి, సేవా దృక్పథాన్ని నాటేందుకు కృషి చేస్తోంది. స్వాతంత్ర్యంతో వచ్చిన ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్న అవసరం గట్టిగా ఉన్న కాలంలో, విద్యార్థి శక్తి దేశంలో మార్పుకు బలమవుతుందన్న నమ్మకంతో ఈ సంస్థ కార్యకలాపాలు ప్రారంభించింది. ముఖ్యంగా 1975లో విధించిన ఎమర్జెన్సీ సమయంలో జయప్రకాష్ నారాయణ నాయకత్వంలో ఈ సంస్థ నిర్వహించిన ఉద్యమం భారతీయ ప్రజాస్వామ్య చరిత్రలో ఓ కీలక ఘట్టంగా నిలిచింది.

ఎబివిపి సిద్ధాంతాలు స్పష్టంగా జాతీయత, భారతీయత, విద్యా సేవ, సమాజ పట్ల ఉన్న బాధ్యతలపై కేంద్రీకృతమై ఉన్నాయి. విద్యార్థుల్లో జాతీయ గౌరవాన్ని పెంపొందించడం, భారతీయ సంస్కృతిని బలపరచడం, విద్యా వ్యవస్థలో నాణ్యతకు నడుం కట్టడం, అవినీతికి వ్యతిరేకంగా నిబద్ధతతో పోరాడటం వంటి లక్ష్యాలు ఈ సంస్థ యొక్క కార్యకలాపాలకు మౌలిక ప్రేరణలుగా నిలుస్తున్నాయి. ఎబివిపి నినాదమైన "జ్ఞానం, శీలం, ఏకత" విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన తత్వాన్ని ప్రతిఫలిస్తుంది. ఈ నినాదం ద్వారా విద్యార్థి జీవితాన్ని సమగ్రంగా రూపుదిద్దే ప్రయత్నం చేస్తోంది. 2024%-%25 నాటికి ఈ సంస్థకు 60 లక్షలకుపైగా సభ్యులు ఉండటం, యువతలో ఎబివిపి పట్ల ఉన్న విశ్వాసాన్ని, దాని ప్రభావాన్ని, ప్రజాదరణను ప్రతిఫలించే విషయం సూచిస్తోంది.

### ఉద్యమాలలో విజయం

విద్యార్థుల సమస్యలపై చురుకుగా స్పందిస్తూ విద్యా రుసుముల నియంత్రణ, ఉద్యోగ అవకాశాల పెంపుదల, హాస్టల్ సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేపట్టడం ద్వారా ఈ సంస్థ విశ్వసనీయతను పెంచుకుంది. ఈ సంస్థ చేపట్టిన కొన్ని ప్రధాన ఉద్యమాలు భారత విద్యార్థి ఉద్యమ చరిత్రలో చిహ్నస్థాయికి చేరుకున్నవి. 1983లో జరిగిన 'సేవ్ అస్సాం' ఉద్యమంలో భాగంగా 'చలో గౌహతి', 1990లో జాతీయ ఏకత్వం కోసం నిర్వహించిన 'చలో కాశ్మీర్', అలాగే అయోధ్య రామమందిర ఉద్యమంలో విద్యార్థులు ఉధృతంగా పాల్గొనడం సంస్థ త్యాగస్వరూపానికి నిదర్శనం. ఇటీవలికాలంలో కోవిడ్ మహమ్మారి సమయంలో కూడా ఎబివిపి దేశవ్యాప్తంగా లక్షలాదిమందికి ఆహారం, ఔషధాలు, ప్లాస్మా దానం వంటి సేవా కార్యక్రమాలను నిర్వహించి దేశానికి సేవలందించింది. ఈ క్రమంలో కళాశాలల స్థాయిలోనే దేశభక్తి, సాంస్కృతిక గాథలను నూతన తరానికి పరిచయం చేస్తూ యువతలో సానుకూల మార్పు తీసుకొచ్చింది.ఎబివిపి ఉద్యమాల్లో అనేక ఘట్టాలు చరిత్రలో నిలిచిపోయాయి. విద్యా హక్కు కోసం పోరాటాలు, యూనివర్శిటీలలో ప్రవేశాలకు సంబంధించి విద్యార్థులకు సమాన అవకాశాల కోసం చేపట్టిన ఉద్యమాలు, హాస్టల్ ఫీజుల నియంత్రణ, ప్రైవేట్ విద్యా సంస్థల భారం నుంచి విద్యార్థులను రక్షించేందుకు చేపట్టిన ఉద్యమాలు అందులో ముఖ్యమైనవి. విద్యా వ్యవస్థలో అనేక మార్పులకు కారకమైన ఎన్‌ఈపి-2020 విధానానికి దోహదపడిన సంస్థగా గుర్తింపు పొందింది.

### నాయకత్వ వికాసానికి వేదిక

ఎబివిపి ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించి జాతీయ స్థాయిలో గొప్ప నాయకులుగా ఎదిగినవారు ఎందరో ఉన్నారు. విద్యార్థి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న వారిలో అనేక మంది దేశ పరిపాలనలో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుత కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్, ప్రముఖ పార్లమెంటేరియన్ డా. సత్యపాల్ సింగ్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు వంటి నాయకులు ఎబివిపి ద్వారా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన వారే. అంతేకాక, రాజ్‌నాథ్ సింగ్, రాధామోహన్ సింగ్, అరుణ్ జైట్లీ, ప్రకాష్ జావడేకర్, ధర్మేంద్ర ప్రధాన్, అనంత్ కుమార్, నితిన్ గడ్కరీ, రవి శంకర్ ప్రసాద్, జె.పి. నడ్డా, శివరాజ్ సింగ్ చౌహాన్, మనోహర్ పారికర్ వంటి ప్రముఖ నేతలు ఎబివిపి నుండి పెరిగి వచ్చినవారే. విద్యార్థి రాజకీయాల నుండి ప్రారంభమైన వారి ప్రయాణం.. దేశాన్ని పరిపాలించే స్థాయికి చేరుకోవడం, ఆ మార్గంలో దేశ అభివృద్ధికి స్ఫూర్తిదాయకంగా నిలవడం ఎబివిపి యొక్క సిద్ధాంత బలాన్ని, దాని ఆవిర్భావ ధ్యేయాలను ప్రతిబింబిస్తుంది. ఈ నేతల విజయగాథలు యువతకు మార్గదర్శకంగా నిలుస్తూ, విద్యార్థి జీవితంలో దేశ సేవకు మార్గం ఉందని నిరూపించాయి.

తెలుగు రాష్ట్రాల్లో ఎబివిపి నుంచి ఎదిగిన నాయకులు ప్రధాన రాజకీయ పార్టీల్లో కీలక పదవులు చేపట్టి, ప్రభుత్వ వ్యవస్థల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన పీవీఎన్ మాధవ్, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన రామచంద్రరావు ఇద్దరూ తమ రాజకీయ ప్రయాణం ఎబివిపి విద్యార్థి ఉద్యమాల నుంచే ప్రారంభించారు. విద్యార్థి సమస్యలపై చురుకైన ఉద్యమాల ద్వారా ప్రజల మద్ధతు పొందిన వీళ్ళు.. పార్టీని ముందుండి నడిపించే నాయకులుగా గుర్తింపు పొందారు. అలాగే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా తన రాజకీయ పునాది ఎబివిపి కార్యకర్తగానే మొదలైంది. ఎపి ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్.. ఎబివిపి విద్యార్థి నాయకునిగా పనిచేశారు. తెలుగు రాష్ట్రాల్లో అనేక మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, యువ నాయకులు ఎబివిపిలోనే విద్యార్థి నాయకులుగా తమ ప్రస్థానం ప్రారంభించి, చివరకు రాష్ట్ర శాసనసభలలో, కేంద్ర రాజకీయాల్లో కీలక స్థానాలకు చేరుకున్నారు.

ఎమర్జెన్సీ కాలంలో ఎబివిపి కార్యకర్తలపై తీవ్ర స్థాయిలో వామపక్షవాదులు, నక్సల్స్ దాడులకు పాల్పడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. జవహర్ లాల్ నెహ్రూ యూనివర్శిటీ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ, జాదవ్‌పూర్ యూనివర్శిటీ వంటి చోట్ల ఎబివిపి కార్యకర్తలు అనేక సార్లు వామపక్ష గుంపుల చేతుల్లో దాడులకు గురయ్యారు. దేశాన్ని విభజించే భావజాలానికి వ్యతిరేకంగా పోరాడిన ఎబివిపి కార్యకర్తలు కొంతమంది ప్రాణత్యాగాలు కూడా చేశారు. అయినా కూడా ఈ సంస్థ తమ దారిని వీడి తిరిగి పోకుండా దేశభక్తి పట్ల నిబద్ధతతో ముందుకు సాగుతోంది.

### దేశవ్యాప్తంగా విస్తరణ

కన్యాకుమారి నుండి కశ్మీర్ వరకు, గుజరాత్ నుండి మణిపూర్ వరకు అన్ని రాష్ట్రాలలో ఎబివిపి కార్యకలాపాలు భౌగోళికంగా విస్తరించి ఉన్నాయి. దేశంలోని దాదాపు ప్రతి జిల్లాలో ఈ సంస్థకు ఒక గుర్తింపు ఉంది. విశ్వవిద్యాలయాల నుండి గ్రామీణ కళాశాలల వరకూ విద్యార్థుల మధ్య దేశభక్తి, సమాజపట్ల బాధ్యతా భావాన్ని నాటే కార్యక్రమాలతో ఈ సంస్థ విద్యా రంగాన్ని ప్రభావితం చేస్తోంది. 370 ఆర్టికల్ రద్దు, సిఏఏ%-%ఎన్‌ఆర్ సి అమలు, భారతీయత ఆధారంగా రూపొందించిన జాతీయ విద్యా విధానం వంటి కీలకమైన మార్పుల వెనుక విద్యార్థి సంఘాల ఒత్తిడిని కూడా గుర్తించాలి. వాటిలో ఎబివిపి పాత్ర విశేషమైనది.నేడు వివిధ పార్టీల పట్ల చిత్తశుద్ధి లేని విధంగా పనిచేసే విద్యార్థి సంఘాలు అధోగతిలోకి వెళ్తున్న తరుణంలో, ఎబివిపి భారతీయ తత్వశాస్త్రాన్ని ఆధారంగా చేసుకుని 'కలిసి జీవిద్దాం, కలిసి ఆలోచిద్దాం, కలిసి దేశాన్ని అభివృద్ధి చేద్దాం' అనే భావనను యువతలో నాటుతోంది. కులం, మతం, ప్రాంతం అనే ప్రామాణికతలకు అతీతంగా దేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దే దిశగా విద్యార్థి శక్తిని ఎబివిపి ఉపయోగిస్తోంది. ఒఉంది. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఈ దిశగా చేస్తున్న కృషి భారత విద్యా రంగానికి, సమాజానికి మరింత బలాన్ని అందిస్తుందనే నమ్మకం స్పష్టంగా కనిపిస్తోంది.

# మహాభారతం, బ్రహ్మ సూత్రాలు, పురాణాల సృష్టికర్త వేద వ్యాసుడు


డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037


మహాభారతం, బ్రహ్మ సూత్రాలు, పురాణాల సృష్టికర్త వేద వ్యాసుడు "మహా గురువు"గా పరిగణించబడుతున్న వ్యాస మహర్షి జన్మదినం సందర్భంగా హిందూ సమాజం ఘనంగా నిర్వహించుకునే పర్వదినం 10 జూలై 2025 రోజున "గురు పూర్ణిమ" లేదా "వ్యాస పూజ"గా పేరుగాంచింది. "గురువులకే గురువు"గా వ్యాస మహర్షిని గుర్తిస్తారు.

అజ్ఞానపు చీకట్లను తొలగించి జ్ఞాన వెలుగుల వైపు నడిపించే శక్తి వ్యాస పూర్ణిమకు ఉందని భావిస్తారు. బౌద్ధ పురాణాల ప్రకారం, గౌతమ బుద్ధుడు తన మొదటి ఏడుగురు శిష్యులకు తన తొలి ఉపన్యాసం ఇచ్చిన రోజుగా కూడా బౌద్ధ మతస్థులు గురు పూర్ణిమను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఇదే గురు పౌర్ణమి రోజున సాయిబాబాను కూడా పూజించడం జరుగుతోంది. గురు పూర్ణిమ పర్వదినం రోజున ప్రత్యేక పూజలు చేయడం, పాటలు-శ్లోకాలు పఠనాలు జరపడం, పువ్వులు-బహుమతులు సమర్పించడం, ప్రసాదాలు పంపిణీ చేయడం లాంటి సాంప్రదాయంగా మారింది. భారతీయ సాంప్రదాయాల ప్రకారం, గురువు, విద్యార్థుల మధ్య పవిత్ర బంధాన్ని "గురు-శిష్య పరంపర"గా అభివర్ణిస్తారు. జైన మతస్థులు తమ తొలి శిష్యుడు గౌతమ స్వామికి గురువుగా మారిన భగవాన్ మహావీరుడిని గురు పూర్ణిమ రోజున పూజిస్తారు.



### గురు పూర్ణిమి విశేషాలు:

నేడు మన విద్యాలయాల్లో నిర్వహించుకునే ఉపాధ్యాయ దినోత్సవం కేవలం అకడమిక్ సంబంధాన్ని కలిగి ఉంటున్నది. గురు పూర్ణిమ మాత్రం ఆధ్యాత్మిక - విద్యాగురువులకు అంకితం చేయబడుతున్నది. "గురు" అనే సంస్కృత పదంలోని 'గు' అనగా "చీకటి" అని, 'రు' అనగా "తొలగించుట "అని అర్థం వస్తుంది. అజ్ఞాన మనే చీకట్లను తొలగిస్తూ జ్ఞానమనే వెలుగులను నింపు మానుభావుడిగా గురువుకు కీర్తి ఉన్నది.

హిందూ చాంద్రమాన క్యాలెండర్ ప్రకారం, ఆషాఢ మాసంలోని పౌర్ణమి రోజున గురు పూర్ణిమ నిర్వహించుకుంటున్నాం. ఈ రోజున "పాద్యపూజ" పేరున గురువుల పాదారాధన చేస్తారు. గురు పూర్ణిమ రోజున తమ జీవితాలకు మార్గ నిర్దేశనం చేసిన గురువులను సత్కరించుకోవడం, వారి ఆశీస్సులు పొందడం జరుగుతుంది. ప్రపంచ మానవాళికి కూడా గురువుగా వ్యాస భగవానుడికి గుర్తిస్తారు. వేద కాలం నాటి సంస్కృతిని నాలుగు వేదాల్లో సంకల్పం చేసిన కారణంగా అతడిని వేద వ్యాసుడు అని కూడా పిలుస్తున్నాం. ఇతిహాసంగా పిలువబడుతున్న మహాబారతాన్ని (భగవద్గీతను కూడా) రచించిన మహా గురువుగా వ్యాస మహర్షికి దేవుడి రూపమని గుర్తిస్తున్నాం. రామలక్ష్మణులు - విశ్వామిత్రుడు, ద్రోణుడు - అర్జునుడు, పరశురాముడు - భీష్ముడు వంటి గురు శిష్యులు మన హిందూ సాంప్రదాయంలో పూజ్యనీయులుగా కనిపిస్తున్నారు.

### వేద వ్యాసుడు:

మహాభారత ఇతిహాసం, అష్టాదశ పురాణాలు, వేదాంత బ్రహ్మ సూత్రాల రచయితగా వ్యాస మహర్షికి పేరుంది. ద్వాపర యుగం చివరలో పరాశర మహర్షి, సత్యవతిలకు వ్యాసుడు జన్మిస్తాడు. యమునా నది ఒడ్డున ద్వీపంలో జన్మించడంతో ఆయనను ద్వైపాయనుడిగా కూడా పిలుస్తున్నాం.

వ్యాసుడు జన్మించిన వెంటనే తల్లి అనుమతి తీసుకొని తపోవనానికి వెళ్ళి "అఖండ తపస్సు"ను ఆచరిస్తూ, వేదాలను అధ్యయనం చేసి, జ్ఞానాన్ని పొందుతాడు. వేదాలను ఋగ్వేదం, సామవేదం, యజుర్వేదం, అథర్వ వేదం అను నాలుగు భాగాలుగా విభజించడంతో వేద వ్యాసుడిగా పిలువబడుతున్నాడు. వైశంపాయనుడిగా కూడా పిలువబడే వ్యాస మహర్షి కృష్ణుడి వలె నల్లటి రంగును కలిగి ఉండడం విశేషం.

విష్ణువు పాక్షిక అవతారంగా కూడా వ్యాసుడిని భావిస్తున్నాం. సప్త చిరంజీవుల్లో ఒకడిగా భావించు వ్యాసుడు ఇప్పటికీ జీవించి ఉన్నట్లు భావిస్తారు.

# బిజినెస్

## ఆర్ఎస్‌విపై అవగాహన, టీకాల అవసరం లో భారత్

హైదరాబాద్, జూలై 2025 – భారతదేశంలోని వైద్య నిపుణులు శ్వాస సంబంధిత సింకిటియల్ వైరస్ (ఆర్ ఎస్ వి) పై అత్యవసర దృష్టిని సూచిస్తున్నారు. ఇది బాగా వ్యాపించే, కానీ తక్కువగా చర్చకు వచ్చే వైరస్‌గా పరిగణించబడుతోంది. ఇది ఐదేళ్లలోపు పిల్లల్లో మరియు శిశువుల్లో దిగువ శ్వాసనాళ సంబంధిత ఇన్ఫెక్షన్లకు ప్రధాన కారణంగా మారుతోంది.

ఆర్ ఎస్ వి సాధారణంగా మామూలు జలుబుగా భావించబడుతుంది కానీ ఇది ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 36 లక్షల ఆసుపత్రుల్లో చేర్పులు మరియు దాదాపు లక్ష మంది ఐదేళ్లలోపు పిల్లల మరణాలకు కారణమవుతుంది. సంవత్సరానికి సుమారు 2.5 కోట్ల శిశువుల జననంతో, భారత్ ఈ భారం లో పెద్ద వాటాను కలిగి ఉంది. మాన్సూన్ మరియు శీతాకాల ప్రారంభ సమయంలో నెయోనేటల్ ఐసీయూలలో రోగుల సంఖ్య భారీగా పెరుగుతుంది. ఆరోగ్యంగా పుట్టిన శిశువులు కూడా అన్ని వర్గాలకు చెందినవారైనా ఆర్ ఎస్ వి వల్ల ఆక్సిజన్ లేదా వెంటిలేటర్ అవసరం అయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అందుకే తల్లిదండ్రులు మరియు ఆరోగ్య సంరక్షణ నిపుణుల మధ్య



ఆర్ ఎస్ వి నివారణకు సంబంధించిన అవగాహన పెంచడం ఎంతో కీలకం.ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ (ఐఏపి) ప్రస్తుత జాతీయ అధ్యక్షులు డాక్టర్ వసంత్ ఎం. ఖలాత్కర్ మాట్లాడుతూ, “ ఆర్ ఎస్ వి అనేది శిశువుల ఆరోగ్యానికి పెద్ద ముప్పు. చేతులు కడుక్కోవడం వంటి పరిశుభ్రత చర్యలు అవసరమే కానీ, అవి ఒక్కటే సరిపోవు – ముఖ్యంగా ఒక ఏడాది లోపు శిశువులకి. ఇటీవల డబ్ల్యుహెచ్ఓ సిఫారసు చేసిన దీర్ఘకాలిక మోనోక్లోనల్ యాంటీబాడీలు మరియు భారత్ వాటికి అందుబాటును కల్పించిన నేపథ్యంలో, చిన్నారులను రక్షించడానికి ఎంతో అవసరమైన సాధనాలు మనకు లభిస్తున్నాయి. ఇప్పటికే పలివిజుమాబ్ అనే మందు హై-రిస్క్ శిశువులకు అందుతోంది – ఇది ఆర్ ఎస్ వి సీజన్ సమయంలో నెల నెలా ఇచ్చే డోసుల ద్వారా రక్షణ కల్పిస్తుంది. ఇప్పుడు నిర్సేవిమాబ్ అనే ఒక్క డోసుతో మొత్తం సీజన్‌కు రక్షణ కల్పించే యాంటీబాడీ రాకతో,ఆర్ ఎస్ వి నివారణలో ఒక కొత్త అడుగు వేయబడ్డది. ముందు జాగ్రత్త, సమయానికి అవగాహన మరియు తల్లిదండ్రుల భాగస్వామ్యం ం ఇవన్నీ భారత్‌లో ఆర్ ఎస్ వి ప్రభావాన్ని తగ్గించడంలో కీలకం.”

## ఫ్రాంక్లిన్ ఇండియా మల్టీ అసెట్ ఫండ్ ఆవిష్కరణ

ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ (ఇండియా) జూలై 9న ఫ్రాంక్లిన్ ఇండియా మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్ (ఫిమాఫ్)ను ప్రారంభించింది. ఈ ఓపెన్ ఎండ్ హైబ్రిడ్ ఫండ్ ఈక్విటీ, డెట్ మరియు కమోడిటీలలో పెట్టుబడులతో వివిధ రిస్క్-రిటర్న్ ప్రొఫైల్స్‌ను సమతుల్యం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ ఫండ్ ఆవిష్కరణపై సంస్థ అధ్యక్షుడు అవినాష్ సత్వాలేకర్ మాట్లాడుతూ, ఇది క్లయింట్ల అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన ఆల్-ఇన్-వన్ పోర్ట్‌ఫోలియో అని తెలిపారు. ముఖ్యంగా ఈక్విటీ వృద్ధి అవకాశాలను, డెట్ ద్వారా స్థిర ఆదాయాన్ని, బంగారం వంటి వస్తువులతో రిస్క్ డైవర్సిఫికేషన్‌ను సమపాళ్లలో కలిపే వ్యూహం ఇది.

చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ జానకిరామన్ ఆర్ వివరించిన ప్రకారం, బాటమ్-అప్ %ు+ూం% (నాణ్యత, వృద్ధి, స్థిరత్వం, విలువ) స్టాక్ ఎంపిక విధానంతో మార్కెట్ వ్యత్యాసాలను సమర్థవంతంగా ఎదుర్కొంటుంది. ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ సీఐఓ రాహుల్ గోస్వామి కూడా ఈ ఫండ్ స్థిర ఆదాయ భాగాన్ని ఎఎఎ-రేటెడ్ సాధనాలపై దృష్టి పెట్టి భద్రత, ద్రవ్యత, ఆదాయాన్ని సమతుల్యం చేస్తుందని చెప్పారు.

ఎన్ఎఫ్ఓ తేదీలు: జూలై 11 నుండి 25, 2025,తిరిగి తెరవడం: ఆగస్టు 4, 2025,కనిష్ట పెట్టుబడి: ▯5,000,బెంచ్‌మార్క్: 65% నిఫ్టీ 500, 20% నిఫ్టీ షార్ట్ టెర్మ్, 5% బంగారం, 5% వెండి, 5% ఐకామ్‌డెక్స్,నిష్క్రమణ లోడ్: 1 ఏటికి లోపు 0.50%, తర్వాత లేదు.మరిన్ని వివరాల కోసం ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ అధికారిక వెబ్‌సైట్ సందర్శించవచ్చు.

## ఆర్థ్ గ్లోబల్ రూ.700 కోట్లు ప్రైవేట్ క్రెడిట్ పెట్టుబడి

పెట్టుబడి ప్రారంభం:ఆర్థ్ గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్ భారతదేశంలో తమ తొలి ప్రైవేట్ క్రెడిట్ పెట్టుబడిని ప్రారంభించింది. ఇది హైదరాబాద్‌లోని ఆర్థిక జిల్లాలో నిర్మాణంలో ఉన్న 2.8 మిలియన్ చదరపు అడుగుల “ఫీనిక్స్ ట్రిటాన్” వాణిజ్య ప్రాజెక్ట్ కోసం రూ. 700 కోట్ల నిధులు సమకూర్చింది. నాలుగేళ్ల నాన్-కన్వర్టిబుల్ డిబెంచర్ రూపంలో నిర్మితమైన ఈ పెట్టుబడి ప్రాజెక్ట్ అమ్మకాలతో అనుసంధానమైన ఫ్లెక్సిబుల్ రిటర్న్ మోడల్‌ను అందిస్తుంది.

పెట్టుబడి లక్ష్యం: ఈ పెట్టుబడి ప్రాజెక్ట్ ఆదాయ ప్రవాహాలపై ఆధారపడే వడ్డీ రేట్లను ఉపయోగించడంతో, డెవలపర్‌కు నగదు ఒత్తిడి తగ్గుతుందని, అలాగే పెట్టుబడిదారులకు ఆకర్షణీయమైన రాబడి లభించే అవకాశం ఉందని ఫండ్ మేనేజింగ్ పార్ట్‌నర్ సచిన్ సావ్రికర్ తెలిపారు. నిధుల చట్టపరమైన అంశాలను ఎజెబి – పార్ట్‌నర్స్, పన్నుల విషయంలో బిఎస్ఆర్ %ఉ% కో (కెపిఎంజి) సూచనలు అందించాయి.

వ్యూహం – ప్రాజెక్ట్ వివరాలు:ఈ పెట్టుబడి ఆర్థ్ గ్లోబల్ యొక్క మూడు దిశల వ్యూహంలో భాగం. ఇందులో స్ట్రెస్డ్ ఆస్తులు, ప్రైవేట్ క్రెడిట్, మరియు %ూజు% తరహాలో పెట్టుబడులు ఉన్నాయి. ఫీనిక్స్ ట్రిటాన్ ప్రాజెక్ట్ 3.15 ఎకరాల్లో, జి౦41 ఫ్లోర్లతో లీడ్ గోల్డ్ సర్టిఫైడ్ హైరైజ్ టవర్‌గా అభివృద్ధి చెందుతోంది. దీనిలో ఆధునిక సౌకర్యాలు, స్కై లాంజ్‌లు, క్లబ్‌హౌజ్, రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ వంటి ఫీచర్లు ఉంటాయి.

పెట్టుబడి ప్రభావం:ఈ లావాదేవీ ద్వారా, ఆర్థ్ గ్లోబల్ భారత ప్రైవేట్ క్రెడిట్ మార్కెట్‌లోకి కీలకంగా అడుగుపెట్టింది. పెట్టుబడిదారులకు ఉత్తమ రాబడులను అందించడానికి వ్యూహాత్మకంగా నిర్మించిన క్రెడిట్ పద్ధతులు, విభిన్న రంగాల అవగాహన, మరియు రియల్ ఎకానమీ మద్దతే ప్రధాన లక్ష్యాలు. గిఫ్ట్ సిటీలో అత్యుత్తమ టాప్ 10 ఎఐఎఫ్ లలో ఒకటిగా నిలిచిన ఆర్థ్ గ్లోబల్, ఫండ్ మేనేజ్‌మెంట్ రంగంలో తన ప్రభావాన్ని మరింత విస్తరించింది.

## కళ్యాణ్ జ్యువెలర్స్ క్యూ1 ఆదాయంలో 31% పెరుగుదల

బంగారం ధరల అస్థిరత మరియు భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా తాత్కాలిక డిమాండ్ మందగించినప్పటికీ, గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే క్యూ1 ఆర్థిక సంవత్సరం 26లో కళ్యాణ్ జ్యువెలర్స్ 31% ఏకీకృత ఆదాయ వృద్ధిని నమోదు చేసింది. బలమైన అక్షయ తృతీయ మరియు వివాహ డిమాండ్ ద్వారా వృద్ధికి ఆజ్యం పోసింది, ఫలితంగా భారతదేశంలో 18% ఒకే-దుకాణాల-అమ్మకాల వృద్ధి జరిగింది.అంతర్జాతీయ మార్కెట్లు కూడా 31% ఆదాయ వృద్ధిని నమోదు చేశాయి, మధ్యప్రాచ్యం ఎక్కువగా ఒకే-దుకాణాల అమ్మకాల ద్వారా 26% దోహదపడింది. కళ్యాణ్ యొక్క డిజిటల్-మొదటి ప్లాట్‌ఫామ్ అయిన కాండెరే, మే బ్రాండ్ ప్రచారం ద్వారా 67% ఆదాయ పెరుగుదలను నమోదు చేసింది, ఇది షోరూమ్‌ల సందర్శకుల సంఖ్య మరియు ఆన్‌లైన్ ట్రాఫిక్‌ను గణనీయంగా పెంచింది.ఈ త్రైమాసికంలో, కళ్యాణ్ భారతదేశంలో 10 షోరూమ్‌లను, అమెరికాలో 1 షోరూమ్‌లను మరియు 8 కాండెరే స్టోర్‌లను ప్రారంభించింది. జూన్ 30, 2025 నాటికి, కళ్యాణ్ ప్రపంచవ్యాప్తంగా 406 షోరూమ్‌లను కలిగి ఉంది (భారతదేశంలో 287, మధ్యప్రాచ్యంలో 36, అమెరికాలో 2, మరియు 81 కాండెరే అవుట్‌లెట్‌లు). కళ్యాణ్ క్యూ2 ఆర్థిక సంవత్సరం 26 గురించి ఆశాజనకంగా ఉన్నాడు, ఆర్థిక సంవత్సరం 26లో 170 కొత్త షోరూమ్‌లను ప్రారంభించాలని ప్రణాళికలు వేస్తున్నాడు: దక్షిణ భారతదేశంలోని ఇతర ప్రాంతాలలో 75 కళ్యాణ్ షోరూమ్‌లు, దక్షిణ భారతదేశంలో/అంతర్జాతీయంగా 15 మరియు 80 కాండెరే స్టోర్‌లు. ఈ బ్రాండ్ పండుగ మరియు వివాహ సీజన్ కోసం తాజా సేకరణలు మరియు మార్కెటింగ్ ప్రచారాలతో సిద్ధమవుతోంది. బోర్డు ఆమోదం తర్వాత వివరణాత్మక ఆర్థిక నవీకరణ వస్తుంది.

## ‘ఇంటర్నేషనల్ రూపే సెలెక్ట్ డెబిట్ కార్డ్’ విడుదల

బెంగళూరు : ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తమ మొట్టమొదటి గ్లోబల్ చెల్లింపు సాధనం, ఇంటర్నేషనల్ రూపే సెలెక్ట్ డెబిట్ కార్డ్‌ను విడుదల చేసింది. ఆధునిక, సమ్మిళిత , ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉండే బ్యాంకింగ్ సేవలను వినియోగదారులకు అందించాలనే బ్యాంక్ యొక్క విస్తృత లక్ష్యంలో ఈ విడుదల ఒక భాగం.రూపే -డిస్కవర్ నెట్‌వర్క్‌తో కలిసి రూపొందించిన ఈ కార్డు ప్రపంచవ్యాప్తంగా ఏటిఎంలు, పిఓఎస్ టెర్మినల్స్ , ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లలో ఆమోదించబడుతుంది. ఇది తరచుగా అంతర్జాతీయ ప్రయాణాలు చేసే వ్యక్తులు మరియు ఆన్‌లైన్‌లో తమ బ్యాంకింగ్ అవసరాలను తీర్చుకోవాలనుకునే కస్టమర్‌లకు అనువైనది.ఈ విడుదల సందర్భంగా, ఉజ్జీవన్ ఎస్ ఎఫ్ బి రిటైల్ లయబిలిటీస్ హెడ్ – టాస్క్ %ఉ% టిపిపి , శ్రీ హితేంద్ర ఝా మాట్లాడుతూ, “ఇంటర్నేషనల్ రూపే సెలెక్ట్ డెబిట్ కార్డ్ అనేది వినియోగదారులకు సౌకర్యవంతమైన , సురక్షితమైన ప్రపంచ బ్యాంకింగ్ అనుభవాన్ని అందించే దిశగా ఒక కీలకమైన ముందడుగు. ఆర్థిక చేర్పు యొక్క విస్తృత లక్ష్యాలతో సౌకర్యాన్ని మిళితం చేసే డిజిటల్-ఫస్ట్ పరిష్కారాలను అందించడానికి ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ప్రయత్నిస్తుంది. డిజిటల్‌గా అవగాహన ఉన్న, ప్రయాణానికి సిద్ధంగా ఉన్న మరియు ఔత్సాహిక కస్టమర్లకు సేవ చేయడానికి , ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు విలువను అందించడానికి ఈ కార్డు సహాయపడుతుంది” అని అన్నారు.

# నష్టాల్లో ముగిసిన సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. భారత్- అమెరికా మధ్య ట్రేడ్ డీల్ విషయంపై సస్పెన్స్ కొనసాగుతుండడంతో మదుపర్లు అప్రమత్తత పాటించారు. మరికొన్ని రోజుల్లో క్యూ1 ఫలితాల సీజన్ కూడా ప్రారంభం కానుండడం కూడా మార్కెట్‌పై ఒత్తిడి పెంచింది. అదే సమయంలో సూచీలను ముందుకు తీసుకెళ్లే పాజిటివ్ అంశాలేవీ పెద్దగా లేకపోవడంతో సూచీలు డీలాపడ్డాయి. ముఖ్యంగా రిలయన్స్, ఐసీఐసీఐ బ్యాంక్‌లో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి. దీంతో నిఫ్టీ మళ్లీ 25,500 దిగువకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 83,625.89 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,712.51) నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే లాభాల్లోకి వచ్చిన సూచీ.. ఆఖర్లో మళ్లీ నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 83,382.28 – 83,781.36 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ.. చివరికి 176.43 పాయింట్ల నష్టంతో 83,536.08 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 46.40 పాయింట్ల నష్టంతో 25,476.10 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, టెక్ మహీంద్రా, రిలయన్స్, బీఈఎల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు లాభాల్లో ముగిశాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 70.33 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3297 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## ఏడబ్ల్యూఎస్ స్పేస్ యాక్సిలరేటర్ ఇండియా, ఆస్ట్రేలియా, జపాన్ కు విస్తరణ



అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏ డబ్ల్యూ ఎస్) స్పేస్ టెక్నాలజీ అభివృద్ధికి తాను ప్రారంభించిన “ఏ డబ్ల్యూ ఎస్ స్పేస్ యాక్సిలరేటర్: ఏపిజె 2025” కార్యక్రమాన్ని భారత్, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, జపాన్‌లో ప్రారంభించింది. ఇది 10 వారాల యాక్సిలరేటర్ కార్యక్రమంగా 40 స్టార్టప్‌కు టెక్నికల్ గైడెన్స్, ఏ డబ్ల్యూ ఎస్ క్రెడిట్‌లు, బిజినెస్ మెంటార్‌షిప్, మరియు పెట్టుబడి అవకాశాలు కల్పించనుంది. ఇది ఇప్పటికే 2024లో భారత్‌లో విజయవంతంగా నిర్వహించబడిన తరహాలో, కొత్త మైలురాళ్లను చేరేలా డిజైన్ చేయబడింది. ఈ కార్యక్రమం ఉపగ్రహ చిత్రాలు, రిమోట్ సెన్సింగ్, స్పేస్ లాంచ్ టెక్నాలజీలు, డ్రోన్ టెక్ వంటి ప్రధాన రంగాల్లో నూతనతను ప్రోత్సహిస్తుంది. స్పేస్ టెక్ స్టార్టప్‌కు ఎక్కువ పెట్టుబడులు అవసరమవుతాయి. ఏ డబ్ల్యూ ఎస్ క్లౌడ్ టెక్నాలజీ ద్వారా వీరికి విస్తృత, తక్కువ ఖర్చుతో కూడిన ప్రయోగ వేదికను అందిస్తోంది. దీని వల్ల స్టార్టప్స్ తమ ఆవిష్కరణలను త్వరగా మార్కెట్లోకి తీసుకురాగలుగుతాయి.

ఈ కార్యక్రమానికి టి-హబ్, మిన్నె, ఫ్యూజిక్ మరియు యాన్సీస్ తో పాటు అగ్ర స్పేస్ సంస్థలు అయిన ఇన్ స్పేస్, ఆస్ట్రేలియా స్పేస్ ఏజెన్సీ, ఐ లాంచ్ మరియు స్కై పర్ఫెక్ట్ జె ఎస్ ఏ టి సంస్థ వంటి సంస్థలు భాగస్వాములుగా వ్యవహరిస్తున్నాయి. క్లింట్ క్రోసియర్ వ్యాఖ్యానిస్తూ, “ఇది వ్యక్తిగత స్టార్టప్‌కు మద్దతు ఇవ్వడమే కాకుండా, ఆర్థిక అభివృద్ధికి తోడ్పడే సాంకేతిక సంఘాలను నిర్మించడంలో సహాయపడుతుంది,” అన్నారు.

అభ్యర్థులు 2025 జూలై 8 నుండి సెప్టెంబర్ 5 వరకు అప్లికేషన్లు సమర్పించవచ్చు. ఎంపికైన స్టార్టప్స్ సెప్టెంబర్ 2025లో వర్చువల్ ట్రైనింగ్ ప్రారంభించి, డిసెంబర్ 2025లో డెమో డేలో పాల్గొంటాయి. మరిన్ని వివరాలు మరియు అప్లికేషన్ కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

## ఆటోమోటివ్ లగ్జరీ ని ఆరంభించిన ఎంజి మోటార్స్



ఎంజి మోటార్ ఇండియా ఎంజి సెలెక్ట్ తో కొత్త యుగం ఆటోమోటివ్ లగ్జరీని పరిచయం చేసింది, భారతదేశంలోని థానేలో తన మొదటి అనుభవ కేంద్రాన్ని ప్రారంభించింది. జెఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అనురాగ్ మెహ్రోత్రా మాట్లాడుతూ, “భారతదేశంలో లగ్జరీ వినియోగం ఇటీవలి సంవత్సరాలలో విపరీతంగా పెరిగింది, ఎంజి సెలెక్ట్ తో మేము కారు యాజమాన్య ప్రయాణాన్ని పునర్నిర్వచించడం మరియు ఉన్నతీకరించడం ద్వారా లగ్జరీ కార్ల కొనుగోలుదారులకు మరింత సముచిత స్థానాన్ని సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. భారతీయ లగ్జరీ ఆటోమోటివ్ ల్యాండ్‌స్కేప్‌ను పునర్నిర్వచించాలనే మా దృష్టి మా డీలర్ భాగస్వాములతో కలిసి ఉంటుంది మరియు సాంకేతికంగా అధునాతన ఉత్పత్తులు మరియు ప్రత్యేక అనుభవాలను అందించడం ద్వారా మేము కొత్త బెంచ్‌మార్క్‌లను సృష్టిస్తాము.”

ఆర్ట్ గ్యాలరీల ప్రాదేశిక వ్యక్తీకరణ నుండి ప్రేరణ పొందిన ఎంజి సెలెక్ట్ అనుభవ కేంద్రాలు ఉత్కృష్టమైన, మట్టి మరియు అనంతమైన తెల్లని దృశ్యాలతో రూపొందించబడ్డాయి, ప్రతి షోరూమ్ స్పష్టత మరియు సజావుగా ప్రవాహాన్ని రేకెత్తించే ఒక అధివాస్తవిక స్థలాన్ని వెదజల్లుతుంది. తక్కువ ఎక్కువ అనే ప్రత్యేకతపై దృష్టి సారించి, కారు కారు కొనుగోలుదారులను ముంచెత్తే శిల్పకళాఖండంగా కేంద్ర దశను తీసుకుంటుంది.

దీనితో, లగ్జరీ బ్రాండ్ సివై 2025 మూడో త్రైమాసికం చివరి నాటికి థానేతో సహా 13 కీలక నగరాల్లో 14 కేంద్రాలను ప్రారంభించనుంది. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఎంజి అయిన ఎంజి సైబర్‌స్టర్ మరియు ఎంజి ఎం 9 – ప్రెసిడెన్షియల్ లిమోజిన్, ఔత్సాహికులు దగ్గరగా అన్వేషించడానికి ప్రదర్శనలో ఉంటాయి.

## హ్యుందాయ్ ఇన్నోవేషన్ సెంటర్ ఫర్ గ్రీన్ హైడ్రోజన్




చెన్నై, జూలై 8, 2025: హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ (హెచ్ఎంఐఎల్), ఐఐటీ మద్రాస్ మరియు గైడెన్స్ తమిళనాడు సహకారంతో, అత్యాధునిక హైడ్రోజన్ ఆర్ అండ్ డి హబ్ అయిన హ్యుందాయ్ హెచ్‌టిడబ్ల్యు ఇన్నోవేషన్ సెంటర్ డిజైన్‌ను ఆవిష్కరించింది. 65,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ సౌకర్యం థైయూర్‌లోని ఐఐటీ మద్రాస్ డిస్కవరీ క్యాంపస్‌లో ఉంటుంది మరియు 2026 నాటికి పనిచేయడం ప్రారంభించనుంది.

తమిళనాడు గ్లోబల్ ఇన్వెస్టర్స్ మీట్ 2024 సందర్భంగా ప్రకటించిన వ్యూహాత్మక సహకార అమలును ఈ కేంద్రం సూచిస్తుంది. హ్యుందాయ్, హెచ్ఎంఐఎల్ మరియు దాని సిఎస్ఆర్ విభాగం హెచ్ఎంఐఎఫ్ ద్వారా, ఈ అత్యాధునిక సౌకర్యాన్ని అభివృద్ధి చేయడానికి మొత్తం ₹180 కోట్ల ప్రాజెక్ట్ వ్యయంలో భాగంగా ₹100 కోట్లను విరాళంగా అందిస్తోంది.

తమిళనాడు పరిశ్రమల మంత్రి తిరు. టి.ఆర్.బి. రాజా ఆవిష్కరించిన ఈ కేంద్రం, ఎలక్ట్రోలైజర్‌లు, ఇంధన కణాలు మరియు డిజిటల్ కవలల హైడ్రోజన్ మౌలిక సదుపాయాల పైలట్-స్థాయి పరీక్షపై దృష్టి పెడుతుంది. 2047 నాటికి ఇంధన స్వాతంత్ర్యం మరియు 2070 నాటికి నికర-సున్నా ఉద్గారాలకు భారతదేశం యొక్క లక్ష్యాలకు అనుగుణంగా, గ్రీన్ హైడ్రోజన్ ఆవిష్కరణకు ఇది జాతీయ కేంద్రంగా కూడా పనిచేస్తుంది.

మిస్టర్ అన్సూ కిమ్ (ఎండీ, హెచ్ఎంఐఎల్) మరియు ప్రొఫెసర్ %ఎ%. కామకోటి (డైరెక్టర్, ఐఐటీ మద్రాస్) సహా ముఖ్య వక్తలు, భారతదేశం యొక్క క్లీన్ ఎనర్జీ ఆశయాలకు మద్దతు ఇవ్వడంలో మరియు హైడ్రోజన్ విలువ గొలుసు అంతటా స్థానిక నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడంలో కేంద్రం పాత్రను నొక్కి చెప్పారు.

ఈ చొరవ హ్యుందాయ్ యొక్క గ్లోబల్ హెచ్‌టిడబ్ల్యు ప్లాట్‌ఫామ్ నుండి బలాన్ని పొందుతుంది మరియు ప్రభుత్వ-ప్రైవేట్-విద్యా సహకారాన్ని ప్రోత్సహిస్తుంది. కొరియన్ కాన్సులేట్, సిఎస్ఐఆర్-ఎన్‌సిఎల్మరియు ఐఐటీ మద్రాస్ నుండి విశిష్ట అతిథులు కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు, భారతదేశం యొక్క గ్రీన్ హైడ్రోజన్ భవిష్యత్తుకు ప్రాజెక్ట్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.

## ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ ఇన్ డెవలప్‌మెంట్ మేనేజ్‌మెంట్” ప్రారంభం

హైదరాబాద్, జూలై 09, 2025: అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం “ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ ఇన్ డెవలప్‌మెంట్ మేనేజ్‌మెంట్” అనే కొత్త పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఇది వృత్తిలో ఉన్నవారిని దృష్టిలో ఉంచుకుని రూపుదిద్దిన ఒక సంవత్సరపు పూర్తి కాల ప్రోగ్రామ్. తొలి బ్యాచ్ జనవరి 2026లో విశ్వవిద్యాలయ బెంగళూరు క్యాంపస్‌లో ప్రారంభమవుతుంది. లాభాలకే పరిమితమైన సంప్రదాయ ఎంబీఏలకు భిన్నంగా, ఈ కోర్సు సామాజిక మార్పు, ప్రజా మేలు మరియు సమావేశి అభివృద్ధి లక్ష్యంగా పని చేసే సంస్థలకు అవసరమైన మేనేజ్‌మెంట్ నైపుణ్యాలను అందిస్తుంది.

ఈ ప్రోగ్రామ్‌లో ఫైనాన్స్, పీపుల్ మేనేజ్‌మెంట్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, ఆర్గనైజేషనల్ డిజైన్ వంటి ప్రధాన మేనేజ్‌మెంట్ అంశాలను అభ్యాసంతో మిళితం చేయడం జరుగుతుంది.

అంతేకాక, సామాజిక అసమానతలు, స్థిరత్వం (సస్టైనబిలిటీ), ప్రజా వ్యవస్థల పని తీరుపై లోతైన అవగాహన కూడా విద్యార్థులకు కల్పించబడుతుంది.

ఈ కోర్సును ప్రత్యేకంగా నిలబెట్టే విషయం ఏమిటంటే ఇది ప్రయోజనపూరిత విద్యా దృక్పథాన్ని అనుసరిస్తుంది.

నైతికత, అనుకంప, మరియు సామాజిక బాధ్యతతో కూడిన సంస్థలను నిర్మించగల నిపుణులను తీర్చిదిద్దడమే లక్ష్యం.

మొదటి బ్యాచ్‌కు దరఖాస్తులు ప్రారంభమయ్యాయి.

కనీసం రెండు సంవత్సరాల అనుభవం ఉన్నవారు, ముఖ్యంగా సామాజిక రంగంలో పని చేస్తున్నవారు లేదా ఆ రంగంలోకి మారాలని ఉద్దేశించే వారు దరఖాస్తు చేయవచ్చు.

దరఖాస్తులకు చివరి తేదీ: జూలై 31, 2025

వివరాలకు మరియు దరఖాస్తు చేయడానికి సందర్శించండి: https://azimpremjiuniversity.edu.in/programmes/mba-development-management

## ఇనీగ్మా తో ఈవీ పే ఒప్పందం




హైదరాబాద్ : భారతదేశంలో ముందంజలో ఉన్న ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారులలో ఒకటైన ఇనీగ్మా ఈవీ హైదరాబాద్ మార్కెట్‌లోకి అధికారికంగా ప్రవేశించింది. ఈ సందర్భంగా, కంపెనీ నగరంలో తమ తొలి బి 2బి భాగస్వామ్యంగా, హైదరాబాద్‌కు చెందిన ఎలక్ట్రిక్ మొబిలిటీ-యాజ్-అ-సర్వీస్ ప్లాట్‌ఫార్మ్ అయిన ఈవీ పే కు 200 యూనిట్ల ఫ్లాగ్‌షిప్ ఈ-బైక్‌లను డెలివరీ చేసింది. ఈ భాగస్వామ్యం ద్వారా ఇనీగ్మా తన బి2బి ప్రభావాన్ని విస్తరించడమే కాక, పెద్ద ఎత్తున ఫ్లీట్లు మరియు గిగ్ వర్కర్ల కోసం ఈవీ మొబిలిటిని అందుబాటులోకి తేవాలన్న %వబూవ% లక్ష్యానికి తోడ్పడుతోంది. ఇనిగ్మా ఈవీ సహ-సంస్థాపకుడు సిఈఓ అన్మోల్ బోహ్రే మాట్లాడుతూ: “హైదరాబాద్‌లో మా కార్యకలాపాలు ప్రారంభించడాన్ని మేము గొప్ప అవకాశంగా చూస్తున్నాము. ఈవీ పివి తో ఈ భాగస్వామ్యం ద్వారా, దృఢమైన రూపకల్పన మరియు ఆపరేషనల్ పరిజ్ఞానం కలసి రైడర్లకు మెరుగైన అనుభవాన్ని అందిస్తున్నాం. వాహన ఛాసిస్ బలపరచడం, ఆధునిక బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ క్యాలిబ్రేషన్, అలాగే వేగవంతమైన సేవల హామీ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా, మా వాహనాలు రోడ్డుపై నిరంతరం వినియోగించబడేలా రూపొందించబడ్డాయి.

## కేవలం రూ. 7,499 కే సూపర్ 5 జి ఫోన్




పూర్తి దేశీయ పరిజ్ఞానం మరియు గొప్ప డేటా ప్రైవసీ తో ఈరోజు కొత్త ఫోన్ ఇండియాలో లాంచ్ అయ్యింది. మాధవ్ సేథ్ సొంత కంపెనీ అందించిన నెక్స్ క్వాంటమ్ ఓ ఎస్ తో ఈ ఫోన్ రన్ అవుతుంది మరియు ఈ ఫోన్ పూర్తి డేటా ప్రైవసీ కలిగి ఉంటుంది. ఎందుకంటే, ఈ ఫోన్ డేటా పూర్తిగా ఇండియాలో స్టోర్ అవుతుంది. మార్కెట్లో విడుదలైన ఈ కొత్త 5జి ఫోన్ ధర మరియు ఫీచర్లు తెలుసుకోండి.

ఎఐ ప్లస్ నోవా 5జి స్మార్ట్ ఫోన్ ను కేవలం రూ. 7,999 ధరతో లాంచ్ చేసింది. ఈ బేసిక్ వేరియంట్ 6 జీబీ ర్యామ్ మరియు 128 జీబీ తో వస్తుంది. ఈ ఫోన్ హై ఎండ్ వేరియంట్ (8 జీబీ ం 128 జీబీ) ను రూ. 9,999 ధరతో లాంచ్ చేసింది. ఈ ఫోన్ పై ఉక్సిస్ క్రెడిట్ కార్డ్ ఈఎంఐ తో రూ. 500 రూపాయల డిస్కౌంట్ అందిస్తుంది. అంటే, ఈ ఫోన్ బేసిక్ వేరియంట్ కేవలం రూ. 7,499 ప్రారంభ ధరకే లభిస్తుంది.జూలై 13వ తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి ఈ ఫోన్ మొదటి సేల్ మొదలవుతుంది. ఈ లేటెస్ట్ బడ్జెట్ స్మార్ట్ ఫోన్ బ్లాక్, బ్లూ మరియు గ్రీన్ మూడు రంగుల్లో లభిస్తుంది. ఈ ఫోన్ ఫ్లిప్ కార్ట్ నుంచి సేల్ కి అందుబాటులోకి వస్తుంది.

నోవా 5జి స్మార్ట్ ఫోన్ 120 హెచ్ జెడ్ రిఫ్రెష్ రేట్ కలిగిన 6.74 ఇంచ్ హెచ్‌డి ప్లస్ రిజల్యూషన్ స్క్రీన్ కలిగి ఉంటుంది. ఈ స్మార్ట్ ఫోన్ 510 కె ప్లస్ అన్‌తేతే స్కోర్ అందించే యునిసాక్ %ు%8200 ఆక్టాకోర్ ప్రాసెసర్ తో పని చేస్తుంది. ఈ ప్రాసెసర్ కి సపోర్ట్ గా 8జీబీ ర్యామ్ మరియు 128 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్ ను సపోర్ట్ గా అందించింది. ఈ ఫోన్ డ్యూయల్ 5 జి సపోర్ట్ తో వస్తుంది. ఈ ఫోన్ నెక్స్ క్యూ సాఫ్ట్ వేర్ తో ఆండ్రయిడ్ 15 ఓ ఎస్ పై అందిస్తుంది. ఈ ఫోన్ లో మీరు సేవ్ చేసుకునే డేట్ పూర్తిగా ఇండియాలో స్టోర్ చేయబడుతుంది.

కెమెరా పరంగా, ఈ కొత్త ఫోన్ లో వెనుక డ్యూయల్ రియర్ కెమెరా సెటప్ వుంది. ఇందులో 50 ఎంపి ప్రధాన కెమెరా జతగా మరో కెమెరా ఉంటుంది. ఈ ఫోన్ లో 5 ఎంపి సెల్ఫీ కెమెరా ఉంటుంది. 4%ఖ% వీడియో రికార్డింగ్ సపోర్ట్ మరియు ఆకట్టుకునే కెమెరా ఫీచర్స్ కలిగి ఉంటుంది.

## కస్టమర్లకు అర్క ఫిన్‌క్యాప్ ‘ఆప్‌కా అప్నా’ భరోసా



ముంబై: కిర్లోస్కర్ గ్రూప్ కంపెనీ అయిన అర్క ఫిన్‌క్యాప్ తమ సురక్షితమైన రిటైల్ రుణాల ప్లాట్‌ఫాంను ఆవిష్కరించింది. భారతదేశవ్యాప్తంగా ద్వితీయ, తృతీయ, 4వ శ్రేణి నగరాలవ్యాప్తంగా చిన్న వ్యాపార సంస్థల యజమానులకు రుణ లభ్యతను మెరుగుపర్చే దిశగా నిర్దిష్ట ఉత్పత్తులను ప్రవేశపెట్టింది. సెక్యూర్డ్ బిజినెస్ రుణాలు, యూజ్డ్ వాహనాలకు రుణాలు మొదలైన ఉత్పత్తులు, సంప్రదాయ ఆర్థిక సంస్థల నుంచి ఆర్థిక సేవలు లభించని ఎంట్రప్రెన్యూర్లు, స్వయం ఉపాధి పొందేవారి ఆర్థిక అవసరాలను తీర్చే విధంగా ఇవి ఉంటాయి.

అర్క యొక్క సరికొత్త బ్రాండ్ గుర్తింపు ‘ఆప్‌కా అప్నా’ దీనికి దన్నుగా ఉంటుంది. ఇది కస్టమర్లతో విశ్వసనీయత ఆధారితమైన, దీర్ఘకాలిక సంబంధాలను ఏర్పర్చుకోవడంపై సంస్థకు గల చిత్త శుద్ధిని చాటిచెప్పే విధంగా ఉంటుంది. క్షేత్ర స్థాయిలో వ్యాపార సంస్థల వాస్తవిక అవసరాలను అర్థం చేసుకుని, దానికి అనుగుణంగా పారదర్శకమైన రుణ విధానాలను పాటించడంపై అర్క ఫిన్‌కార్ప్ దృష్టి పెట్టడం కొనసాగిస్తుంది.

“మేము కేవలం వ్యాపార రుణాలనే అందించడం లేదు. ఒక నమ్మకాన్ని కలిగిస్తున్నాం. ‘ఆప్‌కా అప్నా’ ద్వారా విశ్వసనీయత, సాంకేతికత, అవగాహన కలిగిన రుణ సంస్కృతిని పెంపొందించడంపై దృష్టి పెట్టి, కార్యకలాపాలను కొనసాగించడం మా లక్ష్యం” అని అర్క ఫిన్‌క్యాప్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సామ్రాట్ గుప్తా తెలిపారు.

## ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ ఆవిష్కరించిన సామ్‌సంగ్




గురుగ్రామ్ : దక్షిణ కొరియా టెక్ దిగ్గజం సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ జూలై 9న న్యూయార్క్‌లోని బ్రూక్లిన్‌లో తమ తాజా లిఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లను విడుదల చేయడానికి సిద్ధమైంది. తమ దూరదృష్టి, భవిష్యత్తును రూపొందించే ధైర్యమైన ఆలోచనలకు సామ్‌సంగ్ ప్రసిద్ధి చెందింది. కాబట్టి సామ్‌సంగ్ దాని సంస్కృతి, సృజనాత్మకత , సహకారానికి ప్రసిద్ధి చెందిన ప్రదేశంలో గెలాక్సీ పోర్ట్‌ఫోలియోకు తాజా మరియు గొప్ప జోడింపులను చేయటం సముచితం. ఇప్పుడు ఏడవ తరంలో ఉన్న తమ రాబోయే ఫోల్డబుల్‌లు అన్నింటికంటే సన్ననివి, తేలికైనవి మరియు అత్యంత మన్నికైనవిగా ఉంటాయని కంపెనీ సూచాయగా వెల్లడించింది. 2019లో మొదటిసారిగా పరిచయం చేసిన గెలాక్సీ జెడ్ ఫోల్డ్, స్మార్ట్‌ఫోన్ యొక్క పోర్టబిలిటీని టాబ్లెట్ యొక్క విస్తృత ఉత్పాదకతతో మిళితం చేసి, వినియోగదారుల కోసం కొత్త మడతపెట్టే (ఫోల్డబుల్) స్మార్ట్‌ఫోన్‌ల విభాగానికి నాంది పలికింది. అయితే, అధిక ధరలు మరియు ఫోల్డబుల్ పరికరాల మన్నిక మరియు జీవితకాలం గురించి ఆందోళనల కారణంగా ఈ విభాగం చిన్నదిగా ఉంది. కొత్త ఫోల్డబుల్ పరికరాలు మరింత శక్తివంతమైన, ఉత్సాహపూరితమైన , లీనమయ్యే కెమెరా వ్యవస్థను కలిగి ఉంటాయని సూచిస్తూ, సామ్‌సంగ్ కెమెరా ఆవిష్కరణలను కూడా టీజ్ చేసింది. సామ్‌సంగ్ ఇటీవలి టీజర్‌ల ప్రకారం, కంపెనీ కొత్త గెలాక్సీ జెడ్ ఫోల్డ్7కి గెలాక్సీ ఎస్ 25 సిరీస్ అల్ట్రా కెమెరా అనుభవాన్ని తీసుకువచ్చే అవకాశం ఉంది. దీని అర్థం గెలాక్సీ ఫోల్డ్ సిరీస్ దాని మొదటి ఫ్లాగ్‌షిప్ కెమెరాను పొందవచ్చు, ఫోల్డబుల్ ఫోన్‌లను స్వీకరించాలనుకునే కానీ దాని కెమెరాతో ఆకట్టుకోవడం లేదని నిరుత్సాహ పడే వినియోగదారులలో పెద్ద ఇబ్బందిని తొలగిస్తుంది.గెలాక్సీ ఏఐ తో మరిన్ని ఏఐ ఫీచర్‌లను తీసుకురావడానికి సామ్‌సంగ్ తమ వ్యూహాన్ని కొనసాగించే అవకాశం ఉంది, ఇది పరికరాలు ఏమి చేయగలవో దానికి మించి ఉంటుందని , ప్రజలు వాటితో ఎలా సంభాషిస్తారనే దాని గురించి కంపెనీ చెబుతుంది. కంపెనీ కొత్త ఏఐ -ఆధారిత ఇంటర్‌ఫేస్‌ను కూడా ప్రారంభించాలని భావిస్తున్నారు, దీనికి అద్భుతమైన హార్డ్‌వేర్ మద్దతు అందించనుంది.

## క్రోమా ‘బ్యాక్ టు క్యాంపస్ సేల్’లో ₹28,990 నుండి ప్రారంభం

హైదరాబాద్ జూలై 8, 2025: టాటా గ్రూప్ నుండి భారతదేశపు మొట్టమొదటి మరియు విశ్వసనీయ ఓమ్ని-ఛానల్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్ అయిన క్రోమా, తన ‘బ్యాక్ టు క్యాంపస్’ సేల్‌ను ప్రకటించింది. ఆధునిక విద్యకు ప్రధానమైన సాంకేతికతతో, ఈ ప్రచారం విద్యార్థులు మరియు టెక్ ఔత్సాహికులకు సాధికారత కల్పించడానికి రూపొందించబడింది. మీరు ఔత్సాహిక డిజైనర్ అయినా, ఏఐ-ఫస్ట్ కోడర్ అయినా లేదా నెక్స్ట్-జెన్ గేమర్ అయినా, క్రోమా మీకు ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్‌లు, స్మార్ట్‌ఫోన్‌లు మరియు ఉపకరణాలపై విద్యార్థులకు అనుకూలమైన ధరలకు అజేయమైన డీల్‌లను పొందేలా చేస్తుంది.

అగ్ర బ్రాండ్‌లు, జీరో-కాస్ట్ ఈఎంఐలు, క్యాష్‌బ్యాక్ మరియు ప్రత్యేకమైన విద్యార్థి బండిల్‌లతో, మీ విద్యా మరియు సృజనాత్మక భవిష్యత్తులో పెట్టుబడి పెట్టడానికి ఇది అంతిమ సీజన్. కొన్ని ఫీచర్ చేసిన ఆఫర్లు: మ్యాక్‌బుక్ ఎయిర్ ఎం2: ₹46,390లి నుండి ప్రారంభమై, విద్యార్థుల డిస్కౌంట్లు, ఎక్స్ఛేంజ్ బోనస్‌లు మరియు ₹10,000 వరకు క్యాష్‌బ్యాక్. శామ్సంగ్ గెలాక్సీ ట్యాబ్ ఎస్9 5జి : నెలకు ₹3,849 మాత్రమే – ఉపన్యాసాలు, మల్టీ టాస్కింగ్ %ఉ% వినోదానికి అనువైనది. ఏఐ విండోస్ ల్యాప్‌టాప్‌లు: ₹55,990లి నుండి ప్రారంభమై, పూర్తి మైక్రోసాఫ్ట్ ఆఫీస్తో, 24 నెలల వరకు జీరో-కాస్ట్ ఈఎంఐ మరియు ₹10,000 వరకు క్యాష్‌బ్యాక్‌తో బండిల్ చేయబడింది. 200ం నగరాల్లో 560ం స్టోర్‌ల యొక్క క్రోమా యొక్క విస్తృత నెట్‌వర్క్ మెట్రోలు, టైర్-2 నగరాలు మరియు అంతకు మించి విద్యార్థులు ప్రత్యేకమైన క్యూరేటెడ్ బండిల్‌లు మరియు డిస్కౌంట్‌లను పొందేలా చేస్తుంది: అన్ని మెట్రో నగరాలు: ₹54,990లి నుండి ప్రారంభమయ్యే ఏఐ-పిసిలు (ఎక్స్ఛేంజ్‌తో సహా) ఉచిత కీబోర్డ్-మౌస్ కాంబో, యాంటీవైరస్ మరియు నాయిస్ విక్టర్ వాచ్ (₹2,499 విలువ). ₹52,990 నుండి ప్రారంభమయ్యే గేమింగ్ ల్యాప్‌టాప్‌లు మైక్రోసాఫ్ట్ హోమ్ %ఉ% స్టూడెంట్, గేమింగ్ మౌస్ మరియు ప్రీమియం యాంటీవైరస్ (₹2,590 విలువ)తో వస్తాయి.



# సీఎం బంగ్లా పునరుద్ధరణ టెండర్ రద్దు

న్యూఢిల్లీ: ముఖ్యమంత్రి రేఖా గుప్తా అధికార బంగ్లాలో ఎలక్ట్రికల్ పనుల కోసం జారీ చేసిన టెండర్లు పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ రద్దు చేసింది. అడ్మినిస్ట్రేషన్ కారణాల రీత్యానే టెండర్లు రద్దు చేసినట్లు తెలిపింది.సుమారు రూ.60 లక్షల విలువైన టెండర్లు జూలై 4న ప్రజా పనుల శాఖ జారీచేసింది. అయితే మూడు రోజుల తర్వాత దీనిని రద్దు చేసింది. ఈ విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేసింది. ముఖ్యమంత్రి రేఖాగుప్తా గత ఫిబ్రవరిలో పదవీ బాధ్యతలు చేపట్టారు. జూన్లో ఆమెకు రాజ్ నివాస్ మార్గ్లోని బంగ్లా నెంబర్ 1 కేటాయించారు. మరో బంగ్లా (బంగ్లా నెంబర్ 2) కూడా ఆమెకు కేటాయించారు. అయితే అది క్యాంప్ ఆఫీసుగా ఉపయోగపడనుంది. బంగ్లా నెంబర్-1 పునరుద్ధరణ పనుల కోసమే ప్రజా పనుల శాఖ టెండర్ జారీ చేసింది. తాజాగా దానిని రద్దు చేసింది.

**విమర్శల నేపథ్యంలో..**
సీఎం నివాసం పునరుద్ధరణ కోసం రూ.60 లక్షలు విలువచేసే టెండర్ జారీపై విపక్షాల నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి. గుప్తా 'మాయా'శంగ్మహల్' కోసం బీజేపీ సారథ్యంలోని ప్రభుత్వం పెద్ద ఎత్తున దుబారా చేస్తోందని ఆరోపించింది. అయితే సీఎం బంగ్లా పునరుద్ధరణ కోసం టెండర్ పిలవడాన్ని బీజేపీ సమర్థించింది. ఇవేవీ లగ్జరీ కోసం చేపడుతున్న పనులు కావని, రొటీన్ ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణకు సంబంధించినవని పేర్కొంది.

# ప్రధాని మోడీకి బ్రెజిల్ అత్యున్నత పౌర పురస్కారం

● అంతర్జాతీయ ఉగ్రవాదం, సరిహద్దు వ్యవస్థీకృత నేరాలపై బ్రెజిల్‌తో ఒప్పందాలు ● వాణిజ్యాన్ని 20 బిలియన్ డాలర్లకు తీసుకెళ్లడమే లక్ష్యం ● ద్వైపాక్షిక వాణిజ్యం ప్రస్తుతం 13 బిలియన్ల డాలర్లు
● అపారమైన భావోద్వేగ క్షణం ఇది : ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: బ్రెజిల్ తో భారత్ కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. అంతర్జాతీయ ఉగ్రవాదం, సరిహద్దు వ్యవస్థీకృత నేరాలను ఎదుర్కోవడానికి ఒక ఒప్పందం, రహస్య సమాచార మార్పిడి, పరస్పర రక్షణపై ఒక ఒప్పందంతో సహా రెండు దేశాలు ఆరు ఒప్పందాలపై సంతకం చేశాయి. దీనితో పాటు, పునరుత్పాదక ఇంధన రంగంలో సహకారం, డిజిటల్ పరివర్తన, మేధో సంపత్తి, వ్యవసాయ పరిశోధన రంగాలలో సహకారం కోసం పెద్ద ఎత్తున పరిష్కారాలను పంచుకోవడం కోసం రెండు వైపులా అవగాహన ఒప్పందాలు కూడా సంతకం చేశాయి.
భారత్, బ్రెజిల్ రాబోయే ఐదు సంవత్సరాలలో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని దాదాపు రెట్టింపు చేసే సంవత్సరానికి బిలియన్లకు పెంచాలని లక్ష్యాన్ని పెట్టుకున్నాయి. ఇంధనం, వ్యవసాయం సహా వివిధ రంగాలలో సహకారాన్ని పెంపొందించుకోవడానికి రెండు దేశాలు ఆరు ఒప్పందాలపై కూడా సంతకం చేశాయి. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంపై కూడా బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా, భారత ప్రధాని నరేంద్ర మోదీ చర్చించారు. ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు చోటు లేదని ఇరుపక్షాలు స్పష్టంగా ఉన్నాయని మోదీ అన్నారు. మీడియాకు ఇచ్చిన తన ప్రకటనలో, "ఉగ్రవాదంపై పోరాటంలో మా ఆలోచనలు ఒకేలా ఉన్నాయి, ఉగ్రవాదం పట్ల సున్నా సహనం విధానం మరియు దాని విషయంలో ద్వంద్వ ప్రమాణాలను అవలంబించకూడదు" అని మోదీ అన్నారు. "ఉగ్రవాదాన్ని, ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చే వారిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము" అని ఆయన అన్నారు.ద్వైపాక్షిక వాణిజ్యం ప్రస్తుతం 13 బిలియన్లువివిధ భౌగోళిక రాజకీయ పరిణామాలపై మాట్లాడుతూ, భారతదేశం-బ్రెజిల్ భాగస్వామ్యం స్థిరత్వం, సమతుల్యతకు ఒక మూల స్తంభమని, అన్ని వివాదాలను చర్చలు, దౌత్యం ద్వారా పరిష్కరించుకోవాలని ఇరుపక్షాలు అభిప్రాయపడుతున్నాయని ప్రధాని అన్నారు. వాణిజ్యాన్ని పెంచే మార్గాలను ఇరుపక్షాలు చర్చించాయని మోదీ చెప్పారు. "నేటి చర్చలలో, ప్రతి రంగంలో సహకారాన్ని బలోపేతం చేయడం గురించి మేము మాట్లాడాము. రాబోయే ఐదు సంవత్సరాలలో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని %వి%20 బిలియన్లకు తీసుకెళ్లాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము" అని ఆయన అన్నారు. ప్రస్తుత వార్షిక ద్వైపాక్షిక వాణిజ్యం దాదాపు 13 బిలియన్లు.

**బ్రెజిల్ అత్యున్నత పౌర పురస్కారం:**
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి బ్రెజిల్ అత్యున్నత పౌర పురస్కారం ప్రదానం చేసింది. బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా ఆయనను 'గ్రాండ్ కాలర్ ఆఫ్ ది నేషనల్ ఆర్డర్ ఆఫ్ ది సదరన్ క్రాస్' అవార్డుతో సత్కరించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో, ప్రపంచ వేదికలపై భారతదేశం-బ్రెజిల్ సహకారాన్ని పెంపొందించడంలో ఆయన చేసిన విశేష కృషికి గాను ప్రధాని మోదీకి ఈ గౌరవం లభించింది. 2014 మేలో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఒక విదేశీ ప్రభుత్వం ప్రధాన మంత్రి మోదీకి ఇచ్చిన 26వ అంతర్జాతీయ గౌరవం ఇది.

**అపారమైన భావోద్వేగ క్షణం ఇది : ప్రధాని మోదీ**
"ఈ రోజు అధ్యక్షుడు బ్రెజిల్ యొక్క అత్యున్నత జాతీయ పురస్కారాన్ని అందుకోవడం నాకు మాత్రమే కాదు, 140 కోట్ల మంది భారతీయులకు కూడా అపారమైన గర్వకారణం, భావోద్వేగం కలిగించే క్షణం" అని లూలాతో ప్రతినిధి బృందం స్థాయి చర్చల తర్వాత ప్రధాని మోదీ ఒక సంయుక్త పత్రికా ప్రకటనలో అన్నారు. "అధ్యక్షుడు లూలా, బ్రెజిల్ ప్రభుత్వానికి, బ్రెజిల్ ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని ఆయన అన్నారు. 2014 మేలో ప్రధాన బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి విదేశీ ప్రభుత్వం మోదీకి ప్రదానం చేసిన 26వ అంతర్జాతీయ గౌరవం ఇది.

**ప్రధానికి ఘన స్వాగతం..**
బ్రిక్స్ సదస్సులో పాల్గొనడానికి వచ్చిన ప్రధాని మోదీకి రియో డీ జనీరో నుంచి బ్రెజిల్ కు వచ్చిన మోదీకి 114 అశ్వాల కవాతుతో స్వాగతం లభించింది. అలాగే అక్కడి కళాకారులు కూడా ఆయన సాంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. దీని తర్వాత ఇరు ద్వైపాక్షిక సంబంధాలపై ఇరు దేశాధినేతలు చర్చించుకున్నారు. పర్యావరణం, శుద్ధ ఇంధనం రెండు దేశాలకూ ప్రాధాన్యతాంశాలని%"%రాబోయే ఐదేళ్లలో వాణిజ్యాన్ని 2 వేల కోట్ల డాలర్లకు చేర్చడమే లక్ష్యమని చెప్పారు. రక్షణ రంగంలో ఇండియా, బ్రెజిల్ సహకారం మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తామని ఇరు దేశాధినేతలు తెలిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత, ఆరోగ్యం, ఔషధాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలపై నేతలు చర్చించుకున్నారు. వీటికి సంబంధించిన ఒప్పందాలపై సంతకాలు చేశారు.

**ద్వైపాక్షిక చర్చలు భారత్, బ్రెజిల్**
పర్యావరణం శుద్ధ ఇంధనం, ఇరు దేశాధినేతలు పర్యావరణ పరిరక్షణ, శుద్ధ ఇంధనంపై చర్చించారు. వాణిజ్య లక్ష్యం: 20 బిలియన్లు రాబోయే ఐదేళ్లలో వాణిజ్యాన్ని 20 బిలియన్లకు (రూ. 1.66 లక్షల కోట్లు) పెంచే లక్ష్యాన్ని వారు ప్రకటించారు. రక్షణ రంగ సహకారంఇండియా-బ్రెజిల్ మధ్య రక్షణ రంగంలో సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత, ఆరోగ్యం, ఔషధ తయారీ, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి రంగాల్లో ఒప్పందాలు కుదిరాయి .

# రూ.23 లక్షలకే గోల్డెన్ వీసా వార్త ఫేక్‌న్యూస్

**యూఏఈ ప్రకటన**



దుబాయ్ : తమ దేశం గోల్డెన్ వీసాను రూ.23 లక్షలకు అందుబాటులోకి తెచ్చినట్లు మీడియాలో జరిగిన ప్రచారం ఒట్టిదేనని యూఏఈ ఏజెన్సీ తేల్చిచెప్పింది. అంతేకాదు.. ఈ వీసాను పొందాలంటే దరఖాస్తులు ప్రత్యేకమైన ప్రభుత్వ మార్గాల నుంచి వెళ్లాల్సిందేనని స్పష్టంచేసింది. ఈ క్రమంలో ఏ కన్సల్టెన్సీని అథరైజ్ పార్టీగా గుర్తించలేదని వెల్లడించారు. ఈ మేరకు అబుదాబి ఐసీపీ (ఫెడరల్ అథారిటీ ఫర్ ఐడెంటిటీ, సిటిజన్‌షిప్, కస్టమ్స్ అండ్ పోర్ట్ సెక్యూరిటీ) ప్రచారాన్ని కొట్టిపారేసింది. ఈ మేరకు ఐసీపీ ప్రకటనను ఎమిరేట్స్ న్యూస్ ఏజెన్సీ పేర్కొంది.
ప్రజల నుంచి అక్రమంగా సొమ్ములు వసూలు చేయడానికి ఇటువంటి సమాచారాన్ని వ్యాప్తి చేస్తే తగిన చర్యలు తీసుకోంటామని ఐసీపీ హెచ్చరించింది. వీసా సమాచారం కోసం తప్పుడు, మోసపూరిత మాటల్లో పడొద్దని.. అధికారిక మార్గాల్లోనే తెలుసుకోవాలని సూచించింది. ఇందుకోసం లేదా ఫోన్ నెంబర్ : 600522222 సంప్రదించాలని పేర్కొంది.
ఈ వారం మొదట్లో భారత్, బంగ్లాదేశ్ పౌరులు రూ.23 లక్షలు చెల్లించి గోల్డెన్ వీసా పొందడానికి అర్హులని మీడియాలో కథనాలు వెల్లువెత్తాయి. "లక్ష దిర్హమ్లు ఫీజు చెల్లించి భారతీయులు యూఏఈలో జీవితకాలం గోల్డెన్ వీసాను ఎంజాయ్ చేయవచ్చు" అని ఆంగ్ల మీడియా సంస్థ పీటీఐ పేర్కొంది.
సాధారణంగా యూఏఈ గోల్డెన్ వీసాను పొందాలంటే '2 మిలియన్ దిర్హమ్(రూ.4.66 కోట్లు)లతో స్థిరాస్తి కొనుగోలు చేయడం, అరబ్ దేశాల వ్యాపారంలో పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టడం' భారతీయులకు ఇప్పటివరకు ఉన్న మార్గాల్లో ఒకటి. అయితే.. కొత్తగా నామినేషన్ ఆధారిత విధానంతో ఈ వీసాను పొందవచ్చని పుకార్లు వచ్చాయి. ఈ కొత్త విధానాన్ని పరీక్షించేందుకు తొలి విడతలో భారత్, బంగ్లాదేశ్‌ను ఎంపిక చేశారంటూ కథనాలు వచ్చాయి..భారత్‌లో ఈ నామినేషన్ ప్రక్రియను రాయద్ గ్రూప్ కన్సల్టెన్సీ పరిశీలించనుందని పేర్కొన్నారు. కానీ, తాజాగా ఐసీపీ వివరణతో ఇదంతా అవాస్తవమని తేలింది.



# చైనా ప్రాజెక్టు ఓ 'వాటర్ బాంబు'..

**అరుణాచల్ సీఎం ఆందోళన**

న్యూఢిల్లీ : చైనా నిర్మించ తలపెట్టిన భారీ జలవిద్యుత్ ప్రాజెక్టుపై మన సరిహద్దు రాష్ట్రాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ మరోసారి ఇదే అంశంపై స్పందించారు. ఆ మెగా డ్యామ్ ఒక వాటర్ బాంబ్ అని, అస్తిత్వానికి ముప్పు అని వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఓ వార్తా సంస్థతో మాట్లాడారు."సమస్య ఏమిటంటే చైనాను విశ్వసించలేం. వారు ఏం చేస్తారో తెలియదు. చైనా నుంచి వచ్చే సైనికపరమైన ముప్పును పక్కనపెడితే.. ఇది అన్నింటికంటే పెద్ద సమస్య అని నాకు అనిపిస్తోంది. ఇది అస్తిత్వ ముప్పును కలిగిస్తుంది. ఈ డ్యామ్ను చైనా వాటర్ బాంబ్లా కూడా ఉపయోగించవచ్చు. నీటి పంపకాల ఒప్పందాలపై చైనా సంతకాలు చేసి ఉంటే.. ఈ ప్రాజెక్టు ఒక వరం. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, బంగ్లాదేశ్లో వేసవి వరదలను నిరోధించే అవకాశం ఉంటుంది. కానీ ఆ దేశం ఎలాంటి సంతకాలు చేయలేదు. ఆ డ్యామ్ నిర్మిస్తే.. వారు ఒక్కసారిగా నీటిని విడుదల చేయొచ్చు. దాంతో సియాంగ్ ప్రాంతమంతా ధ్వంసమవుతుంది. ఆ డ్యామ్ పూర్తయితే మన సియాంగ్, బ్రహ్మపుత్ర నదులు ఎండిపోవచ్చు. అసలు ఆ దేశం ఈ ప్రాజెక్టు గురించి గురించి ఎలాంటి సమాచారం పంచుకోవడం లేదు" అని సీఎం పేర్కొన్నారు.
బ్రహ్మపుత్రను అరుణాచల్ప్రదేశ్లోకి ప్రవేశించేందుకు ముందు టిబెట్ ప్రాంతంలో బ్రహ్మపుత్రా నదిపై నిర్మించనున్న ఈ ప్రాజెక్టుకు దిగువ పరివాహక దేశాలైన భారత్, బంగ్లాదేశ్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. భూమిపై ఇప్పటి వరకూ నిర్మితమైన ప్రాజెక్టులన్నింటి కంటే పెద్దదైన దీని నిర్మాణ వ్యయం 137 బిలియన్ డాలర్లుగా ఉంది. భారత చైనాల మధ్య కుదిరిన ఒక ఒప్పందం ప్రకారం ఎగువనున్న చైనా బ్రహ్మపుత్ర జలసంబంధ (హైడ్రాలజికల్) సమాచారాన్ని దిగువనున్న భారత్తో పంచుకోవాల్సి ఉంది. కానీ, ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన దరిమిలా చైనా ఆ సమాచారాన్ని భారత్తో పంచుకోవడంలేదు. బ్రహ్మపుత్ర నదీ జలాలపై తొలిసారిగా 2002లో ఇరుదేశాల మధ్య ఒప్పందం కుదిరింది. ఆ తర్వాత 2008, 2013, 2018లో నాటి పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేశారు. చివరిసారిగా కుదిరిన ఒప్పందం 2023తో ముగిసింది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఆ తర్వాత కొత్త ఒప్పందం కుదరలేదు.
ఈ తరుణంలో ప్రాజెక్టు నిర్మాణానికి చైనా సిద్ధమవడం భారత్ను కలవరపెడుతోంది. ఒక వేళ చైనా ప్రతిపాదిత ప్రాజెక్టును పూర్తి చేస్తే భారత్కు అపార నష్టం కలిగే అవకాశముంది. ఎండాకాలంలో బ్రహ్మపుత్ర నీటిని మళ్లించేందుకు బీజింగ్కు అవకాశం ఏర్పడుతుంది. దీంతో అస్సాం, అరుణాచల్ప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. మరోవైపు వర్షాకాలంలో బ్రహ్మపుత్ర నదికి భారీగా వరద ఉంటుంది. ఒకేసారి పెద్దమొత్తంలో నీటిని విడుదల చేస్తే.. దిగువనున్న ప్రాంతాలు ముంపునకు గురవుతాయి. చైనా నిర్మించదలుచుకున్న ప్రాజెక్టు భారత్-చైనా సరిహద్దుకు కేవలం 30 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. అందువల్ల రక్షణ పరంగానూ భారత్కు సమస్యలు పొంచి ఉన్నాయి. ఒక వేళ యుద్ధ పరిస్థితులు తలెత్తితే ఈ ప్రాజెక్టులో నిల్వ చేసిన నీటిని చైనా 'వాటర్ బాంబ్'గా (ఒకేసారి విడుదలచేసిన దిగువ ప్రాంతాలను ముంచివేయడం) ప్రయోగించే ప్రమాదం ఉంది.

# గాడ్సే మార్గాన్ని తిరస్కరించండి..

● విద్యార్థులతో తమిళనాడు సీఎం స్టాలిన్
● గాంధీ, పెరియార్ మార్గాన్ని అనుసరించాలని సూచన



చెన్నై: తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ బుధవారం విద్యార్థులతో ముచ్చటించారు. విభజన సిద్ధాంతాలను స్వీకరించవద్దని వారిని హెచ్చరించారు. నాథూరామ్ గాడ్సే మార్గాన్ని తిరస్కరించాలని సూచించారు. "గాంధీ, అంబేద్కర్ మరియు పెరియార్ తీసుకున్న మార్గాలతో సహా మనకు అనేక మార్గాలు ఉన్నాయి. కానీ మనం ఎప్పుడూ గాడ్సే (గ్రూపు మార్గాన్ని తీసుకోకూడదు" అని ఆయన తిరుచ్చిలోని జమాల్ మొహమ్మద్ కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి అన్నారు.
రాష్ట్రానికి కేంద్రం ద్రోహం చేస్తుందనే ప్రచారంతో అధికార డీఎంకే పార్టీ 45 రోజుల రాష్ట్ర వ్యాప్తం "ఓరణియిల్ తమిళనాడు (తమిళనాడు ఒకటిగా) ప్రచారాన్ని ప్రారంభించింది. బలమైన తమిళనాడును నిర్మించడంలో ఐక్యత, సామాజిక న్యాయం, శాస్త్రీయ పురోగతి ప్రాముఖ్యతను స్టాలిన్ విద్యార్థులకు చెప్పారు. తమిళనాడు ఐక్యంగా ఉంటే మనల్ని ఎవరూ ఓడించలేరని ఆయన అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తం ప్రచారానికి శ్రీకారం చుట్టారు. జూలై 3న రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా ప్రారంభించారు. మొత్తం 234 అసెంబ్లీలను కవర్ చేయాలని డీఎంకే ప్లాన్ చేసింది.

# 'అక్రమ ఓటు'పై వేటు..

**ఈసీ చర్యలపై వివాదానికి కారణాలేంటి?**





న్యూఢిల్లీ : బిహార్లో అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఎన్నికల సంఘం ప్రారంభించిన ఓటర్ల జాబితా సవరణ అంశం స్థానిక రాజకీయాలను ఒక్కసారిగా వేడెక్కించింది. అనర్హులు, నకిలీ ఓటర్లతోపాటు విదేశీయులను ఈ జాబితా నుంచి తొలగించేందుకే ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టినట్లు ఈసీ చెబుతోంది. అయితే, ఈ జాబితాలోని బయటి పౌరులు ఎలా వచ్చారన్నదే అసలైన ప్రశ్న. ఓటరు నమోదుకు ఉపయోగించే ఫాం- 6లోని నిబంధనలే ఇందుకు కారణంగా కనిపిస్తున్నాయి.18 ఏళ్లు నిండిన భారత పౌరులు తాము నివాసముంటున్న ప్రాంతంలోనే ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు ఫాం-6 ఉపయోగపడుతుంది. ఓటర్ల నమోదు నిబంధనలు-1960 ప్రకారం రూపొందించిన ఈ దరఖాస్తులోని అంశాలపై ఇప్పుడు వివాదం నడుస్తోంది. దీని ప్రకారం దరఖాస్తుదారులు భారతీయులమని నిరూపించుకునేందుకు ఎలాంటి డాక్యుమెంట్లు అందించాల్సిన అవసరం లేదు. పుట్టినతేదీ, నివాసం ధ్రువీకరణ పత్రాలతోపాటు స్వీయ డిక్లరేషన్ ఉంటే సరిపోతుంది. ఇదే అదనుగా భావించి అక్రమంగా వలసవచ్చిన వారు ఆధార్ సాయంతో ఓటరుగా నమోదు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇలా విక్షతరులు అనేకమంది ఓటు హక్కును పొందినట్లు అంచనా.

**2 కోట్ల మంది అక్రమ వలసదారులు..?**
భారత్లో దాదాపు 2కోట్ల మంది బంగ్లాదేశ్ అక్రమ వలసదారులు ఉన్నట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గతంలో హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న సమయంలో వెల్లడించారు. వీరంతా అక్రమ మార్గాల్లో దేశంలోకి ప్రవేశించారని, వీరికి సంబంధించి కచ్చితమైన డేటా సేకరించడం సాధ్యం కాదన్నారు.
ఇలా అక్రమంగా ప్రవేశించి ఓటు హక్కు నుంచి పొందిన వారిని ఈ జాబితా నుంచి తొలగించాలనే వాదన ఉంది. ఇందుకోసం ఫాం-6తోపాటు కాకుండా ఎన్నికల ప్రక్రియను పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

**యూరప్లో భారతీయ నర్సు మరణశిక్ష ఆగేనా?**
ఈ నేపథ్యంలో ఓటరు జాబితా నుంచి విదేశీయులను తొలగించేందుకు ఎన్నికల సంఘం బిహార్లో ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టింది. బిహార్లో ఇటువంటి సవరణను సుమారు 20 ఏళ్ల క్రితం (2003-04) చేపట్టారు. అప్పటినుంచి అనుబంధ సవరణలు మాత్రమే చేపడుతున్నారు.
దీంతో విదేశీయులను గుర్తించే అవకాశం లేకుండా పోయింది. అందుకే సమగ్ర సవరణలో అత్యంత కచ్చితత్వంతో ఓటరు ధ్రువీకరణను ఎన్నికల సంఘం చేపడుతోంది. బిహార్లో 7.90 కోట్ల మంది ఓటర్లు ఉండగా వివరాలు సేకరించే పనిలో నిమగ్నమైన ఈసీ.. ఇప్పటికే 2.88 కోట్ల (36%) మంది నుంచి సంబంధిత దస్త్రాలు సేకరించినట్లు సమాచారం.

**ఆధార్పై వివాదం..**
ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా పౌరసత్వాన్ని నిరూపించుకునేందుకు పదో తరగతి, జనన ధ్రువీకరణ పత్రం, పాస్పోర్టు వంటివి 11 రకాల డాక్యుమెంట్లలో ఏదైనా ఒకదాన్ని చూపెట్టాలని ఎన్నికల సంఘం పేర్కొంది. అయితే, ఇందులో ఆధార్, పాన్, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి లేకపోవడం వివాదానికి కారణమైంది. ఈసీతోపాటు యూఐడీఏఐ కూడా.. ఆధార్ కేవలం ఐడీ ప్రూఫ్ మాత్రమేనని, పౌరసత్వాన్ని నిరూపించుకోవడానికి కాదని పేర్కొంటున్నాయి. మహారాష్ట్రలో మాదిరిగానే బిహార్లో ఓట్లను తొలగించే కుట్ర చేస్తున్నారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. తమకు అనుకూలమైన వారి ఓట్లు మాత్రమే జాబితాలో ఉండేలా మార్పులు చేస్తున్నారని ఆరోపిస్తూ ఈ విషయంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ముఖ్యంగా 11 గుర్తింపు పత్రాల్లో ఆధార్ వంటివి లేకపోవడాన్ని సవాల్ చేశాయి. అంతేకాకుండా ఎన్నికలకు కొద్ది రోజుల ముందే ఈ ప్రక్రియను చేపట్టడాన్ని తప్పుపడుతున్నాయి.

# రూ. 5 కోట్ల ఆర్థిక నేరం..

**భారత్‌కు మోనికా కపూర్..**





హైదరాబాద్: ఆర్థిక నేరస్తురాలు మోనికా కపూర్ కేసులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అధికారులు పురోగతి సాధించారు. దాదాపు 26 ఏళ్ల నిరీక్షణకు తెరదించారు. అమెరికాలో తలదాచుకుంటున్న ఆమెను సీబీఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అమెరికన్ ఎయిర్లైన్స్ విమానంలో భారత్కు తీసుకువస్తున్నారు. ద్వైపాక్షిక అప్పగింత ఒప్పందంలో భాగంగా అమెరికా మోనికా కపూర్ను భారత్కు అప్పగించింది. మోనికా తరలింపును ఈస్టర్న్ డిస్ట్రిక్ట్ కోర్ట్ ఆఫ్ న్యూయార్క్ ఆమోదించింది.
ఈ నేపథ్యంలోనే సీబీఐ అధికారులు ఆమెను అరెస్ట్ చేసి ఇండియాకు తీసుకువస్తున్నారు. బుధవారం రాత్రికి ఆమె ఇండియా చేరుకుంటుందని అధికారులు తెలిపారు. కాగా, మోనికా కపూర్ 1999లో కోట్ల రూపాయల ఆర్థిక నేరానికి పాల్పడింది. నకిలీ పత్రాలతో బంగారు వ్యాపారం చేసింది. మోసపూరితంగా డ్యూటీ ఫ్రీ లైసెన్సులు పొందింది. ఆమె మోసం కారణంగా భారత ప్రభుత్వం ఏకంగా రూ.5కోట్లు నష్టపోయింది. ఈ ఆర్థిక మోసంలో మోనికా ఇద్దరు సోదరులు కూడా భాగమయ్యారు.తన మోసం బయటపడితే అరెస్ట్ తప్పదని మోనికా భావించింది. 1999లో అమెరికా పారిపోయింది.
అప్పటి నుంచి అక్కడే తలదాచుకుంటూ ఉంది. 2004లో ఆమెపై సీబీఐ కేసు నమోదు అయింది. మోనికాను అప్పగించాలని 2010లోనే భారత్.. అమెరికాను విజ్ఞప్తి చేసింది. న్యాయపరమైన ప్రక్రియ పూర్తయ్యే సరికి ఇంతకాలం పట్టింది. అయితే, తనను ఇండియాకు అప్పగించవద్దని.. అక్కడికి తీసుకెళ్తే హింసిస్తారని అమెరికా కోర్టులో మోనికా పిటిషన్ వేసింది. ఆ పిటిషన్ను కోర్టు కొట్టివేసింది. అనంతరం యూఎస్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ మోనికాకు సరెండర్ వారెంట్ పంపింది.ఈ నేపథ్యంలోనే సీబీఐ అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు.

# ప్రియాంకను కలిసిన డీకే



న్యూఢిల్లీ: కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారంనాడు న్యూఢిల్లీలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ప్రియాంక గాంధీ ని కలుసుకున్నారు. కర్ణాటకలో సీఎం మార్పు అంశంపై కొద్దిరోజులుగా పార్టీలో రాజకీయాలు వేడెక్కుతున్న నేపథ్యంలో డీకే సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రియాంకతో సమావేశంపై డీకేను అడిగినప్పుడు 'ఇక్కడకు వచ్చాను' అంటూ క్లుప్తంగా సమాధానం ఇచ్చారు.
ఐదేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇటీవల తేల్చిచెప్పారు. డీకే, తాను కలిసి పనిచేస్తున్నామని, పార్టీ ఐక్యంగా ఉందని చెప్పారు. డీకే శివకుమార్ సైతం తనకు మరో దారి లేదని, అధిష్ఠానం నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని చెప్పారు. కాగా, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయానంతరం చెరో రెండున్నరేళ్ల సీఎంగా ఉండేందుకు ఆ ఇద్దరు నేతల మధ్య అవగాహన కుదిరిందనే ప్రచారం మొదట్నించి జరుగుతోంది. అయితే అలాంటిదేమీ లేదని ఇరువురూ బహిరంగంగా చెబుతున్నప్పటికీ పార్టీ వర్గాల్లో మాత్రం రొటేషనల్ చీఫ్ మినిస్టర్ ఒప్పందంపై ఎడతెగని చర్చ ఇప్పటికీ జరుగుతూనే ఉంది.
కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి రావడానికి డీకే శివకుమార్ కీలక భూమిక పోషించారు. అయితే డీకే సేవలను అధిష్ఠానం ప్రశంసిస్తూనే సిద్ధరామయ్యకు ముఖ్యమంత్రి పగ్గాలు అప్పగించింది. ఈ క్రమంలో సిద్ధరామయ్య రెండున్నరేళ్ల పాలన దగ్గర పడుతుండటంతో మళ్లీ సీఎం మార్పు అంశం వేడెక్కుతోంది.

# పొలిటికల్ రిటైర్మెంట్ తప్పదు

**రాజకీయాల నుంచి విరమణపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ: బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా(60) కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ విరమణ అనంతరం అనంతరం భవిష్యత్ ప్రణాళికపై ఆయన ఓ క్లారిటీ ఇచ్చారు. వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు ప్రకృతి వ్యవసాయంపై దృష్టిపెడతానని అన్నారాయన.
గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల సహకార సంఘాల మహిళలతో బుధవారం అహ్మదాబాద్లో జరిగిన 'సహకార్ సంవాద్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రిటైర్మెంట్ తర్వాత వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు, ప్రకృతి వ్యవసాయానికి సమయాన్ని కేటాయించాలని నిర్ణయించుకున్నా. రసాయన ఎరువులతో పండించే పంటలతో వివిధ ఆరోగ్య సమస్యలు వస్తాయి. ప్రకృతి వ్యవసాయం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. శరీరాన్ని వ్యాధులకు దూరంగా ఉంచడంతోపాటు వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతుంది అని అన్నారాయన.
సహకార శాఖ మంత్రిగా తన ప్రయాణం ఎంతో అద్భుతంగా ఉందని అమిత్ షా పేర్కొన్నారు. "హోంశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు ముఖ్యమైన శాఖ ఇచ్చారని అందరూ అన్నారు. కానీ, సహకారశాఖ మంత్రి బాధ్యతలు అప్పగించినప్పుడు మాత్రం.. హోంశాఖ కంటే పెద్ద శాఖ ఇచ్చారని నేను భావించా. ఎందుకంటే ఈ శాఖ దేశంలోని రైతులు, పేదలు, గ్రామాలు, పశు సంపద కోసం పనిచేస్తుంది" అని షా సంతోషంగా చెప్పారు. అయితే రిటైర్మెంట్ ఎప్పుడనేది మాత్రం ఆయన చెప్పలేదు.
సహకార శాఖ మంత్రిగా.. 2021లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సహకార మంత్రిత్వ శాఖకు అమిత్ షా తొలి మంత్రిగా నియమితులయ్యారు. సహకార్ సే సమృద్ధి అనే నినాదంతో ఈ శాఖ గ్రామీణ అభివృద్ధికి దోహదం చేస్తోంది. ఈ శాఖ ఏర్పాటుకు ముందు వ్యవసాయ శాఖ సహకార సంఘాల కార్యకలాపాలను చూసుకునేది.

**అమిత్ షా రాజకీయ ప్రస్థానం..**
1980లలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్లో స్వయం సేవకుడిగా ప్రవేశించారు. 1983లో ఏబీవీపీ (ఆర్ ఎస్ ఎస్ విద్యార్థి విభాగం)లో చేరారు. 1987లో భారతీయ జనతా పార్టీ లో చేరారు. యువజన విభాగమైన భారతీయ జనతా యువ మోర్చాలో కీలక పాత్ర పోషించారు. 1997లో గుజరాత్లోని సర్ఖేజ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా తొలిసారి గెలిచారు. గుజరాత్లో 2002-2010 మధ్య హోం, న్యాయ, ట్రాన్స్పోర్ట్, జైలు, నిషేధం వంటి పలు శాఖల మంత్రిగా పనిచేశారు.
నరేంద్ర మోదీతో షాకు బలమైన అనుబంధం ఉంది. గుజరాత్ రాజకీయాల్లో మోడీకి అత్యంత విశ్వసనీయుడిగా ఎదిగారు. మోదీ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఎదిగే దారిలో కీలక పాత్ర పోషించారు. 2014లో బాజేపీ జాతీయ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఆయన నాయకత్వంలో బీజేపీ అనేక రాష్ట్రాల్లో విజయం సాధించింది. 2014 %లో% 2019 లోక్సభ విజయాల్లో కీలక పాత్ర పోషించారు. యూపీలో 2019 ఎన్నికల్లో 303 సీట్లు గెలవడమూ(2014లో 71 సీట్లు) అమిత్ షా వ్యూహాత్మక నాయకత్వ ఫలితమే. 2019లో హోం మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆర్టికల్ 370 రద్దు, సిఏఏ వంటి కీలక నిర్ణయాల్లో కీలక భూమిక పోషించారు. 2021లో కేంద్రం కొత్తగా తెచ్చిన సహకార మంత్రిత్వ శాఖకు తొలి మంత్రిగా నియమితులయ్యారు.



## స్ట్రైకర్స్ మాకో రోబోటిక్ సిస్టమ్ ప్రారంభం

**ఇది ఖచ్చితమైన ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సల దిశగా ఒక పెద్ద ముందడుగు**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: వైద్య రంగంలో మరో ముందడుగుగా, అత్యాధునిక ఏఐ ఆధారిత స్ట్రైకర్ మాకో రోబోటిక్ సర్జరీ సిస్టమ్ను ప్రారంభించింది. ఇది తెలంగాణలో రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ శస్త్రచికిత్సలకు ఒక కొత్త దశను ప్రారంభించింది. ఈ సాంకేతికతను ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మరియు క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నాలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేర్ హాస్పిటల్స్ గ్రూప్ చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ నిఖిల్ మాథుర్, గ్రూప్ చీఫ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ ఆఫీసర్ శలభ్ డాంగ్, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్లు డాక్టర్ అశోక్ రాజు గొట్టెముక్కల, డాక్టర్ వాసుదేవ జువ్వాడి, డాక్టర్ జగన్ మోహన్ రెడ్డి, డాక్టర్ శరత్ బాబు, ఇతర సీనియర్ డాక్టర్లు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. మాకో రోబో కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలో మరింత ఖచ్చితత్వం మరియు ప్రతి రోగికి తగిన విధంగా చేయడానికి సహాయపడుతుంది. దీనివల్ల శస్త్రచికిత్స ఫలితాలు మెరుగవుతాయి, రోగులు త్వరగా కోలుకుంటారు.

ఈ కార్యక్రమం ద్వారా కేర్ హాస్పిటల్స్ అధునాతన సాంకేతికతను తీసుకురావడంలో, రోగుల అవసరాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడంలో తన నిబద్ధతను చూపుతోంది. ఈ ప్రారంభోత్సవంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ "తెలంగాణ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో అధునాతన ఏఐ ఆధారిత రోబోటిక్ సాంకేతికతను జోడించడం, తదుపరి తరం వైద్య సాంకేతికతను స్వీకరించడంలో మన రాష్ట్రం చేసిన ప్రగతిని సూచిస్తోంది. రోగులకి మెరుగైన ఫలితాలు అందించడంలో, మరియు వైద్యరంగంలో ఉన్నత ప్రమాణాలను స్థాపించడంలో కేర్ హాస్పిటల్స్ చేస్తున్న కృషిని నేను అభినందిస్తున్నాను" అని పేర్కొన్నారు.

ఇది రోగికి సరిపోయేలా ప్రణాళిక రూపొందించి, శస్త్రచికిత్స సమయంలో తక్షణ నిర్ణయాలు తీసుకుంటుంది. ఇది ముఖ్యంగా మొత్తం మోకాలి, పాక్షిక మోకాలి, తుంటి మార్పిడి శస్త్రచికిత్సలలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దీని వల్ల రోగులు త్వరగా కోలుకోవచ్చు, నొప్పి తక్కువగా ఉంటుంది, అలాగే మంచి దీర్ఘకాలిక ఫలితాలు అందుతాయి. ర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో పనిచేసే ఈ రోబోటిక్ శస్త్రచికిత్స సిస్టమ్ ముఖ్య లక్షణాలు ఇలా ఉన్నాయి.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకపోతే మండల్ -2 తరహాలో మరో ఉద్యమం డి. రాజారాం యాదవ్

- బీసీలకు 42% రిజర్వేషన్లు కేటాయించ కుండా స్థానిక సంస్థలు ఎన్నికలు ఎలా నిర్వహిస్తారో చూస్తాం- ఆర్. కృష్ణయ్య
- షెడ్యూల్ పేరుతో బిల్లులను ఢిల్లీకి పంపడం బీసీలను మోసం చేయడమే- వి.జి.ఆర్ నారగోని
- కోర్టులు జీవోలను కొట్టివేస్తే రాజ్యాంగ సవరణ కోసం కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్న వక్తలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తూ జీవో జారీ చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారామ్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశానికి రాజ్యసభ సభ్యుడు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ చైర్మన్ వి.జి.ఆర్ నారగోనితోపాటు రాజారాం యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజారామ్ యాదవ్ మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 (4), ఆర్టికల్ 16 (4) ప్రకారం ఏ వర్గాలకైతే సరైన ప్రాతినిధ్యం లేదని భావిస్తే.. కుల గణన లెక్కల ఆధారంగా వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని అన్నారు. ఇటీవల బీహార్ రాష్ట్ర ప్రభుత్వం కులగణన ద్వారా 63% రిజర్వేషన్లు ఇచ్చి, బీసీలకు లక్షకుపైగా ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఒకవేళ కోర్టులు కొట్టివేస్తే రాజ్యాంగ సవరణ కోసం కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తామని అన్నారు. బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అధికారం తమ చేతుల్లో ఉన్న.. కేంద్ర ప్రభుత్వంపైకి నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారని ఆయన విమర్శించారు. బీసీలను మోసం చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లితే మండల్-2 ఉద్యమం తప్పదని రాజారాం యాదవ్ ప్రభుత్వం హెచ్చరించారు.

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అధికారం ఆర్టికల్ 243 (డి) 243 (టి) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. 9వ షెడ్యూల్ పేరుతో కేంద్ర ప్రభుత్వం పైకి నెట్టి తప్పించుకోవాలని చూస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. ఎమ్మెల్యేలు ఎంపీ పదవులకు బీసీలను దూరం చేసిన ఆధిపత్య కుల పార్టీలు, స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులయ్యే అవకాశాలను కూడా అడ్డుకోవడం దుర్మార్గమని ఆరోపించారు. సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు అయ్యే అర్హత కూడా బీసీలకు లేదా?.. అని ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. స్థానిక సంస్థలు విద్యా ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వకుండా స్థానిక సంస్థలకు ఎన్నికలు ఎలా నిర్వహిస్తారు చూస్తామని హెచ్చరించారు. తక్షణమే రెండు జీవోలను జారీ చేసి స్థానిక సంస్థలు విద్యా ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆర్ కృష్ణయ్య ప్రభుత్వం డిమాండ్ చేశారు.



కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునేందుకు పార్టీలు సంఘాలు కులాలు కతీతంగా మరో పోరాటానికి సిద్ధం కావాలని ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. కామెడీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వకుండా ఎన్నికలకు వెళితే కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ చైర్మన్ విజిఆర్ నారగోని అన్నారు. ప్రభుత్వం దగ్గర కులగణన లెక్కలు ఉన్నందున కోర్టులు కొట్టి వేసే అవకాశం లేదని చెప్పారు. కోర్టులు కొట్టివేస్తాయన్న నెపంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకపోవడం కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వైఖరికి నిదర్శనమని ఆరోపించారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా మొండిగా ఎన్నికలకు వెళితే క్షేత్రస్థాయిలోనే కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన బుద్ధి చెబుతారని విజిఆర్ నారగోని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ హిందూ ఆజాది జాతీయ అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వరులు, బీసీ అడ్వకేట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు లోడంగి గోవర్ధన్ యాదవ్, తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ, బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు వాసుకే యాదవ్, గొర్ల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండెబోయిన అయోధ్య యాదవ్, బీసీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షుడు అంజి యాదవ్, శ్రీరామ్ యాదవ్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం నాన్చివేత ధోరణితో వ్యవహరిస్తుంది

- క్యాబినెట్‌లో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనివ్వాలి
- అఖిలపక్షంతో సీఎం ఢిల్లీకి వెళ్లే తేదీని ప్రకటించాలి
- బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక ఎన్నికల నిర్వహించాలి
- ఈనెల 11న బీసీ రిజర్వేషన్లపై బీసీ సంఘాల విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం నాన్చివేత ధోరణి అవలంబించకుండా రేపు జరిగే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో స్పష్టతనివ్వాలని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి సీఎం నేతృత్వంలో ఢిల్లీకి వెళ్లి అఖిలపక్ష తేదీని క్యాబినెట్ సమావేశంలోనే నిర్ణయించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికలపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు కొద్ది సమయమే ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం తమ చర్యల్ని వేగవంతం చేయవలసినటువంటి అవసరం ఉన్నదని, ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది జీవోల పేరుతో కాలయాపన చేయకుండా చట్టబద్ధమైన బీసీ రిజర్వేషన్లు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలకు ఉపక్రమించాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఇటీవల హైదరాబాద్ పర్యటనకు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కరిగే కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కేసి వేణుగోపాల సమక్షంలో బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని జరిగిన సమావేశాల్లో నిర్ణయం తీసుకున్నారని కానీ ఇందుకు విరుద్ధంగా ప్రతిరోజు మీడియాలో ఒకరోజు జీవో అని ఇంకొక రోజు పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని వస్తున్నందున తెలంగాణ రాష్ట్రంలోని బీసీలు గందరగోళానికి గురవుతున్న దృశ్య ఈ గందరగోళానికి తెరదించాలంటే రేపు జరిగే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతని ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు విషయంలో కాంగ్రెస్ బిజెపి రెండు పార్టీలు బాధ్యత తీసుకోవాలని బీసీల రిజర్వేషన్ల విషయంలో రాజకీయం చేయకుండా నిబద్ధతతో నిజాయితీతో వ్యవహరించి బీసీ రిజర్వేషన్ల పెంపుకు సహకరించాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడానికి ఈనెల 11వ తేదీన హైదరాబాదులో బిసి కుల సంఘాలతో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

# ప్రజా ప్రతినిధుల భవనాల నిర్మాణానికి నిధుల కేటాయింపు

- కృష్ణానదీ పరివాహక ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలకు అనుమతి
- అమరావతిలో భూసమీకరణకు అనుమతి
- విమానాశ్రయాల నిర్మాణాలకు నిధుల కేటాయింపు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన 27 వ ఇ-క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారధి మీడియాకు వివరించారు.

**పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ:**

అమరావతిలోని నేలపాడులో గౌరవ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు మరియు ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారుల కొరకు నిర్మాణంలో ఉన్న నివాస సముదాయం పనులు వేగవంతం కావాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. 18 భవనాలలో మొత్తం 432 నివాసాలతో (ప్రతి భవనం 12 అంతస్తులతో) కూడిన ఈ బహుళ అంతస్తుల సముదాయంలో మిగిలిన పనులు పూర్తి చేయడానికి రూ.524.70 కోట్ల నిధులను మంజూరు చేయడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పనులు లంసమ్ కాంట్రాక్ట్ విధానంలో చేపట్టబడతాయి మరియు రెండు సంవత్సరాల ఉంటుంది. ఇప్పటికే కమిషనర్ ఈ పనుల కొరకు టెండర్లను ఆహ్వానించి ఖరారు చేసేందుకు ధృవీకరించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.అమరావతి భూమి కేటాయింపు నిబంధనలు, 2017 మరియు అమరావతి భూమి కేటాయింపు నియంత్రణలు, 2017 ప్రకారం ప్రాంతంలో వివిధ సంస్థలకు భూమి కేటాయింపును సమీక్షించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

కృష్ణా నది పరీవాహక ప్రాంత వివిధ రీచ్ లలో మరియు ప్రకాశం బ్యారేజీ ముందు భాగంలో ఇసుక తొలగింపు పనికి రూ.286.20 కోట్ల పరిపాలనా ఆమోదానికి ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

ఈ పని లంప్ సమ్ కాంట్రాక్ట్ (శాతం టెండర్) పద్ధతి కింద టెండర్లు ఆహ్వానించడానికి, నీటి వనరుల శాఖ తరఫున కింది విభాగాల నుండి అవసరమైన అనుమతులకు లోబడి ఆమోదం లభించింది: టెండర్ ప్రక్రియను పర్యవేక్షించడానికి టెండర్ కమిటీ ఏర్పాటు, ముఖ్య ఇంజనీర్, కృష్ణా డెల్టా సిస్టమ్, విజయవాడ ద్వారా ప్రకాశం బ్యారేజీ ముందు భాగంలోని ఇసుక ప్రదేశాలను ఇసుక తొలగింపు పనికి అప్పగించడం, పరిశ్రమలు మరియు వాణిజ్య (ఖనిజాలు) శాఖ ద్వారా నీటి వనరుల శాఖకు బదులుగా అన్ని అవసరమైన అనుమతులు మరియు క్లియరెన్సును పొందడానికి అనుమతించడం, నీటి వనరుల శాఖ తరఫున ఇసుక తొలగింపు పనిని చేపట్టడానికి అనుమతించడం, మార్గదర్శకాలు, కొత్త ఇసుక విధాన మార్గదర్శకాలు, సుప్రీం కోర్టు మరియు ఇతర న్యాయస్థానాల ఆదేశాలు, పర్యావరణ, అటవీ వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలు మరియు నది సంరక్షణ చట్టం 1884 నిబంధనలకు అనుగుణంగా, ఇసుక తొలగింపు ద్వారా పొందిన ఇసుక పరిమాణాన్ని ధృవీకరించడానికి (జిల్లా స్థాయి స్టాండింగ్ కమిటీ) ద్వారా ఏజెన్సీకి చెల్లింపు చేయడం, మరియు నుండి స్థాపన మరియు నిర్వహణకు అనుమతి పొందడానికి మరియు ఇతర చట్టబద్ధమైన అనుమతులు మరియు అవసరమైన అనుమతులను పొందడానికి అధికారం ఇవ్వడం.

**నీటి వనరుల శాఖ:**

నీటి వనరుల శాఖలోని వివిధ చీఫ్ ఇంజనీర్ల అధీనంలో ఉన్న 71 పనులను కొనసాగించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పనులలో ఒప్పందం విలువలో 25% కంటే తక్కువ పని జరిగినవి లేదా ఇంకా ప్రారంభించబడనివి ఉన్నాయి. ఆర్థిక శాఖ గత సంవత్సరం సెప్టెంబర్ 27న జారీ చేసిన యు.ఓ. నోట్ నంబర్ 2569644లోని నాలుగవ పేరాలో పేర్కొన్న నిబంధనలకు సంబంధించిన ఈ పనులకు మినహాయింపు ఇచ్చేందుకు ఈ నిర్ణయం తోడ్పడుతుంది.

నెల్లూరు జిల్లా లింగసముద్రం మండలం రాళ్లపాడు గ్రామంలోని రాళ్లపాడు మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్ట్ కింద కుడి ప్రధాన కాలువ స్లూయిస్ల అత్యవసర మరమ్మతులకు రూ.22.50 లక్షల పరిపాలనా ఆమోదానికి మరియు నామినేషన్ ఆధారంగా పనిని అప్పగించడంలో తీసుకున్న చర్యలను ధృవీకరించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.ఈ ప్రతిపాదన 2024-25 ఆధారంగా 2701-03 మాధ్యమ సాగునీటి వాణిజ్య 195 రొల్లపాడు దశ-2 (వీఆర్ కోట) పునఃనిర్మాణం 11 రాష్ట్ర అభివృద్ధి పథకాలు 26 డ్యామ్ మరియు అనుబంధాలు 270 స్వల్ప పనులు / 272 నిర్వహణ ఖాతా కింద సిద్ధం చేయబడింది. అత్యవసరత కారణంగా, మరియు సాగుదశలో ఉన్న పంటలను రక్షించడం కోసం, నామినేషన్ పద్ధతిలో పనిని అప్పగించిన చర్యను కూడా మంత్రివర్గం ధృవీకరించింది. ఈ మరమ్మతుల వలన ప్రాజెక్ట్ కింద సాగునీటి సౌకర్యాలు మెరుగుపడి, రైతుల పంటలకు నీటి సరఫరా నిరంతరాయంగా కొనసాగుతుంది.

**పరిశ్రమలు మౌలిక సదుపాయాలు శాఖ:**

విమానాశ్రయాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్కు ప్రభుత్వ షార్ట్ ఫాల్ గ్యారెంటీ అందించేందుకు మరియు కుప్పం, దగదర్తి శ్రీకాకుళం మరియు అమరావతి విమానాశ్రయాల అభివృద్ధికి నిధుల కోసం, కుప్పం విమానాశ్రయానికి వైబిలిటీ గ్యాప్ ఫండింగ్ సపోర్ట్ కోసం మరియు యొక్క అత్యవసర పెండింగ్ బాధ్యతలను క్లియర్ చేయడానికి ఉద్దేశించిన రూ.1000 కోట్ల రుణాన్ని నుండి సమకూర్చేందుకు అనుమతించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

**సాధారణ పరిపాలన (రాజకీయ) శాఖ:**

1994 2వ చట్టం యొక్క సెక్షన్ 4ను సవరించి, శ్రీ టి. వీరాంజినేయులు, లేట్ చంద్రయ్యకు జూనియర్ అసిస్టెంట్గా ప్రభుత్వ ఉద్యోగం కల్పించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.గుండ్లపాడు గ్రామం, వెల్దుర్తి మండలం, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గానికి చెందిన శ్రీ తోట వీరాంజినేయులు (తండ్రి: స్వర్గీయ తోట చంద్రయ్య)కు జూనియర్ అసిస్టెంట్గా ప్రభుత్వ ఉద్యోగం కల్పించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. వీరి తండ్రి తే.13.01.2022న రాజకీయ కారణాలతో బహిరంగ ప్రదేశంలో తీవ్ర హింసాత్మక దాడిలో మరణించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ నివేదిక ప్రకారం, మరణించిన తోట చంద్రయ్య తండ్రి చెన్నయ్య, వారు (పెరిక) సమాజానికి చెందినవారు, కుటుంబంలో భార్య, ఒక కుమారుడు మరియు ఒక కుమార్తె ఉన్నారు. వారి వార్షిక ఆదాయం రూ.80,000/- మాత్రమే, వారి వద్ద రేషన్ కార్డు ఉంది. గొట్టిపాలిలో/గుండ్లపాడు గ్రామం, వెల్దుర్తి మండలంలోని సర్వే నెం.73లో 4.09 ఎకరాల మెట్ట భూమి కలిగి ఉన్నారు. వారు వ్యవసాయ ఆదాయంపై జీవనోపాధి పొందుతూ, గుండ్లపాడు గ్రామం, వెల్దుర్తి మండలం, పల్నాడు జిల్లాలో స్వంత ఇంట్లో నివసిస్తున్నారు.అభ్యర్థికి ఉద్యోగం కల్పించడానికి మరియు మరణించిన వ్యక్తి భార్యకు ఆర్థిక సహాయం మంజూరు చేయడానికి గురజాల మరియు వెల్దుర్తి మండలం తహసీల్దార్ సిఫార్సు చేశారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి లేకపోవడంతో, తండ్రి మరణానంతరం కుటుంబం చాలా పేదరికంలో ఉంది. కాబట్టి ఆంధ్ర ప్రదేశ్ (పబ్లిక్ సర్వీసెస్కు నియామకాల నియంత్రణ క్రమబద్ధీకరణ) చట్టం, 1994 లోని 2వ చట్టం యొక్క సెక్షన్ 4కు సవరణ చేసి, పేర్కొన్న విధానాలను అనుసరించి అభ్యర్థిని జూనియర్ అసిస్టెంట్గా తగిన శాఖలో నియమించాలని మరియు పల్నాడు జిల్లా కలెక్టర్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ను ఆదేశించాలని రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయించింది.

12.06.2025 ద్వారా జారీ చేసిన ఆదేశాలను ధృవీకరించడానికి, వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ యొక్క గ్లోబల్ సెంటర్ ఫర్ ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ నెట్వర్క్ కింద వ్యూహాత్మక సహకారంతో అమరావతిలో "వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ సైబర్ రెసిలియన్స్" స్థాపనకు సంబంధించిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. మొత్తం మూడు సంవత్సరాల పాటు ఈ కేంద్ర నిర్వహణకు అంచనా బడ్జెట్ రూ.36.00 కోట్లు.

**పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ:**

జల్ జీవన్ మిషన్ కింద రాష్ట్ర మ్యాచింగ్ షేర్ కోసం అవసరమైన రూ.10,000 కోట్లకు ప్రభుత్వ రంగ షెడ్యూల్డ్ బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల నుండి రుణాల ద్వారా నిధుల సమీకరణ కోసం కంపెనీల చట్టం, 2013 కింద స్వయంప్రతిపత్తి గల సంస్థగా "ఆంధ్రప్రదేశ్ జల్ జీవన్ వాటర్ సప్లై కార్పొరేషన్" స్థాపించడానికి ఆమోదం ఇచ్చే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.ఈ నిర్ణయం వల్ల 1) ప్రతి గ్రామీణ గృహాలకు, మరియు పరిశ్రమలకు 55 (లీటర్ ప్రతి వ్యక్తి ప్రతి రోజు) చొప్పున స్వచ్ఛమైన త్రాగునీటి లభ్యత, 2) ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రమైన స్థితి మరియు జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, మరియు 3) అదనపు ఉపాధిని సృష్టించడం ద్వారా కొత్త పరిశ్రమలను స్థాపించడానికి అవకాశాల కల్పన కలగనుంది.

**రవాణా భవనాల శాఖ:**

ఆంధ్ర ప్రదేశ్ మోటార్ వాహనాల పన్ను చట్టం, 1963కు చెందిన ఐదవ షెడ్యూల్లోని క్రమ సంఖ్య సవరిస్తూ, ఆంధ్ర ప్రదేశ్ మోటార్ వాహనాల పన్ను (సవరణ) బిల్లు, 2025 స్థానంలో ఆర్డినెన్స్ ప్రకటించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ సవరణ ద్వారా రవాణా వాహనాలు - వాణిజ్య ప్రయోజనం కోసం ఉపయోగించే సరుకుల రవాణా వాహనాలు, ట్రాక్టర్లు మరియు ట్రైలర్లపై (3000 కిలోల లాడెన్ బరువు కంటే తక్కువగల 3-చక్రాల సరుకుల రవాణా వాహనాలు మినహా) "గ్రీన్ ట్యాక్స్" రేటును తగ్గిస్తూ, ఈ వాహనాలు చెల్లించే త్రైమాసిక పన్నుపై ఆధారపడటం కాకుండా కొత్త పన్ను రేట్లను రూ.1,500 మరియు రూ.3,000/- గా నిర్ధారించారు. ఈ నిర్ణయం ద్వారా 9,56,429 మందికి లబ్ధి చేకూరనుంది.కాలం చెల్లిన వాహనాల సంఖ్యను తగ్గించడానికి గ్రీన్ ట్యాక్స్ పెంచే అవకాశం కేంద్రం ఇవ్వగా గత ప్రభుత్వం గ్రీన్ ట్యాక్స్ను భారీగా పెంచింది. గతంలో ఏడేళ్లు దాటిన సరకు, ప్రజా రవాణా వాహనాలకు ఏడాదికి రూ.200 ఫీజు ఉండేది. కానీ గత ప్రభుత్వం దానిని మార్చి ఎక్కువ పన్నులు వేసింది. 7-10 ఏళ్ల వాహనాలకు సగం త్రైమాసిక పన్ను, 10-12 ఏళ్ల వాహనాలకు ఒక త్రైమాసిక పన్ను, 12 ఏళ్లు దాటిన వాహనాలకు రెండు త్రైమాసికాల పన్నులు వసూలు చేసే విధానాన్ని 2022 జనవరి 1 నుంచి అమలు చేశారు. దీనివల్ల వాహనదారులపై చాలా భారం పడింది. లారీ యజమానులు చాలా ఇబ్బంది పడ్డారు. గత విధానంలో ఏడాదికి రూ.20 వేల వరకు ఉన్న పన్నును ఇప్పుడు రూ.1,500 నుంచి రూ.3 వేలకు తగ్గించారు. ఈ నిర్ణయం ద్వారా 9,56,429 మందికి లబ్ధి చేకూరనుంది.

**కార్మిక,కర్మాగారాలు,బాయిలర్లు బీమావైద్య సేవల శాఖ:**

కార్మిక సంస్కరణలలో భాగంగా వినిమయ భారాన్ని తగ్గించడం మరియు డీ రెగ్యులేషన్ చేయడం కోసం, క్యాబినెట్ వారి చీ.198/2025, స%:04.06.2025 ద్వారా ఇప్పటికే ఆమోదించిన విధంగా షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టం, 1988 లోని సెక్షన్ 23కి సవరణ మరియు 73వ సెక్షన్కు సవరణను కలిపి "ది ఆంధ్ర ప్రదేశ్ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్స్ (అమెండ్మెంట్) బిల్లు, 2025" ద్వారా చేసే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

**సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ శాఖ:**

అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ అనే ప్రభుత్వ కంపెనీని ఏర్పాటు చేసే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 2025 జూన్ 30న జరిగిన అమరావతి క్వాంటమ్ వ్యాలీ వర్క్షాప్లో ప్రతిపాదించిన విజన్ను సాకారం చేయడంలో కీలకమైన మైలురాయిగా నిలువనుంది. ఆంధ్ర రాష్ట్రాన్ని క్వాంటం వ్యాలీగా తీర్చిదిద్దేందుకు దేశ విదేశాలకు చెందిన క్వాంటమ్ దిగ్గజ కంపెనీల ప్రతినిధులు, శాస్త్రవేత్తలు, మేధావులతో ఆ సదస్సులో డిక్లరేషన్ ను ఇవ్వడం జరిగినది. ఈ సదస్సులో క్వాంటమ్ వ్యాలీ దిశానిర్దేశం చేస్తూ కార్యాచరణ ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించడం జరిగినది. త్వరలో ప్రపంచ క్వాంటమ్ కంప్యూటింగ్ సంస్థలను భౌతిక క్వాంటమ్ హార్డ్వేర్ను స్థాపించి, విశ్వవిద్యాలయాలు, స్టార్టప్లు మరియు పరిశోధన సంస్థలతో సహకారంతో నిర్వహించడానికి ఆహ్వానిస్తుంది. దీనిలో ద్వారా రాష్ట్రంలో యువతకు పలు ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నాయి.అమరావతిలో 50 ఎకరాల్లో ఏర్పాటు కానున్న క్యాంటమ్ వ్యాలీకి రూ. 4 వేల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ అంచనా. జనవరి 1, 2026 న అమరావతిలో క్యాంటమ్ సిస్టం ను సౌత్ ఏషియాలోనే మొదటిగా ఏర్పాటు చేయనున్నారు.ఈ నిర్ణయం ద్వారా అమరావతిని ప్రపంచ క్వాంటమ్ హబ్గా స్థాపించడం, అత్యాధునిక పరిశోధన, ప్రతిభ మరియు పెట్టుబడులను ఆకర్షించడం, 2) పరిశోధన మరియు ఆవిష్కరణలకు ప్రోత్సాహం, భారతదేశంలోని విశ్వవిద్యాలయాలు మరియు స్టార్టప్లు ప్రపంచ స్థాయి క్వాంటమ్ మౌలిక సదుపాయాలను పొందగలుగుతాయి, స్వదేశీ సాంకేతికతలు మరియు మేధో సంపత్తి అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది, 3) నైపుణ్యం మరియు ఉపాధి - వేలాది మంది విద్యార్థులు, పరిశోధకులు మరియు నిపుణులు కొత్త అభ్యాస మరియు ఉద్యోగ అవకాశాల ప్రయోజనం పొందుతారు, మరియు 4) పారిశ్రామిక రంగంలో పెట్టుబడులను ప్రోత్సాహించడం - క్వాంటమ్ సాంకేతికత ఫార్మాస్యూటికల్స్, పదార్థాలు, వ్యవసాయం, లాజిస్టిక్స్ మరియు సైబర్ సెక్యూరిటీ వంటి రంగాలను విప్లవాత్మకంగా మార్చే సామర్థ్యం కలిగి ఉంది, ఆంధ్రప్రదేశ్ను క్వాంటమ్-ఆధారిత ఆవిష్కరణలో ఆంధ్రప్రదేశ్ ప్రపంచానికి మార్గదర్శకంగా మారనుంది.

**పరిశ్రమలు వ్యాణిజ్య శాఖ:**

అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి ప్రాంతంలో ప్రతిపాదిత బల్క్ డ్రగ్ పార్క్ సరిహద్దును మార్చడానికి, ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ స్థాపనకు కేటాయించిన భూముల తరలింపుకు పరిహారంగా అదనంగా 790 ఎకరాల భూములను సేకరించడానికి, మొత్తం 2001.80 ఎకరాల భూములను బల్క్ డ్రగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్కు బదిలీ చేయడానికి, స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ ఫీజుకు మినహాయింపు ఇవ్వడానికి, ద్వారా లే-అవుట్ ఆమోదం ఛార్జీలు మరియు భూమి వినియోగ ఛార్జీలకు మినహాయింపు ఇవ్వడానికి, మరియు ద్వారా భూమి లీజు అద్దె మరియు ఇతర యుటిలిటీ ఛార్జీలను, రాష్ట్రం భారత ప్రభుత్వానికి సమర్పించిన ప్రతిపాదన ప్రకారం అమలు చేయడానికి మరియు ప్రతిపాదిత బల్క్ డ్రగ్ పార్క్లో స్థాపించిన యూనిట్లకు ప్రస్తుత విధానాల ప్రకారం ప్రోత్సాహకాలను విస్తరించడానికి, భారత ప్రభుత్వం యొక్క బల్క్ డ్రగ్ పార్క్ ప్రమోషన్ పథకం మార్గదర్శకాలకు అనుగుణంగా మరియు రాష్ట్రం భారత ప్రభుత్వానికి నివేదించిన ప్రతిపాదన ప్రకారం ఆమోదం ఇచ్చే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025-30 కాలానికి స్పేస్ రంగ అభివృద్ధి కోసం రూపొందించిన ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0కు పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ విధానం రాష్ట్రాన్ని భారతదేశంలో స్పేస్ రంగానికి ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయడాన్ని లక్ష్యంగా చేసుకుంది. దీనిలో భాగంగా స్పేస్ టెక్నాలజీ, ఉపగ్రహ అభివృద్ధి, పరిశోధన, వాణిజ్య స్పేస్ కార్యకలాపాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చింది.



పాలసీ ప్రకారం, స్టార్టప్స్, ప్రైవేట్ సంస్థలు, విద్యా సంస్థలు స్పేస్ రంగంలో భాగస్వామ్యం కావడానికి ప్రోత్సాహం లభిస్తుంది. రాష్ట్రంలో స్పేస్ పార్కులు, లాంచ్ప్యాడ్లు, గ్రౌండ్ స్టేషన్లు, కేంద్రాల నిర్మాణం ద్వారా అవసరమైన మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయనున్నాయి. అలాగే, ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ పాటు దేశీయ, అంతర్జాతీయ ప్రైవేట్ స్పేస్ సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పడతాయి. టెక్నాలజీ ట్రాన్స్ఫర్, నూతన పరిశోధనలకు ప్రోత్సాహం కల్పించనుంది. పెట్టుబడులను ఆకర్షించేందుకు సబ్సిడీలు, సులభమైన వ్యాపార విధానాల కోసం చర్యలు తీసుకుంటారు. విద్యారంగంలో అంతరిక్ష పరిశోధన పై శిక్షణా మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తారు.

**పరిశ్రమలు వ్యాణిజ్య శాఖ:**

నెల్లూరు జిల్లాలో పెట్రోలియం రిఫైనరీ పెట్రోకెమికల్ కాంప్లెక్స్ ప్రాజెక్ట్, ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ ఇంటిగ్రేటెడ్ సోలార్ సెల్ మాన్యుఫాక్చరింగ్ ప్రాజెక్ట్, రామయ్యపట్నం పోర్ట్ రెండవ దశ మరియు సంబంధిత లాజిస్టిక్స్ మరియు పారిశ్రామిక టౌన్షిప్ ప్రాజెక్టుల కోసం భూమి సేకరణ ప్రక్రియను పూర్తి చేయడానికి రెండు సంవత్సరాల కాలానికి కందుకూరు కావలిలో ఒక స్పెషల్ కలెక్టర్ యూనిట్ మరియు 5 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

**పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ:**

క్యాపిటల్ సిటీ స్థాపనకై అవసరమైన భూములను సేకరించడం వలన జీవనోపాధిని కోల్పోయిన కుటుంబాల ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, తొలుత నిరుపేద పించను ప్రయోజనాన్ని పొంది తదుపరి ఆదాయ పరిమితులు మరియు ఆరు-దశల ధ్రువీకరణ విధానం కారణంగా నిరాకరించబడిన 1575 కుటుంబాలను ప్రత్యేక కేసుగా పరిగణిస్తూ వారికి నిరుపేద పింఛను ప్రయోజనాన్ని విస్తరించడానికి కమిషనర్కు అధికారం ఇచ్చేందుకు పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

**వ్యవసాయ సహకార శాఖ:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య లిమిటెడ్ (ఇప్పటికే పొందిన రూ.6700.00 కోట్ల రుణంతో పాటు) రూ.1000.00 కోట్ల అదనపు రుణాన్ని మంజూరు చేయడానికి, జాతీయ సహకార అభివృద్ధి సంస్థ నుండి క్రెడిట్ పొందేందుకై ప్రభుత్వ హామీని పొడిగిస్తూ మరియు 2024-25 రబీ కార్యకలాపాల వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను (పెండింగ్లో ఉన్న రైతు బకాయిల కోసం) తీర్చడానికి మరియు వాటా మూలధనాన్ని 10 కోట్ల నుండి 20 కోట్లకు పెంచడానికి ఇంటర్-కార్పొరేట్ లోన్గా విజయవాడలోని స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ బదిలీ చేయడానికి నం.25, వ్యవసాయ కోఆపరేటివ్ విభాగం, తేదీ:04.07.2025 ద్వారా జారీ చేయబడిన ఉత్తర్వులను ఆమోదించడానికి వ్యవసాయ మరియు సహకార శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

కోకో రైతులకు సరసమైన ప్రోత్సాహక ధరలను అందించడానికి, వారి ఆర్థిక ప్రగతికి మద్దత్తునివ్వడానికి, రాష్ట్రంలో కోకో సాగును స్థిరీకరించేందుకు మరియు నష్టాలతో అమ్ముకోకుండా రైతులను రక్షించడానికి ప్రభుత్వ మద్దతు ధరగా కిలోకు రూ. 50/- చొప్పున రూ. 14.884 కోట్లు మంజూరు చేయడానికి మరియు ప్రస్తుత సీజన్లో నిర్దేశించిన అమ్ముడుపోని 2976.76 మెట్రిక్ టన్నుల కోకో గింజలను ప్రామాణిక ఆపరేటింగ్ విధానంతో సేకరించేందుకు వ్యవసాయ మరియు సహకార శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

ప్రస్తుత సీజన్లో మామిడి రైతులకు లాభదాయక ధరలు అందించి, వారి ఆర్థిక ప్రగతికి మద్దత్తునివ్వడానికి మరియు మునుపటి చిత్తూరు జిల్లాలో మామిడి సాగును కొనసాగించేలా చేయడానికి, అలాగే రైతులను కష్టాల అమ్మకాల నుండి రక్షించడానికి, ప్రస్తుత సీజన్లో 6.50 లక్షల మెట్రిక్ టన్నుల తోతాపూరి మామిడిని సేకరించడానికి రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ప్రభుత్వం నిర్ణీత ప్రమాణ నిర్వహణ విధానం ప్రకారం కిలోకు రూ. 4/- చొప్పున ప్రభుత్వ మద్దతు ధరగా మొత్తం రూ.260.00 కోట్లను మంజూరు చేసింది.

## 42 శాతం రిజర్వేషన్లు కేటాయించండి

- స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించండి
- పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు జన అధికార సమితి విజ్ఞప్తి
- దేశంలో వివిధ రాష్ట్రాల్లో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలవుతున్న తీరు గురించి వివరించిన చేరాల నారాయణ
- మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి రిజర్వేషన్లు అమలు చేసిన తీరు గురించి వివరణ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జన అధికార సమితి ఆధ్వర్యంలో బొమ్మ మహేష్ గౌడ్, ప్రెసిడెంట్, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ- తెలంగాణ చేరాల నారాయణ అధ్యక్షతన గాంధిభవన్ లో కలవటం జరిగింది. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీ ఇచ్చిన హామీ మేరకు అమలు చేయాల్సిన 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన దేశవ్యాప్తంగా మా దృష్టికి వచ్చిన కొన్ని అతి ముఖ్యమైన విషయాలను చర్చించడం, సూచించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా మహేష్ కుమార్ గౌడ్ సారధ్యంలో బీసీల రాజ్యాధికారం దిశగా కార్యాచరణ చేపట్టడం చాలా సంతోషదాయకం. అందుకు అన్ని బీసీ కులాల తరపున అభినందనలు తెలియ జేస్తూనే సబ్బండ వర్గాల ప్రజల ఆశలను సమర్థవంతంగా నెరవేరుస్తారని ఆశిస్తున్నాం. స్థానిక ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 2018 అసెంబ్లీ ఎన్నికల హామీ మేరకు బీసీలకు 42 శాతం సీట్ల రిజర్వేషన్ అమలు ప్రక్రియ లో జరుగుతున్న జాప్యం గురించి వాటి అమలు విషయంలో ముందు ముందు ఎదురు కాబోయే న్యాయపరమైన, సామాజిక పరమైన సమస్యలు వాటి పరిష్కారాల మీద చర్చించడం జరిగింది. న్యాయ పరమైన అంశాలలో ఎన్నికలను వాయిదా వేయటం కాకుండా బీసీల మనోభావాలను పరిగణలోకి తీసుకొని సమస్య పరిష్కారానికి వివిధ సంఘాలు, మేధావులతో మేధోమదనం రిజర్వేషన్ల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరడం జరిగింది. ఇదే విషయంలో మధ్య ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆ రాష్ట్రంలో బీసీలకు సంబంధించిన రిజర్వేషన్లను 14 శాతం నుంచి 35 శాతానికి పెంచి అమలు పరచిన విధానాన్ని వివరించడమే కాకుండా అక్కడి ప్రస్తుత ప్రిన్సిపల్ సెక్రెటరీ అధికారి, మన తెలంగాణ ముద్దు బిడ్డ పరికిపండ్ల నరహరి ఐ.ఏ.ఎస్. మధ్యప్రదేశ్ లో బీసీలకు అమలు చేసిన రిజర్వేషన్ నివేదిక ప్రతిపాదన లేఖను కూడా సమర్పించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా స్థానిక సంస్థలను ఒక్కొక్క దానిని ఒక్కొక్క యూనిట్ గా పరిగణిస్తూ, ఆయా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా రిజర్వేషన్లను అమలు పరిస్తే అన్ని వర్గాలప్రజలకు సమన్యాయం చేసినవారవుతారనే ఉద్దేశంతో చర్చలు జరిగాయి.మధ్యప్రదేశ్ రాష్ట్రం లో అమలుపరచిన విధానం ఒక ఉదాహరణ మాత్రమే.. ఇందులో భాగంగా వివిధ రాష్ట్రాలలో అమలు అవుతున్న రిజర్వేషన్లు, అక్కడి స్థానిక పరిస్థితుల గురించి తెలుసుకోవడమే కాకుండా పలు రాష్ట్రాల్లో అమలు చేసున్న రిజర్వేషన్ల గురించి కూలంకషంగా చర్చించుకోవడం జరిగింది. ఇక్కడి రాజకీయ నేపథ్యాన్ని అనుసరించి సమస్య పరిష్కరించే దిశగా ఆలోచించడానికి ఇతర రాష్ట్రాలలో బీసీ రిజర్వేషన్ల అమలుతీరును అధ్యయనం చేసి బీసీలకు 42 శాతాన్ని కెటాయిస్తూ ఎన్నికలు నిర్వహించాలని కోరాం. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జన అధికార సమితి అధ్యక్షులు చేరాల నారాయణతో పాటు ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, కార్యదర్శి పరికిపండ్ల సుమంత్, ట్రెజరర్ కీర్తి నాగార్జున ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## విజయవాడ సమాచార పౌర సంబంధాలు

### డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి. రత్నాకర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: విజయవాడలోని పత్రిక సమాచార కార్యాలయ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్గా శ్రీ పి రత్నాకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ మరియు ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియాకు(పిఆర్జిఐ) డిప్యూటీ ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్గా కూడా ఆయన అదనపు బాధ్యతలు నిర్వహిస్తారు.ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ (ఐఐఎస్) సీనియర్ అధికారి అయిన రత్నాకర్ పిఐబిలో బాధ్యతలు స్వీకరించడానికి ముందు విజయవాడలోని సిబిసి ప్రాంతీయ కార్యాలయంలో డైరెక్టర్గా విధులు నిర్వర్తించారు. ఆంధ్రప్రదేశ్లోని కేంద్ర సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన వివిధ క్షేత్ర ప్రచార విభాగాలు మరియు వార్తా విభాగాలలో పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. తన సర్వీసులో విజయవాడలోని దూరదర్శన్ న్యూస్ ప్రాంతీయ వార్తల విభాగం, హైదరాబాద్ పిఐబి మరియు కడపలో ఫీల్డ్ పబ్లిసిటీ డైరెక్టరేట్ అధిపతిగా కూడా పనిచేశారు.రాష్ట్రంలోని పిఆర్జిఐకి సంబంధించిన కేంద్ర ప్రభుత్వ సంస్థల ప్రచార కార్యకలాపాలు, క్షేత్ర ప్రచార కార్యకలాపాలు మరియు ప్రింట్ మీడియా సంస్థలకు సంబంధించిన వివిధ కార్యకలాపాలను తన కొత్త హోదాలో సమన్వయం చేస్తానని రత్నాకర్ తెలియజేశారు .

# సింహాచల క్షేత్ర గిరి ప్రదర్శన

## సర్వమత సమానత్వంగా సాగిన శ్రీవారి రథం



**సింహాచలం తొలి పావంచల దగ్గర గిరి ప్రదక్షిణ రథాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విశాఖ వెస్ట్ ఎమ్మెల్యే గణబాబు, విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడులతో కలిసి దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త అశోక్ గజపతిరాజు జెండా ఊపి బుధవారం ప్రారంభించారు. స్వామి వారి రథం కొండ చుట్టూ 32 కిలో మీటర్ల దూరం ప్రయాణించి మళ్లీ తొలి పావంచల వద్దకు చేరుకుంది. మార్గ మధ్యలో భక్తుల పూజలు అందుకుంటూ రథం ముందుకు సాగుతుంది.**



సింహాచలంలోని గిరి ప్రదక్షిణ లో భాగంగా లక్షలాదిగా తరలివచ్చిన భక్త జనంతో అప్పన్న స్వామి తొలి పావంచా వద్ద భారీ రద్దీ నెలకొంది. గిరి ప్రదక్షిణ వల్ల భూ ప్రదక్షిణ చేసిన పుణ్యం దక్కుతుందని తెలిపారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించామని.. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. దేవస్థానం, జీవీఎంసీ, పోలీస్ తదితర అన్ని శాఖల సమన్వయంతో ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా గిరి ప్రదక్షిణ విజయవంతం చేస్తామని చెప్పారు. దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వేంద్ర త్రినాథరావు, కార్పొరేటర్ పి.వి.నరసింహం తదితరులు పాల్గొన్నారు

### పోలీసులు విఫలం

రద్దీ నియంత్రణలో పోలీసులు విఫలమయ్యారంటూ పలువురు భక్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు. నిజానికి గిరిప్రదర్శణకు పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని తెలిసినప్పటికీ అధికారులు, పోలీసులు సరైన సదుపాయాలు కల్పించడంలో విఫలమయ్యారనే ఆరోపణలు వినవస్తున్నాయి. పెద్ద ఎత్తున పోలీసులను మోహరించినప్పటికీ ముందస్తు ప్లానింగ్ లేకపోవడంతో రద్దీ నియంత్రణ విషయంలో పోలీసు సిబ్బంది అవస్థలు ఎదుర్కొంటున్నారు. భక్తుల నియంత్రణ సాధ్యం కాకపోవడంతో తొలి పావంచా వద్ద భక్తులు ఎదురెదురుగా రావడంతో తోపులాటలు చోటుచేసుకుంటున్నాయి.

### ట్రాఫిక్ నియంత్రణ

సింహగిరి ఘాట్ రోడ్డు వద్ద పెద్ద ఎత్తున భక్తులు చేరుకోవడంతో పాటు బస్సులు దిగిన భక్తులు తొలి పావంచా వెనుక ప్రాంతంలో ఉన్న ఇరుకైన సందు నుంచి ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు. తక్షణమే తొలి పావంచా వద్ద పోలీసు రోప్ పార్టీలను ఏర్పాటు చేసి రద్దీని నియంత్రించాలని భక్తులు కోరుతున్నారు. లేకపోతే ప్రమాదం జరిగే అవకాశం ఉందని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వేపగుంట కూడలిలో వాహనాల రద్దీ నెలకొంది. ట్రాఫిక్ నియంత్రణను అధికారులు పట్టించుకోపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. గంటల తరబడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ఎటువెళ్లాలో తెలియక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వేపగుంట నుంచి నాయుడుతోట, చేములపల్లితో పాటు పెందుర్తి రోడ్డులో కృష్ణరాయపురం వరకు వాహనాలు నిలిచిపోవడంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది.

సింహగిరి ఘాట్ రోడ్డు వద్ద పోలీసుల నియంత్రణ లేకపోవడంతో బస్సులు దిగిన భక్తులు తొలి పావంచా వెనుక ప్రాంతంలో ఉన్న ఇరుకైన సందు నుంచి ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు. తక్షణమే తొలి పావంచా వద్ద పోలీసు రోప్ పార్టీలను ఏర్పాటు చేసి రద్దీని నియంత్రించాలని భక్తులు కోరుతున్నారు.

గిరి ప్రదక్షణలో పాల్గొనే భక్తులు కొండ దిగువన తొలి పావనించే వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రదక్షిణ ప్రారంభిస్తారు. అందుకోసం భక్తుల సౌకర్యార్థం భారీ రేకు షెడ్ల తాత్కాలిక నిర్మాణాలు చేస్తూ ఉన్నారు. గిరి ప్రదక్షిణ కోసం దేవస్థానం, అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. గిరి ప్రదక్షిణ వేళ.. ఎక్కడి కక్కడ భక్తుల కోసం విశ్రాంతి షెడ్లు, మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేసారు.

### కూలిన భారీ రేకుల షెడ్డు

తొలి పావంచా వద్ద భక్తుల విశ్రాంతి కోసం ఏర్పాటు చేసిన భారీ రేకుల షెడ్డు ఒక్కసారిగా కూలిపోయింది. షెడ్డు పునాదుల్లో కాంక్రీట్ వేయకపోవడం, బరువు ఎక్కువగా ఉండటంతో ఈ షెడ్డు ఒక్కసారిగా భారీ శబ్దంతో కూలిపోయింది. దీంతో ఒక్కసారిగా ఆంధ్రలో తీవ్ర కలవడం నింపింది. అదృష్టం వశాత్తు షెడ్డు కింద ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అయితే ఈ ప్రమాదంపై భక్తులు ఆందోళన చెందుతున్నారు. గత ఏడాదికి మించి భారీ ఏర్పాట్లు చేస్తున్నామని చెబుతున్న అధికారులు.. తాత్కాలిక షెడ్ల నిర్మాణం సరిగ్గా నిర్వహించలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ ఈ ఘటనపై సీరియస్ అయ్యారు. తాత్కాలిక నిలుపువేసేలా ఆదేశించాలనే కలెక్టర్ కు సిపి బాగ్చి సూచించారు. దీంతో కూలిపోయిన నిర్మాణాలను తొలగిస్తున్నట్లు త్రినాధ రావు ఆలయ ఈవో తెలిపారు.



### ఏర్పాట్లు అంతంత మాత్రమే

ఇటీవల చందనోత్సవం సమయంలో జరిగిన ప్రమాదంలో ఏడుగురు భక్తులు మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. దీంతో అప్పుడు.. అధికారుల తీరుపై విమర్శలు వినిపించాయి. ఇది మరువక ముందే.. గిరి ప్రదక్షిణ సమయంలో ఇలా జరగడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఇలాంటి ఉత్సవాలకు కనీస భద్రతా ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. లక్షలాది మంది ప్రజలు పాల్గొనే గిరి ప్రదక్షిణలో ఇటువంటి సౌకర్యాల నిర్మాణంలో నిర్లక్ష్యం ఏంటని ప్రశ్నిస్తున్నారు. రేకు షెడ్డు నిర్మాణాలు ప్రత్యామ్నాయల పై దృష్టి పెట్టారు అధికారులు. గతంలో గోడ కూలిన ఘటనలో ఏడుగురు భక్తులు ప్రణాళిక కోల్పోయిన నేపథ్యంలో.. అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎలక్ట్రికల్ ఫైర్ తో పాటు మిగతా అన్ని శాఖల నుంచి ఎన్వోసీల పొందిన తర్వాతే ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నామన్నారు కలెక్టర్ హరేంద్ర ప్రసాద్.

**ఎం.ఎస్. రావు**
**ప్రత్యేక ప్రతినిధి – విశాఖపట్నం**









# గిల్.. లార్డ్స్‌లోనూ జిగేల్ అంటే..!



ఇంటర్నెట్ డెస్క్: రోహిత్ శర్మ విరాట్ కోహ్లీ టీమ్ఇండియా ఇంగ్లాండ్ సిరీస్‌కు ముందు సుదీర్ఘ ఫార్మాట్‌కు తమ రిటైర్మెంట్‌ను ప్రకటించారు. దీంతో శుభ్‌మన్ గిల్ టీమ్ఇండియా టెస్ట్ పగ్గాలు అందుకున్నాడు. కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత గిల్ అద్భుతంగా రాణిస్తున్నాడు. లీడ్స్‌లోని హెడింగ్లీ వేదికగా జరిగిన మొదటి మ్యాచ్‌లోనే సెంచరీతో ఆకట్టుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 147, రెండో ఇన్నింగ్స్‌లో 8 రన్స్ చేశాడు. ఇక బర్మింగ్ హామ్‌లోని ఎడ్జ్ బాస్టన్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. మొదటి ఇన్నింగ్స్‌లో ఏకంగా డబుల్ సెంచరీతో విరుచుకుపడ్డాడు. క్రీజులో ఎంతో ఓపికగా బంతులను ఎదుర్కొన్నాడు. 387 బాల్స్‌లో 269 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో పరిస్థితులకు అనుగుణంగా చాలా వేగంగా పరుగులు రాబట్టాడు. 162 బంతులు ఎదుర్కొని 161 రన్స్ చేశాడు. 148 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇలా ఒక మ్యాచ్‌లో సెంచరీతోపాటు, 150కి పైగా స్కోర్ చేసిన ఏకైక బ్యాటర్‌గానూ నిలిచాడు. అలాగే ఒకే మ్యాచ్‌లో అత్యధిక పరుగులు చేసిన తొలి భారత బ్యాటర్‌గానూ రికార్డు సృష్టించాడు. గిల్ ఈ మ్యాచ్‌లో మొత్తం 430 పరుగులు చేశాడు. ఇలా అతడు మొత్తంగా ఇప్పటి వరకు రెండు మ్యాచుల్లో ఏకంగా 5 85 పరుగులు సాధించాడు.వారి సరసన నిలవాలంటే.. జులై 10 నుంచి లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో టీమ్ఇండియా తలపడనుంది. భారత్ తరపున ఈ వేదికలో సెంచరీ చేసిన తొలి బ్యాటర్ వినోద్ మన్కడ్. జూన్ 19, 1952లో అతడు 184 పరుగులు చేశాడు. తర్వాత దిలీప్ వెంగ్ సర్కార్ 1979, 1982, 1986లో మూడు సార్లూ ఈ వేదికగా సెంచరీలు చేశాడు. ఇలా లార్డ్స్‌లో ఒకటి కంటే ఎక్కువ శతకాలు బాదిన ఏకైక టీమ్ఇండియా బ్యాటర్‌గా నిలిచాడు. గుండప్ప విశ్వనాథ్ 1979లో 337 బంతుల్లో 113 పరుగులు, రవిశాస్త్రి జులై 26, 1990న 184 బంతుల్లో 100, మహ్మద్ అజారుద్దీన్ జులై 26, 1990న 111 బంతుల్లో 121, సౌరభ్ గంగూలీ జూన్ 20, 1996న 301 బంతులు ఎదుర్కొని 131 పరుగులు చేశాడు. అయితే దాదాకు అదే తొలి అంతర్జాతీయ మ్యాచ్ కావడం విశేషం. అజిత్ అగార్కర్ తన కెరీర్‌లో ఒకే ఒక సెంచరీ సాధించాడు. అది కూడా లార్డ్స్ వేదికగానే 2002లో 190 బంతులు ఎదుర్కొని 109 పరుగులు చేశాడు. ది గ్రేట్ వాల్ ఆఫ్ ఇండియాగా పేరున్న రాహుల్ ద్రవిడ్ జులై 21, 2011న 220 బంతులు ఎదుర్కొని 103 పరుగులు, అజింక్య రహానే జులై 17, 2014న 154 బంతుల్లో 103, ఆగస్టు 12, 2021లో కేఎల్ రాహుల్ 250 బంతుల్లో 129 పరుగులు చేశాడు. ప్రస్తుతం భీకరమైన ఫామ్‌లో ఉన్న శుభ్‌మన్ గిల్.. క్రికెట్‌కు పుట్టినిల్లుగా పేరున్న లార్డ్స్‌లోనూ సెంచరీ కొడితే.. ఇక్కడ ఈ ఫీట్ సాధించిన 11వ భారత బ్యాటర్‌గా నిలుస్తాడు.

వీరికి సాధ్యం కానిది..అలాగే.. భారత టెస్ట్ క్రికెట్‌లో మహామహులుగా పేరున్న సునీల్ గావస్కర్ , సచిన్ తెందుల్కర్ వీవీఎస్ లక్ష్మణ్, ఎంఎస్ ధోనీ , రోహిత్ శర్మ కూడా లార్డ్స్‌లో సెంచరీ చేయలేకపోయారు. ఎంఎస్ ధోనీ (90), రోహిత్ శర్మ (83) ఈ మైదానంలో శతకం నమోదు చేసే అవకాశాన్ని త్రుటిలో కోల్పోయారు. ఈ భారత దిగ్గజాలకు దక్కని గౌరవాన్ని అందుకునే అద్భుత అవకాశం ప్రస్తుతం 'ప్రిన్స్' ముందు ఉంది! ఈ నేపథ్యంలో ఎడ్జ్‌బాస్టన్‌లో బ్యాట్‌తో వీరవిహారం చేసిన శుభ్‌మన్ గిల్.. లార్డ్స్‌లోనూ సెంచరీ సాధించి చరిత్ర సృష్టించాలని భారత అభిమానులు కోరుకుంటున్నారు.

# లార్డ్స్‌లో లడాయి.. క్రికెట్‌కే కాదు.. వివాదాలకూపుట్టినిల్లే!



చొక్కా విప్పి.. గిరగిరా తిప్పి..లార్డ్స్ అనగానే భారత క్రికెట్ అభిమానులకు సౌరభ్ గంగూలీనే గుర్తుకు వస్తాడు! ఎందుకంటే ఈ మైదానంలోని బాల్కనీలోనే నిల్చుని దాదా తన చొక్కా విప్పి.. గిరగిరా తిప్పి సంబరాలు చేసుకున్నాడు. 2002 జూన్‌లో ఇంగ్లాండ్‌పై నాట్‌వెస్ట్ ట్రోఫీ గెలిచిన సందర్భంగా అప్పటి టీమ్ఇండియా కెప్టెన్‌గా ఉన్న గంగూలీ షర్ట్ విప్పి తనదైన శైలిలో సంబరాలు చేసుకున్నాడు. భారత క్రికెట్ చరిత్రలో ఇదో గుర్తుండిపోయే సంఘటన. అయితే దీని వెనుక ఓ రివేంజ్ ఉంది. అప్పట్లో సౌరభ్ గంగూలీ, ఇంగ్లాండ్ మాజీ ఆల్‌రౌండర్ ఆండ్రూ ఫ్లింటాఫ్ మధ్య తరుచుగా వాగ్వాదాలూ జరుగుతూ ఉండేవి. నాట్‌వెస్ట్ ట్రోఫీకి నాలుగు నెలల ముందు ఫిబ్రవరి 3, 2002న ముంబయిలోని వాంఖడే స్టేడియంలో ఇంగ్లాండ్, టీమ్ ఇండియా మధ్య వన్డే జరిగింది. ఈ పోరులో ఇంగ్లాండ్ విజయం సాధించింది. దీంతో ఫ్లింటాఫ్.. చొక్కా విప్పి సంబరాలు చేసుకున్నాడు. దీనికి బదులుగానే సౌరభ్ గంగూలీ లార్డ్స్ బాల్కనీలో 'చొక్కా 'సంబరాలు చేసుకున్నాడు.లార్డ్స్ వేదికగా 2021లో టీమ్ఇండియా, ఇంగ్లాండ్‌కు మధ్య జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్‌లో అప్పటి కెప్టెన్ విరాట్ కోహ్లీ , ఇంగ్లిష్ పేసర్ జేమ్స్ అండర్సన్ మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ గొడవ మైదానంలో కొద్దిసేపు ఉద్రిక్తతకు దారితీసింది. మ్యాచ్ నాలుగో రోజు కోహ్లీ దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో కోహ్లీ ఏకాగ్రతను దెబ్బ తీసేందుకు అండర్సన్ స్లెడ్జింగ్‌కు దిగాడు. దీంతో కోహ్లీ కూడా అదే రీతిలో బదులిచ్చాడు. 2023 యాషెస్ క్లాష్!2023 యాషెస్‌లో భాగంగా లార్డ్స్ మైదానంలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య టెస్ట్ మ్యాచ్ జరిగింది. అప్పుడు మెరిల్‌బోన్ క్రికెట్ క్లబ్ సభ్యులు, ఆసీస్ ఆటగాళ్ల మధ్య వివాదం చోటుచేసుకుంది. కొందరు ఎంసీసీ సభ్యులు ఆసీస్ ఆటగాళ్లను దూషించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ గొడవ ఇంగ్లాండ్ బ్యాటర్ జానీ బెయిర్‌స్టోను ఆసీస్ వికెట్ కీపర్ అలెక్స్ కేరీ వివాదాస్పద రీతిలో స్టంపింగ్ చేయడంతో ప్రారంభమైంది. ఆస్ట్రేలియా ఆటగాళ్లు లంచ్‌కు వెళుతున్న సమయంలో ఉస్మాన్ ఖవాజా, డేవిడ్ వార్నర్, ఎంసీసీ సభ్యులకు మధ్య వాగ్వాదం జరిగింది. ఈ సంఘటన అనంతరం ఎంసీసీ.. పలువురు సభ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. దీంతో ఈ వివాదానికి తెర పడింది. ఉమెన్స్ క్రికెట్‌లోనూ..సెప్టెంబర్ 24, 2022న టీమ్ ఇండియా, ఇంగ్లాండ్ మహిళల జట్ల మధ్య జరిగిన వన్డేలో ఓ వివాదం చోటు చేసుకుంది. దీప్తి శర్మ తన బౌలింగ్‌లో ఛార్లీ డీన్‌ను మన్కడింగ్ చేస్తూ ఆఖరి వికెట్‌గా పెవిలియన్‌కు పంపింది. దీని మీద అప్పుడు, ఆ తర్వాత కొన్ని రోజులు పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఈ మ్యాచ్‌లో టీమ్ఇండియా గెలిచినా.. ఇంగ్లాండ్ ప్లేయర్లు, మాజీలు విమర్శలు చేస్తూనే వచ్చారు. మనపై ఆసీస్ అక్కసుఇక ఇటీవల జరిగిన వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్‌కు ముందు కూడా ఓ వివాదం రేగింది.తమకు లార్డ్స్‌లో ప్రాక్టీస్ చేసేందుకు టీమ్ ఇండియా వల్ల అవకాశం దొరకలేదని ఆస్ట్రేలియా జట్టు ఆరోపించింది. ఆ సమయంలో టీమ్ఇండియా ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌కు ముందు లార్డ్స్‌లో ప్రాక్టీస్ చేస్తోంది. తర్వాత ఆసీస్‌కు నిర్వాహకులు అవకాశం ఇవ్వడంతో ఆ వివాదం సద్దుమణిగింది. లార్డ్స్ పేరు చెప్పగానే ఎంత వద్దనుకున్నా ఇప్పటికీ ఈ సంఘటనలు క్రికెట్ అభిమానులకు గుర్తుకు వస్తాయి. జులై 10 నుంచి ఇంగ్లాండ్, టీమ్ఇండియా మధ్య మూడో టెస్ట్ మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే ఈ సిరీస్‌లో ఇంగ్లాండ్, టీమ్ఇండియా 1-1తో సమఉజ్జీలుగా ఉన్నాయి. దీంతో లార్డ్స్‌లో జరగనున్న టెస్ట్ మ్యాచ్ ఇరు జట్లకూ కీలకం కానుంది. ఇలాంటి ఇంట్రెస్టింగ్ పోరు సాఫీగా సాగుతుందా? లేక గత పరిస్థితులు ఏమన్నా పునరావృతమవుతాయా అనేది చూడాలి.

# సబలెంకా శ్రమించి...



లండన్: ఈ ఏడాది వరుసగా మూడో గ్రాండ్స్లామ్ టోర్నీలో ఫైనల్ చేరేందుకు బెలారస్ స్టార్ సబలెంకా మరో విజయం దూరంలో నిలిచింది. ఈ సంవత్సరం ఆస్ట్రేలియన్ ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్స్లామ్ టోర్నీల్లో ఫైనల్కు చేరి రన్నరప్తో సరిపెట్టుకున్న సబలెంకా... అదే జోరును వింబుల్డన్ టోర్నీలోనూ కొనసాగించి ఈ టోర్నీలో మూడోసారి సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. మంగళవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో టాప్ సీడ్ సబలెంకా 4%-6, 6-2, 6-%4తో ప్రపంచ 104వ ర్యాంకర్ లౌరా సిగెముండ్ (జర్మనీ)పై కష్టపడి గెలిచింది. 2 గంటల 54 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్లో సబలెంకాకు 37 ఏళ్ల సిగెముండ్ నుంచి ఊహించని ప్రతిఘటన ఎదురైంది. క్వార్టర్ ఫైనల్ చేరే క్రమంలో ప్రత్యర్థులకు ఒక్క సెట్ కూడా కోల్పోని సబలెంకా ఈ మ్యాచ్లో తొలి సెట్ను చేజార్చుకుంది. అయితే రెండో సెట్లో తేరుకున్న సబలెంకా మూడుసార్లు ప్రత్యర్థి సర్వీస్ను బ్రేక్ చేసింది. సెట్ను 6%-%2తో దక్కించుకొని మ్యాచ్లో నిలిచింది. మూడో సెట్లో ఇద్దరూ నువ్వా నేనా అన్నట్లు పోరాడారు. చివరకు పదో గేమ్లో సిగెముండ్ సర్వీస్ను బ్రేక్ చేసిన సబలెంకా విజయాన్ని ఖరారు చేసుకుంది. మ్యాచ్ మొత్తంలో రెండు ఏస్లు సంధించిన సబలెంకా నాలుగు డబుల్ ఫాల్ట్లు చేసింది. నెట్ వద్దకు 43 సార్లు దూసుకొచ్చి 25 సార్లు పాయింట్లు గెలిచింది. 29 విన్నర్స్ కొట్టిన ఈ బెలారస్ స్టార్ 36 అనవసర తప్పిదాలు చేసింది. తన సర్వీస్ను ఆరుసార్లు కోల్పోయి ప్రత్యర్థి సర్వీస్ను ఎనిమిదిసార్లు బ్రేక్ చేసింది. 2021, 2023లలో వింబుల్డన్లో సెమీఫైనల్ చేరి ఓడిపోయిన సబలెంకా రేపు జరిగే సెమీఫైనల్లో అనిసిమోవాతో ఆడుతుంది. నాలుగోసారి వింబుల్డన్ టోర్నీలో ఆడుతున్న ప్రపంచ 12వ ర్యాంకర్ అనిసిమోవా (అమెరికా) తొలిసారి సెమీఫైనల్కు అర్హత సాధించింది. క్వార్టర్ ఫైనల్లో అనిసిమోవా 6%-1, 7-%6 (11/9)తో పావ్లీచెంకోవా (రష్యా)పై నెగ్గింది. 22వసారి గ్రాండ్స్లామ్ టోర్నీ ఆడిన అనిసిమోవా 2019లో ఫ్రెంచ్ ఓపెన్లో సెమీఫైనల్కు చేరుకుంది. పురుషుల సింగిల్స్లో డిఫెండింగ్ చాంపియన్ అల్కరాజ్ (స్పెయిన్) వరుసగా మూడో ఏడాది సెమీఫైనల్లోకి ప్రవేశించాడు. కామెరాన్ నోరి (బ్రిటన్)తో జరిగిన క్వార్టర్ ఫైనల్లో అల్కరాజ్ 6%-2, 6-3, 6-%3తో గెలుపొందాడు. 99 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్లో అల్కరాజ్ 13 ఏస్లు సంధించి ప్రత్యర్థి సర్వీస్ను ఐదుసార్లు బ్రేక్ చేశాడు. సెమీఫైనల్లో అమెరికా ప్లేయర్, ప్రపంచ ఐదో ర్యాంకర్ టేలర్ ఫ్రిట్జ్తో అల్కరాజ్ తలపడతాడు. మరో క్వార్టర్ ఫైనల్లో ఫ్రిట్జ్ 6%-3, 6-4, 1-6, 7-%6 (7/4)తో ఖచనోవ్ (రష్యా)పై గెలిచి తన కెరీర్లో తొలిసారి వింబుల్డన్లో సెమీఫైనల్కు చేరాడు. సోమవారం అర్ధరాత్రి దాటాక జరిగిన ప్రీక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ నంబర్వన్ యానిక్ సినెర్ (ఇటలీ) కి అదృష్టం కలిసొచ్చింది. దిమిత్రోవ్ (బల్గేరియా) తో జరిగిన మ్యాచ్లో సినెర్ తొలి రెండు సెట్లను 3%-6, 5-%7తో కోల్పోయాడు. మూడో సెట్లో స్కోరు 2%-%2తో సమంగా ఉన్నపుడు దిమిత్రోవ్ గాయపడ్డాడు. దాంతో దిమిత్రోవ్ ఆటను కొనసాగించలేకపోవడంతో సినెర్ను విజేతగా ప్రకటించారు. గత ఐదు గ్రాండ్స్లామ్ టోర్నీలలో దిమిత్రోవ్ గాయాల కారణంగా వైదొలగడం గమనార్హం.

# బార్సిలోనా కెప్టెన్ నిష్క్రమణ?



బార్సిలోనా కెప్టెన్ రోనాల్డ్ అరౌజో తన భవిష్యత్తు గురించి పుకార్లు వస్తున్న నేపథ్యంలో తన వైఖరిని స్పష్టం చేశాడు.తన వేసవి సెలవుల నుండి శాంట్ జోన్ డెస్పిలో శిక్షణను తిరిగి ప్రారంభించడానికి ముందుగానే తిరిగి రావడం ద్వారా అభిమానులు మరియు క్లబ్ సిబ్బందిని ఆశ్చర్యపరిచిన తర్వాత ఉరుగ్వే సెంటర్-బ్యాక్ ఊహాగానాలకు తెరదించాడు.బార్సిలోనా అధికారికంగా వైద్య పరీక్షలతో ప్రీ-సీజన్‌ను ప్రారంభించే ఆదివారం వరకు అరౌజో తిరిగి వస్తారని ఊహించలేదు, కానీ అతని ముందస్తు రాక దానికదే ఒక ప్రకటన.మరియు క్లబ్ శిక్షణా మైదానం వెలుపల ముండో డిపోర్టివోను సంప్రదించినప్పుడు, అతను అక్కడే ఉన్నాడా అని అడిగినప్పుడు అరౌజో ఒక చిన్న కానీ దృఢమైన ప్రతిస్పందనను ఇచ్చాడు: "నా విషయానికొస్తే, అవును," అని అతను ఫాబ్రిజియో రొమానో ఉటంకించినట్లు చెప్పాడు.విడుదల నిబంధన సంచలనం సృష్టిస్తోంది కానీ ఇంకా ఎటువంటి కదలిక లేదు అరౌజో ఒప్పందంలోని ఒక నిర్దిష్ట నిబంధన కారణంగా అతని నిష్క్రమణ గురించి చర్చ ఊపందుకుంది, జూలై 1 మరియు 15 మధ్య అతని విడుదల నిబంధన తాత్కాలికంగా ఆ60 మిలియన్లకు పడిపోతుంది.ఇది సహజంగానే ఇతర క్లబ్‌ల నుండి, ముఖ్యంగా జువెంటస్ నుండి ఆసక్తిని రేకెత్తించింది. జువే మేనేజర్ ఇగోర్ ట్యూడర్ అరౌజో సంతకం కోసం ఒత్తిడి చేశాడని మరియు క్లబ్ ఆ25%-%30 మిలియన్ల మధ్య ఆఫర్‌ను సమర్పించడానికి సిద్ధంగా ఉందని ఇటలీ నుండి వచ్చిన నివేదికలు గతంలో పేర్కొన్నాయి. అయితే, అధికారిక విధానం ఇంకా రాలేదు మరియు ఆ పుకార్లు ఇప్పుడు గణనీయంగా చల్లబడ్డాయి. బార్సిలోనా కూడా తమ డిఫెన్సివ్ నాయకుడిని, ముఖ్యంగా కోత ధరకు విక్రయించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఎటువంటి సూచన ఇవ్వలేదు.ఇప్పటికీ బార్సిలోనా నాయకుడు అరౌజో శిక్షణకు ముందుగానే తిరిగి రావడం మరియు అతని నిబద్ధతను బహిరంగంగా ధృవీకరించడానికి ఇష్టపడటం చాలా చెబుతుంది.గత సీజన్‌లో, గాయాలతో పోరాడుతున్నప్పటికీ మరియు జట్టు కోసం అస్థిరమైన ప్రచారం ఉన్నప్పటికీ, అతను ఇనిగో మార్టినెజ్ మరియు పావు కుబార్సీ చేతిలో తన మొదటి జట్టు స్థానాన్ని కోల్పోయినప్పటికీ జట్టుకు కట్టుబడి ఉన్నాడు. క్లబ్ అరౌజోను అతని రక్షణ నైపుణ్యాలకు మాత్రమే కాకుండా, అతని నాయకత్వం, క్రమశిక్షణ మరియు వృత్తి నైపుణ్యానికి కూడా విలువ ఇస్తుంది, కొత్త మేనేజర్ హన్సీ ఫ్లిక్ కోరుకునే దానితో సంపూర్ణంగా సరిపోయే లక్షణాలు.

# రైజింగ్ 'గ్రాండ్' స్టార్



అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సాధించాలని చిన్నప్పటి నుంచి కలలు కన్న బొల్లిపల్లి రిత్విక్‌చౌదరీ కెరీర్‌లో రెండు ఏటీపీ 250 టోర్నీ డబుల్స్ టైటిల్స్ గెలిచాడు. అధిక శాతం ఆటగాళ్లు కెరీర్ తొలినాళ్లలో సింగిల్స్‌పై దృష్టి పెట్టి... ఇక చాలు అనుకుంటున్న దశలో డబుల్స్‌కు మారడం పరిపాటి. అయితే రిత్విక్‌మాత్రం అందుకు భిన్నంగా కెరీర్ ఆరంభంలోనే తన లక్ష్యాలపై స్పష్టత ఏర్పరచుకున్నాడు. తన ఆటతీరుకు డబుల్స్ అనుకూలంగా ఉంటుందని భావించిన రిత్విక్‌సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నాడు. ఫలితంగా 24 ఏళ్ల వయసులోనే రెండు ఏటీపీ 250 టైటిల్స్ అతడి ఖాతాలో చేరాయి.

ఏటీపీ డబుల్స్ ర్యాంకింగ్స్‌లో ప్రస్తుతం ప్రపంచ 79వ ర్యాంక్‌లో ఉన్న ఈ హైదరాబాదీ... ఈ ఏడాది వరుసగా మూడు గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లలోనూ బరిలోకి దిగి నిలకడ కనబర్చాడు. ఆస్ట్రేలియా ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్‌లలో తొలి రౌండ్‌లోనే వెనుదిరిగిన రిత్విక్ వింబుల్డన్‌లో మాత్రం రెండో రౌండ్‌కు చేరుకున్నాడు. తొలిసారి వింబుల్డన్ బరిలోకి దిగడం చాలా ఆనందంగా ఉందన్న రిత్విక్... దీని వెనక తన తల్లిదండ్రులు ప్రతాప్, లక్ష్మీ త్యాగాలు ఎన్నో ఉన్నాయని పేర్కొన్నాడు. ప్రపంచంలో అత్యుత్తమ టోర్నమెంట్‌లో తల్లిదండ్రుల సమక్షంలో మ్యాచ్ నెగ్గడం మరిచిపోలేని అనుభూతి అని అన్నాడు. డ్యాన్సింగ్, డ్రాయింగ్ కాదని... క్రికెట్‌ను మతంలా భావించే మన దేశంలో... అందరిలాగే రిత్విక్‌కూడా పెద్దయ్యాక ప్రొఫెషనల్ క్రికెటర్‌గా మారాలనుకున్నాడు. ఏక కాలంలో అనేక అంశాలపై ఆసక్తి కనబరిచే పిల్లల్లాగే రిత్విక్‌పసితనంలో అన్నీ చేస్తూ హైపర్ యాక్టివ్‌గా ఉండేవాడు. డ్యాన్సింగ్, డ్రాయింగ్ ఇలా అన్నీట్లో ముందుండేవాడు. దీంతో అతడిని ఏదైనా ఆటలో శిక్షణ ఇప్పించాలని తల్లిదండ్రులు భావించారు. క్రికెట్ నేర్పించాలని అనుకున్నా... రిత్విక్‌వయసు మరీ చిన్నది కావడంతో బంతితో దెబ్బలు తగులుతాయేమోననే భయంతో తల్లిదండ్రులు అతడిని ఇంటికి సమీపంలోని టెన్నిస్ కోచింగ్ సెంటర్‌లో చేర్పించారు.సికింద్రాబాద్‌లోని రైల్వే రిక్రియేషన్ క్లబ్ మైదానం సమీపంలోని 'ద స్కూల్ ఆఫ్ పవర్ టెన్నిస్' సెంటర్‌లో కోచ్ సీవీ నాగరాజ్ వద్ద ఓనమాలు నేర్చుకున్న రిత్విక్‌అండర్%-%12, అండర్%-%16 స్థాయిలో జాతీయ నంబర్‌వన్‌గా నిలిచాడు. ఒలింపియన్, భారత డేవిస్‌కప్ జట్టు మాజీ సభ్యుడు, వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో ఆడిన విష్ణువర్ధన్, ఆసియా క్రీడల్లో, డేవిస్‌కప్‌లో, గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో ఆడిన సాకేత్ మైనేని కూడా ఒకప్పుడు 'ద స్కూల్ ఆఫ్ పవర్ టెన్నిస్' సెంటర్‌లోనే శిక్షణ తీసుకున్నారు. కోచ్ నాగరాజ్ వద్ద క్రమం తప్పకుండా తన ఆటకు మెరుగులు దిద్దుకున్న రిత్విక్ అంచలంచెలుగా ఎదిగి ఈ స్థాయికి చేరుకున్నాడు. ప్రపంచంలో ఎన్ని టెన్నిస్ టోర్నీలు ఉన్నా వింబుల్డన్ మాత్రం ప్రత్యేకమని రిత్విక్‌తల్లి లక్ష్మి వెల్లడించారు. వింబుల్డన్ అధికారిక వెబ్‌సైట్ నిర్వహించిన ప్రత్యేక ఇంటర్వ్యూలో లక్ష్మి... రిత్విక్ ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. స్టెఫీ గ్రాఫ్, పీట్ సంప్రాస్, లియాండర్ పేస్, మహేశ్ భూపతి, సానియా మీర్జా వంటి దిగ్గజ ఆటగాళ్లు విజేతలుగా నిలిచిన చోట తమ కుమారుడు కూడా ఆడటం మాటల్లో వర్ణించలేని అనుభూతి అని ఆమె అన్నారు. ఆర్థిక ఇబ్బందులకు ఎదురొడ్డి... టెన్నిస్ బాగా ఖర్చుతో కూడుకున్న క్రీడ కావడంతో ఒక దశలో రిత్విక్ శిక్షణకు ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. అయితే తమ కుమారుడి కెరీర్‌కన్నా తమకు ఏదీ ఎక్కువ కాదనుకున్న ఆ తల్లిదండ్రులు... రిత్విక్ లక్ష్యం కోసం అన్నీ వదిలేసుకున్నారు. ఎదుగుతున్న క్రమంలో అతడి ఆటతీరు ఆ నమ్మకాన్నివ్వగా... ఒక్కసారి ప్రొఫెషనల్ కెరీర్ ప్రారంభించాక ఇక వెనుదిరిగి చూడాల్సిన అవసరం లేకుండా పోయింది. 'వింబుల్డన్ ఆడుతున్నానని తెలిసినప్పుడు నా కన్నా మా అమ్మానాన్నే ఎక్కువగా సంతోషించారు. చిన్నప్పటి నుంచి ఇక్కడ ఆడాలని ఎన్నో కలలు కన్నా. ఇప్పటికి అది సాధ్యపడింది. దీని వెనక మా కుటుంబం మొత్తం కృషి ఉంది. ఈ విజయం నా ఒక్కడిది కాదు ఇందులో మా అమ్మ, నాన్న, అమ్మమ్మ పాత్ర ఎంతో ఉంది' అని తొలి రౌండ్ విజయానంతరం రిత్విక్‌అన్నాడు. కొలంబియాకు చెందిన నికోలస్ బరియెంటోస్‌తో కలిసి పురుషుల డబుల్స్ బరిలోకి దిగిన రిత్విక్... రెండో రౌండ్‌లో ఆరో సీడ్ జోడీ జో సాలిస్‌బరీ%-%నీల్ స్కుప్‌స్కీ (బ్రిటన్) చేతిలో పోరాడి ఓడిపోయారు. రిత్విక్‌వింబుల్డన్ మెయిన్ 'డ్రా'కు అర్హత సాధించడంతో... చిన్నప్పటి నుంచి కన్న కల నిజమైనట్లు అనిపించింది. ప్రపంచంలో ఎన్ని టోర్నమెంట్‌లు ఉన్నా... వింబుల్డన్ అంటే వింబుల్డనే. ఆటలో హుందాతనానికి ఇది గొప్ప నిదర్శనం. ప్రపంచంలోని అత్యుత్తమ టోర్నీలో రిత్విక్ ఆడతాడని కలలో కూడా ఊహించలేదు. అందుకే లండన్‌లో అడుగు పెట్టిన మూడు రోజుల తర్వాత కూడా నమ్మశక్యంగా అనిపించలేదు. సంప్రాస్, స్టెఫీ గ్రాఫ్ వంటి దిగ్గజాలు ఆడిన చోట రిత్విక్ బరిలోకి దిగడం నాకెంతో గర్వంగా ఉంది.

# సిరీస్ పట్టేస్తారా!



మాంచెస్టర్: తొలి రెండు టీ20ల్లో అదిరే ఆటతో ఆతిథ్య జట్టు ఇంగ్లాండ్‌కు షాక్ ఇచ్చింది భారత మహిళల జట్టు. కానీ మూడో మ్యాచ్‌లో ఎదురుదెబ్బ తగిలింది. ఈ నేపథ్యంలో తప్పులు దిద్దుకుని సిరీస్ పట్టేయాలనే లక్ష్యంతో బుధవారం నాలుగో టీ20లో బరిలోకి దిగుతున్నారు భారత అమ్మాయిలు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ పెద్ద స్కోర్లు చేయకపోవడం జట్టును కలవరపెడుతోంది. తొలి మూడు టీ20ల్లో బ్యాటింగ్‌లో స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్, అమన్‌జ్యోత్ కౌర్ నిలకడగా రాణించారు. హర్మన్‌ప్రీత్, షెఫాలి నుంచి వారికి మద్దతు దొరికితే నాలుగో టీ20లో టీమ్ఇండియాకు తిరుగుండదు. బౌలింగ్‌లో జట్టు బలంగా ఉంది. తెలుగమ్మాయిలు శ్రీచరణి (8 వికెట్లు), అరుంధతి రెడ్డి (4) విజయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఆల్‌రౌండర్ దీప్తిశర్మ (6) కూడా రాణిస్తోంది. గత మ్యాచ్‌లో పుంజుకున్న ఇంగ్లాండ్‌తో జాగ్రత్తగా ఉండాల్సిందే. సోఫియా డంక్లీ, లారెన్ బెల్ మంచి ఫామ్‌లో ఉన్నారు.

# హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహనరావు అరెస్ట్

హైదరాబాద్: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు జగన్మోహనరావు తో పాటు మరొకరిని సీఐడీ అరెస్ట్ చేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్), హెచ్‌సీఏ వివాదంలో ఈ మేరకు చర్యలు తీసుకుంది. విజిలెన్స్ నివేదిక ఆధారంగా ఇటీవల సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ క్రమంలో బుధవారం జగన్మోహనరావును అరెస్ట్ చేశారు.గత ఐపీఎల్ సీజన్‌లో ఎస్‌ఆర్‌హెచ్-హెచ్‌సీఏ మధ్య టికెట్ల వివాదం నెలకొంది. మ్యాచ్ టికెట్లు కేటాయించలేదని కార్పొరేట్ బాక్స్‌కు హెచ్‌సీఏ అధికారులు తాళాలు వేశారు. ఈ ఘటనతో ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైదరాబాద్‌ను వదిలివెళ్లిపోతామని పేర్కొంది. హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహనరావుపై ఎస్‌ఆర్‌హెచ్ తీవ్ర ఆరోపణలు చేసింది.హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహనరావుపై ఎస్‌ఆర్‌హెచ్ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఎస్‌ఆర్‌హెచ్ ఫ్రాంచైజీపై హెచ్‌సీఏ అధ్యక్షుడు ఒత్తిడి తెచ్చినట్లు విజిలెన్స్ అధికారులు నిర్ధరించారు. ఆ నివేదిక ఆధారంగా ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఎస్‌ఆర్‌హెచ్ ఫ్రాంచైజీపై హెచ్‌సీఏ అధ్యక్షుడు ఒత్తిడి తెచ్చినట్లు విజిలెన్స్ అధికారులు నిర్ధరించారు.



suryachitramagazine@gmail.com



# సిద్ధు జొన్నలగడ్డతో 'బ్యాడాస్'

'కృష్ణ అండ్ హిజ్ లీల' చిత్రంతో ఆకట్టుకున్న స్టార్‌బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, దర్శకుడు రవికాంత్ పేరెపు కలయికలో మరో సినిమా రాబోతుంది. ఈసారి వారు 'బ్యాడాస్' అనే విభిన్న చిత్రం కోసం చేతులు కలిపారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ చిత్రం సిద్ధును మనం ఇంతకు ముందు ఎన్నడూ చూడని కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. సిద్ధు జొన్నలగడ్డ మంచి నటుడే కాకుండా, ప్రతిభగల రచయిత కూడా అనే విషయం తెలిసిందే. 'బ్యాడాస్' సినిమాకి రవికాంత్ పేరేపుతో పాటు సిద్ధు జొన్నలగడ్డ రచయితగా వ్యవహరిస్తున్నారు. రవికాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. టిల్లు పాత్రతో వినోదాన్ని పంచి, ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న సిద్ధు జొన్నలగడ్డ.. ఇప్పుడు 'బ్యాడాస్'లో కొత్తగా కనిపించబోతున్నారు. మునుపెన్నడూ చూడని సరికొత్త అవతారంలో కనిపించడమే కాకుండా.. లోతైన పరిణతి చెందిన నటనతో మెప్పించబోతున్నారు. నిర్మాతలు టైటిల్ తో కూడిన అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్ ను ఆవిష్కరించారు. "%×ట ఎఱఎసశ్రీవ టఱఅస్త్రవతీ ఝం ఖ ఝఱ%" అనే బోల్డ్ స్టేట్మెంట్ తో ఇప్పటికే ఈ చిత్ర పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షించింది.



# "K-ర్యాంప్"

## కేరళ షెడ్యూల్ కంప్లీట్



యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా " %ఖ%-ర్యాంప్". కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తున్న 11వ చిత్రమిది. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యూలాయిడ్ బ్యానర్‌ల మీద సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. " %ఖ%-ర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. జెట్ స్పీడ్ తో షూటింగ్ జరుపుకుంటున్న " %ఖ%-ర్యాంప్" సినిమా తాజాగా కేరళ షెడ్యూల్ కంప్లీట్ చేసుకుంది. ఇక్కడి బ్యూటిఫుల్ లొకేషన్స్ లో చిత్రీకరించిన సీన్స్ మూవీలో ఐ ఫీస్ట్ గా ఉండబోతున్నాయి. ఇటీవల ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన హీరో కిరణ్ అబ్బవరం ఫస్ట్ లుక్ పోస్టర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశకు చేరుకున్న "%ఖ%-ర్యాంప్" మూవీ దీపావళికి గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

# 'ది పారడైజ్' - యాక్షన్ సీక్వెన్స్ షూటింగ్



నేచురల్ స్టార్ నాని ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'ది పారడైజ్'. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో %ూూఎ% సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి ఈ మోస్ట్ ఎవైటెడ్ మూవీని భారీగా నిర్మిస్తున్నారు. దసరా బ్లాక్ బస్టర్ తర్వాత నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రం కోసం మరోసారి చేతులు కలిపారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ఆర్ఎఫ్సీలో జరుగుతోంది. స్పెషల్ గా వేసిన మ్యాసీవ్ సెట్ లో ఫైట్ మాస్టర్ రియల్ సతీష్ సూపర్విజన్‌లో భారీ యాక్షన్ ఎపిసోడ్‌ను చిత్రీకరిస్తున్నారు. ఈ హై-ఇన్‌టెన్సిటీ యాక్షన్ సీక్వెన్స్ కోసం రియల్ సతీష్ మాస్టర్‌తో పాటు ఫారిన్ స్టంట్ మాస్టర్స్ కూడా వర్క్ చేస్తున్నారు. ఈ యాక్షన్ సీక్వెన్స్ సినిమాలో హైలెట్ గా ఉండనుంది. 'ది పారడైజ్' గ్లోబల్ లెవెల్‌కు వెళ్లబోతోంది. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ 8 భాషలలో విడుదల కానుంది. టైటిల్ పోస్టర్, గ్లింప్స్‌తో సినిమాపై అంచనాలు పెరిగాయి. ముఖ్యంగా గ్లింప్స్‌లో ఉన్న పవర్‌ఫుల్ డైలాగ్, విజువల్స్, రాక్‌స్టార్ అనిరుధ్ రవిచంద్రన్ బ్యాగ్రౌండ్ స్కోర్, నాని స్ట్రాంగ్ ఎంట్రీ... ఇవన్నీ సినిమా పై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి.

# అఘోరాలు , సాధువులు, నాగ సాధువుల 'కన్నప్ప' ప్రత్యేక ప్రదర్శన



విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'కి మంచి రెస్పాన్స్ వస్తోన్న సంగతి తెలిసిందే. జూన్ 27న విడుదలైన ఈ చిత్రానికి ఆడియెన్స్ నుంచి మంచి ఆదరణ దక్కింది. డివోషనల్ బ్లాక్ బస్టర్‌గా ఈ చిత్రం ఇప్పటికీ సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ క్రమంలో మంగళవారం నాడు విజయవాడలో ప్రఖ్యాత గజల్ గాయకుడు, సేవ్ టెంపుల్స్ భారత్ సంస్థ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ కన్నప్ప చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ స్పెషల్ షోని డా.ఎం. మోహన్ బాబుతో పాటుగా నాగ సాధువులు, అఘోరాలు వీక్షించారు. అనంతరం.. డా. ఎం. మోహన్ బాబు మాట్లాడుతూలి .. "కన్నప్ప' సినిమాను గొప్పగా ఆదరిస్తున్నారు. ప్రతీ చోటా కన్నప్పకి మంచి స్పందన వస్తోంది. విష్ణు నటనను అందరూ కొనియాడుతున్నారు. ఇక ఈ రోజు ఇలా విజయవాడలో సోదరుడు గజల్ శ్రీనివాస్ నేతృత్వంలో షోను నిర్వహించారు. నాగ సాధువులు, సాధువులు, యోగినిలు, అఘోరాలతో కలిసి మరోసారి సినిమాను వీక్షించడం ఆనందంగా ఉంది' అని అన్నారు.

# 'ది 100" పవర్‌ఫుల్ కంటెంట్‌తో కూడిన ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా



ఆర్కే సాగర్ కమ్ బ్యాక్ ఫిల్మ్ 'ది 100'. ఈ హై-ఆక్టేన్ క్రైమ్ థ్రిల్లర్‌ను రాఘవ్ ఓంకార్ శశిధర్ దర్శకత్వం వహించారు. కెఆర్ఐఏ ఫిల్మ్ కార్ప్, ధమ్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌లపై రమేష్ కరుటూరి, వెంకి పుషడపు సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా టీజర్, ట్రైలర్ పాటలు, హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. ఈ చిత్రం జూలై 11న థియేటర్స్ లోకి రానుంది. ఈ సందర్భంగా హీరో ఆర్కే సాగర్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

ఈ సినిమాకి 'ది 100' టైటిల్ పెట్టడానికి కారణం?

మేము ఒక సినిమాలాగే ప్రాజెక్ట్ ని మొదలుపెట్టాను. 'ది 100' అనే టైటిల్ వచ్చిన తర్వాత సినిమాకి ఒక ఎమోషన్ వచ్చింది. సొసైటీకి ఏదైనా మంచి చేయాలి అనే తపనతో పెట్టిన టైటిల్ ఇది. లక్కీగా కథకి ఈ టైటిల్ పర్ఫెక్ట్ గా కుదిరింది. సినిమా చూసిన తర్వాత ఈ సినిమాకి 100 అనే టైటిల్ ఎందుకు పెట్టామో మీకు తెలుస్తుంది. ప్రతి యుగంలో దీనులను కాపాడడానికి ఒక ఆయుధం పుడుతుంది. త్రేతాయుగంలో రామబాణం, ద్వాపర యుగంలో సుదర్శన చక్రం, కలియుగంలో ది 100. ఈ సినిమాకి అంత పవర్ ఉంది. వెరీ టచింగ్ పాయింట్. ఇది ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా. ఈ సినిమా మస్ట్ గా చూడాలి.

ప్రీ రిలీజ్ ఈవెంట్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు సినిమా గురించి చాలా ఎమోషనల్ ఎమోషనల్ అయ్యారు కదా.. మీకు ఎలా అనిపించింది?

మంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు. ఆయన ఈవెంట్ కి ఒక గెస్ట్ గా వచ్చి మా ఫుటేజ్ చూసి చాలా అద్భుతంగా ఫీలయ్యారు. మమ్మల్ని గొప్పగా బ్లెస్ చేశారు. ఆయనకి కంటెంట్ చెప్పాను. ఆయన కచ్చితంగా ఫస్ట్ అనే ఈ సినిమా చూస్తానని చెప్పారు. సినిమా చూసిన తర్వాత ఇంకా గొప్పగా చెప్తారని భావిస్తున్నాను. కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటూనే చాలా అద్భుతమైన సందేశం ఉన్న సినిమా ఇది. అందుకే ఈ సినిమా గురించి ప్రముఖులకి చెప్పడం జరిగింది. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారు లాంటి వారు సినిమా చూసి అద్భుతంగా ఉందని వారి అభిప్రాయాన్ని తెలియజేశారు. అలాంటి కంటెంట్ వస్తున్నాం కాబట్టి ప్రముఖులు మాట్లాడితే ఈ సినిమా ఇంకా జనాల్లోకి రీచ్ అవుతుందని భావించాము. కళ్యాణ్ గారికి కంటెంట్ చాలా బాగా నచ్చింది. అందుకే ఆయన ట్రైలర్ ని లాంచ్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దగ్గరికి వెళ్ళాము. నిజానికి ఒక రెగ్యులర్ ఎంటర్టైన్మెంట్ సినిమా తీసి ఉంటే ఆయన దగ్గరికి వెళ్లే వాళ్ళం కాదు. ఈ సినిమాలో ఉన్న కంటెంట్ అందరికీ రీచ్ అవ్వాలి. అలా రీచ్ అవ్వాలంటే పవన్ కళ్యాణ్ లాంటి వ్యక్తులు మాట్లాడితే ఇంకా అద్భుతంగా రీచ్ అవుతుంది. కళ్యాణ్ గారికి కంటెంట్ చాలా బాగా నచ్చింది. అందుకే ఆయన ట్రైలర్ ని లాంచ్ చేశారు.

ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?

ఇప్పటివరకు చాలా పోలీస్ క్యారెక్టర్స్ వచ్చాయి కానీ ఇందులో క్యారెక్టర్ మాత్రం ప్రతి పోలీస్ ఆఫీసర్ గర్వంగా ఫీల్ అయ్యేలా ఉంటుంది. ఈ సినిమా రిలీజ్ అయిన తర్వాత వాళ్లే ఈ విషయం చెప్తారు.

మొగలిరేకులు సీరియల్ లో ఆర్ కె నాయుడు క్యారెక్టర్ చాలా మంచి పేరు తీసుకొచ్చింది కదా.. మళ్ళీ అలాంటి క్యారెక్టర్ తో సినిమా ఎందుకు చేయలేదు?

దాదాపు ఆరు సంవత్సరాలు నేను ఆర్కే నాయుడు క్యారెక్టర్ లోనే ఉన్నాను. సినిమాల్లో చేసినప్పుడు ఆ క్యారెక్టర్ కి భిన్నమైన క్యారెక్టర్స్ ఇంకా డిఫరెంట్ క్యారెక్టర్స్ చేయాలని ఆలోచనతో మాన్ అఫ్ ది మ్యాచ్, సిద్ధార్థ, సాది ముబారక్ లాంటి సినిమాలు చేశాను. ఆడియన్స్ మళ్ళీ ఒక పోలీస్ క్యారెక్టర్ ని కోరుకున్నారు. అలా పోలీస్ క్యారెక్టర్ చేయాలంటే మళ్ళీ ఒక బలమైన కథ కుదరాలి. అలాంటి కథ 100లో కుదిరింది. ఈ క్యారెక్టర్ ఆర్కే నాయుడు కంటే అథెంటిక్ గా ఉంటుంది.

ఈ కథ ఎలా పుట్టింది?

ఇది ఒక రియల్ పోలీస్ ఆఫీసర్ చెప్పిన ఆలోచన. సినిమాగా తీసుకోవచ్చా అని అడిగాను. పేరు పెట్టకుండా తీసుకోవచ్చు అని చెప్పారు. దాదాపు ఆలోచనని నాలుగు సంవత్సరాలు పాటు నా బుర్రలో మోసాను. ఒకసారి సుకుమార్ గారి దగ్గరికి లంచ్ కి వెళ్ళాను. కథల గురించి డిస్కషన్ వచ్చింది. అప్పుడు ఈ కథ చెప్పాను. ఆయన చాలా ఎక్సైట్ అయ్యారు. ముందు ఇలాంటి కథ చేయాలని చెప్పారు. వాళ్ళ టీం తో కొన్ని రోజులు జర్నీ జరిగింది.

# "రాజు గాని సవాల్" టీజర్ లాంచ్

లెలిజాల రవీందర్, రితికా చక్రవర్తి హీరో హీరోయిన్ లుగా నటిస్తున్న సినిమా "రాజు గాని సవాల్". ఈ చిత్రాన్ని లెలిజాల కమల ప్రజాపతి సమర్పణలో, ఎల్ ఆర్ ప్రొడక్షన్ బ్యానర్ పై లెలిజాల రవీందర్ నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా రక్షా బంధన్ పండుగ సందర్భంగా ఆగస్టు 8న శ్రీ లక్ష్మి పిక్చర్స్ ద్వారా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "రాజు గాని సవాల్" సినిమా టీజర్ ను వర్సటైల్ యాక్టర్ జగపతి బాబు రిలీజ్ చేశారు. అనంతరం ఫిల్మ్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ప్రముఖ నిర్మాత దామోదర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నిర్మాత సాంబశివరావు మాట్లాడుతూ - "రాజు గాని సవాల్" సినిమా టీజర్ చాలా బాగుంది. ఈ సినిమా ప్రేక్షకుల ఆదరణ పొంది పెద్ద విజయాన్ని సాధించాలి. హీరో లెలిజాల రవీందర్, హీరోయిన్ రితికా చక్రవర్తి, డిస్ట్రిబ్యూట్ చేస్తున్న మా బాపిరాజు..ఇలా అందరికీ మంచి పేరు




తీసుకురావాలి. మిమ్మల్ని తప్పకుండా ఆకట్టుకుంటుందని "రాజు గాని సవాల్" సినిమా ప్రేక్షకులకు సవాల్ విసరాలి అన్నారు. ప్రొడ్యూసర్ తరుణిక మాట్లాడుతూ - "రాజు గాని సవాల్" సినిమా కోసం మూవీ టీమ్ చాలా కష్టపడ్డారు. ఈ సినిమా మాస్ ఎలిమెంట్స్ తో పాటు మనసుకు హత్తుకునే సెంటిమెంట్ తో ఉంటుంది. "రాజు గాని సవాల్" సినిమా సక్సెస్ పై నమ్మకం ఉంది. ఈ సినిమాను మీరంతా ఆదరించాలని కోరుకుంటున్నా. మా మూవీ టీజర్ రిలీజ్ చేసిన జగపతిబాబుకి థ్యాంక్స్ అన్నారు.

# 'ఓ భామ అయ్యో రామ'

## విజయం సాధించాలి-మంచు మనోజ్

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ



చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ బ్యానర్‌పై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూలై 11న చిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేట్రిలక్ రిలీజ్ కానుంది.

# 'గేమ్ ఆఫ్ ఛేంజ్'

## ప్రతి ప్రేక్షకుడిలో స్ఫూర్తి నింపుతుంది

5వ శతాబ్దం నుండి 12వ శతాబ్దం వరకు నలందా విశ్వవిద్యాలయం బ్యాక్‌గ్రౌండ్‌లో భారతదేశంలో జరిగిన కొన్ని చరిత్ర లో రాని నిజజీవితాల కథనాలతో ఇంగ్లీష్, తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళ భాషల్లో వస్తున్న చిత్రం 'గేమ్ అఫ్ చేంజ్'. జాతీయ, అంతర్జాతీయ నటి నటులతో సిద్ధార్థ్ రాజశేఖర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో మలయాళ దర్శకుడు సిధిన్ దర్శకత్వంలో సిద్ధార్థ్ రాజశేఖర్, మీనా చాబ్రియా నిర్మించిన అంతర్జాతీయ చిత్రం 'గేమ్ అఫ్ చేంజ్'. ఫస్ట్ కమ్యూనిటీ బేస్డ్ మూవీగా తెరకెక్కిన "గేమ్ ఆఫ్ ఛేంజ్" సినిమా త్వరలో థియేటర్స్ తో పాటు ఓటీటీలోనూ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ మూవీని మీడియాకు ప్రత్యేకంగా ప్రదర్శించారు. అనంతరం జరిగిన ప్రెస్ మీట్ లో చిత్ర యూనిట్ పాల్గొని సినిమా విశేషాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో.... ఈ సందర్భంగా నిర్మాత కథానాయకుడు సిద్ధార్థ్ రాజశేఖర్ మాట్లాడుతూ



"2018లో 'ఇంటర్నెట్ లైఫ్ స్టైల్‌హబ్' ప్రారంభించి, ఇప్పటివరకు 30 వేల మందికి డిజిటల్ కోచింగ్ ఇచ్చాను. నేను ఇంగ్లీష్‌లో రాసిన 'యు కెన్ కోచ్' అనే పుస్తకం ప్రపంచవ్యాప్తంగా అమ్మకాలు జరిగాయి. ప్రస్తుతం సినిమా రంగంపై వున్న మక్కువతో ఈరోజు నిర్మాతగా, నటుడిగా 'గేమ్ అఫ్ చేంజ్' చిత్రం తో మీ ముందుకు వచ్చాను. ఇక్కడ సాధారణ క్షణాలు అసాధారణమైన జీవన మలుపులుగా మారతాయి.

# జులై 11న "వర్జిన్ బాయ్స్"

టికెట్ కొట్టు - ఐఫోన్ పట్టు, మనీ రైన్ కాన్సెప్ట్ తో ప్రేక్షకులలోకి ఎంతో పాజిటివ్గా వర్జిన్ బాయ్స్ చిత్రం చేరుకుంది. ఇప్పటికే ఈ విషయంపై మాకు అనేక ప్రాంతాల నుండి మంచి స్పందన లభించింది అంటున్నారు నిర్మాత రాజా దారపునేని. ఈ సినిమా గురించి మాట్లాడుతూ ముందుగా ఏషియన్ సునీల్ నారంగ్‌కి ధన్యవాదాలు ఉన్నారు. సునీల్ గారు తమ సినిమాను ముందుగానే ఎంతో నమ్మకంతో రిలీజ్ చేయడానికి తీసుకున్నారని దానికి గాను మనస్ఫూర్తిగా సంతోషిస్తూ సునీల్ గారికి ధన్యవాదాలు తెలిపారు. దర్శకుడు దయానంద్ తను అనుకున్న కథను మంచి క్వాలిటీతో తెరపైకి తీసుకొచ్చినట్లు తెలిపారు. అలాగే చిత్రంలో నటించిన నటీనటులంతా తనకు ఎంత సపోర్ట్ చేసినట్లు తెలిపారు. కేవలం చిత్రంలో నటించడమే కాకుండా డబ్బింగ్ ఇంకా ఇతర ప్రమోషన్ వ్యవహారాలలో కూడా ఎంతో చురుకుగా పాల్గొంటూ సినిమాను తమ భుజాలపై వేసుకొని సపోర్ట్ చేసినందుకు నటీనటులందరికీ తన ధన్యవాదాలు తెలిపారు. సినిమాలో నటించిన మిత్ర శర్మ, గీతానంద్, శ్రీహాన్, బబ్లు, కౌశల్, జెనీఫర్, రోనీత్, అన్షుల, సుజిత్ కుమార్, అభిలాష్ తదితరులంతా తనకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ సినిమాను ముందుకు తీసుకెళ్లినందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.